


www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

# నవభూమి

ANUKSHANAM

NAVABHOOMI TELUGU DAILY

నవతరం తెలుగు దినపత్రిక




Published from Hyderabad and Vijayawada

ఎడిటర్ : అజీద్

హైదరాబాద్ | 27 మంగళవారం | మే 2025 | పేజీలు 12 | వెల: రూ.6 | సంపుటి:2 సంచిక: 252

Navabhoomi daily fallows..

Circulated at: Hyderabad, Rangareddy, Adilabad, Karimnagar,Warangal,Khammam, Nalgonda, Mahabubnagar,Medak, Nizamabad, Krishna,Guntur,Easrt Godavari, West Godavari,Prakasam, Nellore,Srikakulam,Vizianagaram,Visakhapatanam,Kurnool,Chittoor,Kadapa,and Anantapur

## ఇందిరమ్మ ఇళ్ల పంపిణీకి ముహూర్తం



- తెలంగాణ ప్రజలకు గుడ్‌న్యూస్..
- ఇందిరమ్మ ఇళ్ల పంపిణీకి ముహూర్తం ఫిక్స్..
- నేడు లబ్ధిదారుల అకౌంట్లో డబ్బులు..!
- జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ




**హైదరాబాద్-నవభూమిబ్యూరో**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఒక్కో పథకాన్ని అమలు చేస్తూ వస్తోంది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ తో పాటు తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి సన్న బియ్యం పంపిణీ.. తదితర సంక్షేమ పథకాలతో రేవంత్ ప్రభుత్వం దూసుకెళ్తోంది. ఇక తెలంగాణలోని పేద ప్రజల సొంతింటి కలను నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభించిన సంగతి తెలిసిందే. అయితే ఇందిరమ్మ ఇళ్ల పంపిణీపై తాజాగా తెలంగాణ ప్రభుత్వం కీలక అప్డేట్ ఇచ్చింది.

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాల్లో ఇందిరమ్మ ఇళ్లు ఒకటి. తాజాగా ఈ పథకంపై రాష్ట్ర ప్రభుత్వం కీలక అప్డేట్ ఇచ్చింది. జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వీలైనన్ని ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసి అర్హులైన పేదలకు అందించాలని ఈ మేరకు కసరత్తులు చేస్తోంది. ఈ క్రమంలో లబ్ధిదారుల ఖాతాల్లో ఇవాళ నగదును జమ చేయనుంది.

## ఇండియాని వణికిస్తున్న కరోనా



- మహారాష్ట్రపై పంజా విసిరిన కరోనా
- మహారాష్ట్రలో మొత్తం కరోనా కేసుల సంఖ్య 200
- రెండు కొత్త వేరియంట్లతో ఆందోళన
- అత్యధికంగా పూణేలో 35 కేసులు నమోదు
- ముంబైలో ఎనిమిది కొత్త కేసులు నమోదు

2

**న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో**

గత కొన్ని రోజులుగా కరోనా మహమ్మారి మళ్లీ దేశంలో విజృంభిస్తున్న విషయం తెలిసిందే. దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలలో, ముఖ్యంగా కేరళ, మహారాష్ట్రతో పాటు తెలుగు రాష్ట్రాల్లోనూ కరోనా కేసులు నమోదవుతున్నాయి. ఈ క్రమంలో మహారాష్ట్రలో కొత్తగా 43 కరోనా కేసులు నమోదు కావడం ఆందోళన కలిగిస్తుంది. దీంతో ప్రస్తుతం మహారాష్ట్రలో మొత్తం కరోనా కేసుల సంఖ్య 200కు పైగా నమోదు అయినట్టుగా తెలుస్తుంది. మహారాష్ట్రలో జోరుగా కరోనా కేసులు మొత్తం మహారాష్ట్రలో కరోనా యాక్టివ్ కేసుల సంఖ్య 209గా ఉందని అధికారిక లెక్కలు చెబుతున్నాయి. అత్యధికంగా పూణేలో 35 కేసులు నమోదు కాగా, ముంబైలో ఎనిమిది కొత్త కేసులు నమోదయ్యాయి. ఇప్పటివరకు జనవరి నెల నుంచి మహారాష్ట్రలో 300 కరోనా కేసులు నమోదైనట్లు ఆరోగ్యశాఖ గణాంకాలు చెబుతున్నాయి. మే నెలలో కరోనా కేసుల పెరుగుదల అయితే జనవరి నెల నుంచి నమోదైన కరోనా కేసుల వివరాలను చూస్తే జనవరి, ఫిబ్రవరి నెలలలో ఒక్కో కేసు నమోదు కాగా, మార్చి నెలలో ఒక్క కేసు కూడా నమోదు కాలేదు . మే నెలలో నాలుగు కేసులు నమోదు కాగా అత్యధికంగా మే నెలలో 252 కేసులు

## కేసీఆర్‌తో రేవంత్ అమీతుమీ

- కవిత లేఖతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న కసీఆర్‌పై రేవంత్ బ్రహ్మాస్త్రం
- మొదట పదవుల పందారం..మంత్రి వర్గ విస్తరణ
- ఆ తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు జరిపేందుకు సన్నాహాలు
- తెలంగాణ ఆవిర్భావంనాడే ఎన్నికలపై సీఎం ప్రకటన చేసే అవకాశం

2



**హైదరాబాద్-నవభూమిబ్యూరో**

తెలంగాణ రాజకీయం ఆసక్తి కరంగా మారుతోంది. బీఆర్ఎస్‌లో కవిత లేఖ తరువాత అనూహ్య పరి ణామాలు చోటు చేసుకుంటున్నాయి. అటు ఢిల్లీ కేంద్రంగా రేవంత్ పార్టీ పరంగా కీలక నిర్ణయాల పైన చర్చిస్తున్నారు. ఈ వారంలోనే మంత్రివర్గ విస్తరణ పూర్తయ్యే అవకాశం ఉంది. బీఆర్ఎస్ అంతర్గత సమస్యలు ఎదుర్కొంటున్న వేళ రేవంత్ ఇదే సరైన సమయంగా భావిస్తున్న రేవంత్ బీఆర్ఎస్ పైన మరో అస్త్రం ప్రయోగించేందుకు సిద్ధమయ్యారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ 2న కీలక ప్రకటనకు సమాయత్తం అవుతున్నారు. రేవంత్ కొత్త వ్యూహం ముఖ్యమంత్రి రేవంత్ వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇప్పటి వరకు వాయిదా పడుతూ వస్తున్న మంత్రివర్గ విస్తరణకు అనుమతి దక్కింది. ఈ నెలాఖరు లోగా మంత్రి వర్గ విస్తరణ పూర్తి కానుంది. ఆ వెంటనే పెండింగ్‌లో ఉన్న స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు వీలుగా సీఎం రేవంత్ కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేళ ఎన్నికల పైన ప్రకటన చేసే అవకాశం కనిపిస్తోంది. ఇప్పటికే సీఎం రేవంత్ స్థానిక సంస్థల ఎన్నికల పైన రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ (పీఆర్) కమిషనర్ సృజన, ఇతర ఉన్నతాధి కారులతో సమీక్ష నిర్వహించారు. ఆ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ప్రస్తావనకు వచ్చినట్లు సమాచారం. ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం చేసి ఉంచామని అధికారులు చెప్పినట్టు తెలుస్తోంది. సమరానికిసై సీఎంతో భేటీ అనంతరం తొలిసారిగా కమిషనర్ పంచాయతీ ఎన్నికల నిర్వహణపై ఇతర ముఖ్య అధికారులతో సమీక్ష చేసినట్లు సమాచారం. ఏ సమయంలోనైనా ఎన్నికల నోటిఫికేషన్ వెలువడ వచ్చని, సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు.

## వైఎస్సార్ జిల్లా పేరు మార్పు

- వైఎస్సార్ జిల్లా పేరు మార్చేసిన సీఎం చంద్రబాబు
- వైఎస్సార్ కడప జిల్లాగా మార్పు చేస్తూ నిర్ణయం
- మహానాడు వేళ కీలక ఉత్తర్వులు..!
- వైఎస్సార్‌కు కడప చేర్చడంతో అభ్యంతరాలు నిల్




**కడప-నవభూమిబ్యూరో**

కూటమి వర్సెస్ వైసీపీగా సాగుతున్న ఏపీ రాజకీయాల్లో మరో కీలక మలుపు. గత కొన్నేళ్లుగా ప్రభుత్వాలు మారినప్పుడల్లా సంస్థలు, జిల్లాల పేర్లను అధికార పార్టీలు మార్చేస్తున్నాయి. ఇదే క్రమంలో కీలకమైన వైఎస్సార్ జిల్లా పేరును మారుస్తూ ఇవాళ కూటమి ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఇప్పటికే చంద్రబాబు కేబినెట్ జిల్లా పేరు మార్పుపై నిర్ణయం తీసుకుంది. దీన్ని అమల్లోకి తెస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

గతంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి బతికి ఉన్నంత వరకూ ఈ జిల్లా పేరు కడపగానే ఉండేది. కడప అంటే దేవుని గడప అని అర్థం. అయితే వైఎస్ మరణం తర్వాత అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కడప జిల్లాకు వైటఎస్సార్ కడప జిల్లాగా పేరు మార్చింది. దివంగత ముఖ్యమంత్రి సొంత జిల్లా కావడంతో ఆయనకు నివాళిగా అప్పట్లో ఈ నిర్ణయం తీసుకుంది. అయితే రాష్ట్ర విభజన తర్వాత వచ్చిన టీడీపీ ప్రభుత్వం కూడా ఇదే పేరు కొనసాగించింది.

కానీ వైసీపీ అధికారంలోకి రాగానే కడప జిల్లా పేరులో ఉన్న వైఎస్సార్ ను మాత్రమే ఉంచి కడపను తీసేసింది. దీంతో వైసీపీ హయాంలో ఇది వైఎస్సార్ జిల్లాగానే కొనసాగింది. సెంటిమెంట్ పేరైన కడపను జిల్లా పేరులో నుంచి తీసేయడంపై విమర్శలు వచ్చినా అప్పటి సీఎం జగన్ పట్టించుకోలేదు. దీంతో కేవలం వైఎస్సార్ జిల్లాగానే ఇది ఇప్పటివరకూ కొనసాగుతోంది. అయితే కూటమి ప్రభుత్వం తాజాగా కేబినెట్ భేటీలో వైఎస్సార్ జిల్లా పేరులో తిరిగి కడపను చేర్చాలని నిర్ణయం తీసుకుంది.

## ఏపీ పూర్తిస్థాయి డీజీపీగా హరీష్ కుమార్ గుప్తా



**అమరావతి-నవభూమిబ్యూరో:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీగా హరీష్ కుమార్ గుప్తాను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నియమించారు. ఇవాళ్టి నుంచి రెండు సంవత్సరాల పాటు డీజీపీగా హరీష్ కుమార్ గుప్తా కొనసాగనున్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన ప్యానెల్ నుంచి హరీష్ కుమార్ గుప్తా పేరును సీఎం చంద్రబాబు ఎంపిక చేశారు. ఇప్పటివరకు ఏపీ ఇన్‌చార్జి డీజీపీగా హరీష్ కుమార్ గుప్తా ఉన్న విషయం తెలిసిందే. ఈమేరకు ఏపీ పూర్తిస్థాయి డీజీపీగా హరీష్‌కుమార్ గుప్తా కొనసాగనున్నారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు

**హైదరాబాద్-నవభూమిబ్యూరో**

భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావుకు ఏసీబీ నోటీసులు పంపింది. ఫార్ములా ఈ కేసుకు సంబంధించి ఈ నెల 28వ తేదీన విచారణకు హాజరుకావాలని నోటీసులో పేర్కొంది. ఈ నోటీసులపై కేటీఆర్ స్పందించారు. యూకే, అమెరికా పర్యటన తర్వాత విచారణకు హాజరవుతానని ఆయన సమాధానం ఇచ్చారు.

కేటీఆర్‌కు మరో ఝలక్..ఈసారి తప్పదేమో..!

హైదరాబాద్‌లో నిర్వహించిన ఫార్ములా ఈ రేస్ వ్యవహారంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) నోటీసులు జారీ చేసింది. ఈ నెల 28న (బుధవారం) విచారణకు హాజరు



## ముంచెత్తుతున్న వానలు

- 31 వరకు ఈ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్
- రాయలసీమలో ప్రవేశించిన నైరుతి
- నైరుతి ప్రభావంతో 4రోజులు భారీ వర్షాలు
- తెలంగా మహారాష్ట్ర, ఢిల్లీలోనూ భారీ వర్షాలు

2



**అమరావతి-నవభూమిబ్యూరో**

నైరుతి రుతుపవనాలు ఈ సారి ముందుగానే వచ్చేసాయి. అటు బంగాళాఖాతంలో ద్రోణి కొనసాగు తోంది. ముందస్తుగానే రుతుపవనాలు రావటంతో పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. మరో నాలుగు రోజుల పాటు వర్షాలు ఇదే విధంగా కొనసాగుతాయని వాతావరణ శాఖ అప్రమత్తం చేసింది. ఏపీ, తెలంగాణతో పాటుగా మహారాష్ట్ర, ఢిల్లీలోనూ భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు అంచనా వేసింది.

**రుతుపవనాల ఎఫెక్ట్**

తెలుగు రాష్ట్రాల్లోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయి. అటు ఢిల్లీలో శనివారం దిల్లీలో బీభత్సం సృష్టించగా, ఆదివారం అర్ధరాత్రి మహారాష్ట్రలో భారీగా వర్షపాతం నమోదైంది. నైరుతి రుతుపవ నాలు సమయం కంటే

## వల్లభనేని వంశీకి తీవ్ర అస్వస్థత

- శ్వాస సంబంధిత సమస్యలతో సతమతం
- కోర్టు సమయంలోనూ నిరసంగా కనిపించడంతో
- విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలింపు
- చికిత్సల తర్వాత తిరిగి జైలుకు..
- బెయిలు కోసం పెట్టిన పిటిషన్ రద్దు చేసిన కోర్టు

2

**విజయవాడ-నవభూమిబ్యూరో:** మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. పలు కేసుల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న వంశీ కొంత కాలంగా అనారోగ్య సమస్యలతో బాధ పడుతున్నారు. కోర్టుకు హాజరైన సమయం లోనూ నీరసంగా కనిపించారు. శ్వాస సంబంధిత సమస్యలు ఈ మధ్య కాలంలో మరింత తీవ్రం అయ్యాయి. దీంతో, మెరుగైన చికిత్స కోసం గుంటూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ వంశీని పరామర్శించేందుకు ఆయన సతీమణి రాగా.. పోలీసులు అడ్డుకున్నారు. వల్లభనేని వంశీ అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. చాలా రోజులుగా శ్వాస సంబం ధిత సమస్యతో ఇబ్బంది పడుతున్న వంశీకి చికిత్స అందించారు. ఈ మధ్య ఆ సమస్య మరింత తీవ్రం కావడంతో జైలు అధికారులు.. విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తరలించి చికిత్స అందజే శారు. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడుతున్న వంశీని హుటాహుటిన వైద్య పరీక్షల కోసం ఆస్పత్రికి తీసుకొచ్చారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు వైద్యుల పర్యవేక్షణలో ఉన్న తరువాత ఆయన్ను తిరిగి జైలుకు తరలించారు. తాజాగా మరోసారి అనారోగ్య సమస్యతో వంశీని గుంటూరు

## కాకాణికి షాక్!

- 14 రోజుల రిమాండ్ విధించిన జిల్లా కోర్టు
- నెల్లూరు జిల్లాలో అక్రమ మైనింగ్ కేసులో నిందితుడు
- 55 రోజులుగా తప్పించుకొని తిరుగుతున్న మాజీ మంత్రి
- చెన్నైలో ఉండగా అరెస్టు చేసి తీసుకొచ్చిన పోలీసులు

2



**నెల్లూరు-నవభూమిబ్యూరో:** ఏపీలో వైసీపీ మాజీ మంత్రి, నెల్లూరు జిల్లా నేత కాకాణి గోవర్ధన్ రెడ్డికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. నెల్లూరు జిల్లాలో అక్రమ మైనింగ్ కేసులో దాదాపు రెండు నెలలుగా తప్పించుకుని తిరుగుతున్న ఆయన్ను తాజాగా అరెస్టు చేసిన పోలీసులు ఇవాళ వైద్య పరీక్షల అనంతరం కోర్టులో హాజరుపర్చారు. దీంతో ఆయనకు 14 రోజుల రిమాండ్ విధిస్తూ కోర్టు తీర్పునిచ్చింది. ఈ నేపథ్యంలో కాకాణిని పోలీసులు జైలుకు తరలిస్తున్నారు.

చెన్నైలో నివసించే విద్యాకిరణ్ అనే వ్యక్తికి నెల్లూరు జిల్లా పొదలకూరు మండలం తాటిపర్తి సమీపంలో 32 ఎకరాల్లో రుస్తుం మైన్స్ ఉన్నాయి. దాని లీజు గడువు ముగియడంతో రెన్యువల్‌కు దరఖాస్తు చేశారు. దీన్ని వైసీపీ ప్రభుత్వ హయాంలో రెన్యువల్ చేయకుండా అక్రమంగా ఆక్రమించుకుని క్వార్ట్జ్ తవ్వుకుని అక్రమంగా తరలించి సొమ్ము చేసుకున్నారన్న ఆరోపణలు కాకాణిపై ఉన్నాయి. వైసీపీ హయాంలో విచ్చలవిడిగా సాగిన ఈ దందాపై కేసు నమోదు చేసిన కూటమి ప్రభుత్వం కాకాణి కోసం గాలిస్తోంది.

ఈ నేపథ్యంలో బెంగళూరు సమీపంలోని ఓ రిసార్ట్ లో కాకాణి ఉన్నట్లు తెలియడంతో అక్కడికి వెళ్లిన పోలీసులు అరెస్టు చేసి నెల్లూరుకు తీసుకొచ్చారు. కోర్టులో హాజరుపర్చడంతో 14 రోజుల రిమాండ్ విధించారు. గతంలో ఈ కేసులో విచారణకు హాజరు కావాలని పలుమార్లు పోలీసులు నోటీసులు ఇచ్చినా కాకాణి పట్టించుకోలేదు.

## ముంబయిలో భారీ వర్షాలు

- 107 ఏళ్ల నాటి రికార్డు బ్రేక్..!
- 75 ఏళ్లల్లో తొలిసారి ముందస్తుగా నైరుతి
- ముంబయిలో దంచికొడుతున్న వానలు..
- లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం

2



**ముంబయి-నవభూమిబ్యూరో**

ఆర్థిక రాజధాని ముంబయి మహానగరంలో వర్షాలు దంచికొడుతున్నాయి. గత 75 సంవత్సరాల్లో ఎన్నడూలేని విధంగా నైరుతి రుతుపవనాలు ముందస్తుగా ప్రవేశించాయి. ఈ క్రమంలో భారీ వర్షం కురిసింది. ఫలితంగా 107 సంవత్సరాల రికార్డు బద్దలయ్యింది. మే మాసంలో 107 సంవత్సరాల తర్వాత ఈ స్థాయిలో భారీ వర్షం కురిసింది. ముంబయికి నైరుతి రుతుపవనాలు చేరాయని వాతావరణశాఖ తెలిపింది. సాధారణంగా జూన్ 11 వరకు వస్తుండగా.. ఈ సారి మాత్రం 16 రోజుల ముందుగానే వచ్చాయని తెలిపింది.

## గోదావరి నదిలో 8 మంది యువకుల గల్లంతు

- గోదావరి స్నానానికి దిగి 8 మంది గల్లంతు..
- ముమ్మడివరం మండలం కమినిలంక వద్ద ఘటన
- లోతైన ప్రాంతం కావడం వల్లే గల్లంతైనట్లు సమాచారం
- శురుల్లంకలో జరిగే శుభకార్యానికి వచ్చిన కాకినాడ, రామచంద్రాపురం మండపేట ప్రాంత యువకులు



**ముమ్మడివరం-నవభూమి:** ఏపీలోని కోనసీమ జిల్లాలో 8 మంది యువకులు గోదావరి నదిలో గల్లంతయ్యారు. ముమ్మడివరం మండలం కమినిలంక వద్ద స్నానానికి 11 మంది గోదావరి నదిలో దిగారు. లోతైన ప్రాంతం కావడంతో వీరిలో 8 మంది గల్లంతయ్యారు. మిగిలిన ముగ్గురు సురక్షితంగా బయటకొచ్చారు. ఈ 11 మంది కె.గంగవరం మండలం శురుల్లంకలో ఓ శుభకార్యానికి వచ్చినట్లు తెలుస్తోంది. కాగా, గల్లంతైన వారిని కాకినాడ, రామచంద్రపురం, మండపేటకు చెందిన క్రాంతి, పాల్, సాయి, సతీశ్, మహేశ్, రాజేశ్, రోహిత్, మహేశ్‌గా గుర్తించారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
2 | హైదరాబాద్ | మంగళవారం | 27 । మే । 2025


# తెలంగాణలో రాబోయే నాలుగు రోజుల్లో భారీ వర్షాలు..!



**హైదరాబాద్-నవభూమి:**గత నాలుగైదు రోజుల నుంచి తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. అకాల వర్షాలతో అన్నదాతలు ఆగమవుతున్నారు. వరి ధాన్యం తడిసి ముద్దైపోవడంతో ఆందోళన చెందుతున్నారు. మరో నాలుగు రోజుల పాటు తెలంగాణలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నెల 26న ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. మంగళ, బుధవారాల్లో జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట జిల్లాల్లో గంటకు 30 నుంచి 40 కిలో.మీ. వేగంతో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. 29న రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది అని వాతావరణ శాఖ హెచ్చరించింది.

## నవ వార్త

# ప్రభుత్వ ఉద్యోగులకు రేవంత్ సర్కార్ శుభవార్త.. జూన్ 2న కీలక ప్రకటన



**హైదరాబాద్-నవభూమి:**రేవంత్ సర్కార్ ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త చెప్పడానికి రెడీ అవుతున్నట్లు తెలుస్తోంది. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా.. జూన్ 2న ప్రభుత్వ ఉద్యోగులపై వరాల జల్లు కురిపించేందుకు రెడీ అయినట్లు సమాచారం. ఈమేరకు కాంగ్రెస్ ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించి.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూన్ 2న స్వయంగా కీలక ప్రకటన చేసే అవకాశం ఉందంటున్నారు ఇంతకు మరి దేని గురించి సీఎం ప్రకటన ఉండనుంది అంటే..తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త చెప్పడానికి రెడీ అవుతున్నారు. వారు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న పెండింగ్ డియర్‌నెస్ అలవెన్స్ (డీఏ) లలో ఒకదాన్ని విడుదల చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతున్నట్లుగా తెలుస్తోంది. ఈ అంశంపై ఇప్పటికే ఆర్థిక శాఖ సమీక్ష జరిపినట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడిస్తున్నాయి.డీఏ ప్రకటనతో పాటుగా.. ఉద్యోగులకు సంబంధించిన ఇతర బకాయిల చెల్లింపులు, అలానే పదవీవిరమణ చేసిన ఉద్యోగులకు.. వారికి ఇవ్వాల్సిన రిటైర్మెంట్ ప్రయోజనాల విడుదలపై కూడా రేవంత్ సర్కార్ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. వీటితో పాటుగా ప్రభుత్వ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య భద్రత కోసం.. తెలంగాణ సర్కార్ కొత్త ఆరోగ్య బీమా పథకాన్ని తీసుకువచ్చేందుకు రెడీ అవుతోంది. దీనిపై జూన్ 2న ప్రకటన ఉండే అవకాశం ఉంది అంటున్నారు.ఇదిలా ఉండగా ఇప్పటికే ప్రభుత్వం.. ఉద్యోగుల సమస్యల పరిష్కారాల కోసం ఓ కమిటీని ఏర్పాటు చేసిన సంగతి తెలసిందే. దీనిలో ముగ్గురు ప్రభుత్వ ఉన్నతాధికారులు సభ్యులుగా ఉన్నారు. ఇప్పటికే ఈ కమిటీ ఇప్పటికే అనేకసార్లు ఉద్యోగ సంఘాల నాయకులతో సమావేశమై.. వారి అభ్యర్థనలను విన్నది. ఈ కమిటీ ఉద్యోగుల ముఖ్యమైన డిమాండ్లపై సానుకూలంగా స్పందించినట్లు.. ఉద్యోగ సంఘాల నాయకులు తెలిపారు. త్వరలోనే ఈ కమిటీ ఉద్యోగులు సమస్యల గురించి సీఎం రేవంత్ రెడ్డికి నివేదిక అందజేసే అవకాశం ఉందని తెలుస్తోంది.ఈ నివేదికను ఆమోదించిన తర్వాత.. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు.. దీనిపై అధికారిక ప్రకటన విడుదల చేసే అవకాశం ఉందని ఉద్యోగ సంఘాల వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ ప్రకటనలు అన్ని జూన్ 2న న వెలుడే అవకావం ఉందంటున్నారు. ఇదే జరిగితే ప్రభుత్వ ఉద్యోగులు పండగ చేసుకుంటారని అంటున్నారు. అంతేకాక రేవంత్ రెడ్డి చేసే ప్రకటన వల్ల.. రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది ప్రభుత్వ ఉద్యోగులు లబ్ది పొందుతారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల కోసం విదేశీ టెక్నాలజీ.. రూ.5 లక్షలకే సొంతిల్లు




**హైదరాబాద్-నవభూమి:**నేటి కాలంలో సొంతింటి నిర్మాణం చాలా ఖర్చుతో కూడుకున్న వ్యవహారంగా మారింది. ఇంటి నిర్మాణానికి అవసరమైన ఇటుక,సిమెంట్, ఇసుక ఇలా ప్రతి దాని ధరలు ఆకాశన్నంటున్నాయి. దాంతో పేద, మధ్య తరగతి వారి సొంతింట కల.. కలగానే మిగిలిపోతుంది. అయితే తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్.. పేదవారి సొంతింటి కల సాకారం కోసం కీలక నిర్ణయం తీసుకుంది. ఇందిరమ్మ ఇళ్ల పథకం తీసుకొచ్చింది. దీని కింది అర్హులైన పేదలకు ఇంటి స్థలంతో పాటుగా నిర్మాణానికి కూడా ఆర్థిక సాయం చేయనుంది.ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా రేవంత్ సర్కార్ ఇంటి నిర్మాణం కోసం 5 లక్షల రూపాయల ఆర్థిక సాయాన్ని అందించనుంది. మొత్తం నాలుగు విడతల్లో ఈ మొత్తాన్ని లబ్ధిదారలుకు అందిస్తారు. అయితే నేటి కాలంలో 5 లక్షల రూపాయలతో ఇంటి నిర్మాణం పూర్తి చేయడం అంటే సాధ్యం కాని పని. ఈ క్రమంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 5లక్షల రూపాయల్లో ఇంటి నిర్మాణం పూర్తి చేసేలా విదేశీ టెక్నాలజీని వినియోగించుకోనుంది. ఈ బాధ్యతను ఓ ప్రైవేటు కంపెనీకి అప్పగించింది. ఆ వివరాలు..ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా ప్రభుత్వం ఇంటి స్థలం, 5 లక్షల రూపాయల ఆర్థికసాయంతో పాటుగా.. ఆ మొత్తంలోనే ఇంటి నిర్మాణం పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటుంది. ఇందుకోసం రేవంత్ సర్కార్ ఓ ప్రైవేటు కంపెనీతో ఒప్పందం కుదుర్చుకుంది. సదరు కంపెనీ.. 45 గజాల స్థలంలో.. 5 లక్షల రూపాయల్లోనే ఇంటి నిర్మాణం పూర్తి చేయనుంది. కిచెన్, బెడ్రూమ్, హాల్ సౌకర్యాలతో ఇల్లు నిర్మించేందుకు ముందుకు వచ్చింది. ఇప్పటికే సదరు కంపెనీ ఒక మోడల్ హౌజ్‌ను నిర్మించింది. ఇది ప్రభుత్వానికి నచ్చడంతో.. మరో నాలుగు జిల్లాల్లో ఈ మోడల్ ద్వారా పేదలకు ఇంటి నిర్మాణం చేసి ఇచ్చేలా సంస్థకు బాధ్యతలు అప్పగించింది.

**నాలుగు జిల్లాలు ఇవే..**

కొత్త టెక్నాలజీతో ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం నాలుగు జిల్లాలను ఎంపిక చేసింది. సంగారెడ్డి, మెదక్, నాగర్ కర్నూల్, కామారెడ్డి జిల్లాల్లోని కొన్ని మండాలను ఎన్నుకుంది. సదరు కంపెనీ ప్రభుత్వం ఎంపిక చేసిన మండలాల్లో కేవలం 15 రోజుల వ్యవధిలోనే.. 5 లక్షల రూపాయల లోపే అందమైన ఇంటిని నిర్మించేందుకు రెడీ అయ్యింది. ఈ కంపెనీ ఇంటి నిర్మాణం కోసం మలేషియన్ టెక్నాలజీని ఉపయోగించనుంది. అల్యూమినియం ఫోమ్ వర్క్ టెక్నాలజీ ద్వారా ఈ ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేయనుంది.

**ఇంటి నిర్మాణం ఇలా ఉంటుంది..**

45 స్థలాలం ఇంటి నిర్మాణంలో భాగంగా.. ముందుగా 18 ఫీట్లు వెడల్పు, 22 ఫీట్ల పొడవుతో బేస్‌మెంట్ లెవల్ పనులు ప్రారంభిస్తారు. ఐదు రోజుల్లో వీటిని పూర్తి చేస్తారు. ఆ తర్వాత పై కప్పు లెవెల్ పనులు ప్రారంభిస్తారు. ఆరు రోజుల్లోగా స్లాబ్, గోడలు పూర్తి చేస్తారు. అదే సమయంలోనే విద్యుత్ వైర్లు, ప్లంబింగ్ కు సంబంధించిన పైపులను సిద్ధం చేసి స్లాబ్ వేయడం పూర్తి చేస్తారు. మిగిలిన నాలుగు రోజుల్లో తలుపులు, కిటికీలతో పాటు బాత్రూంకు సంబంధించిన పనులను పూర్తి చేస్తారు. కేవలం రూ.5 లక్షల వ్యయంతో ఇంటిని నిర్మించి అందించనున్నారు.

# 21 ఏళ్లు నిండితే చాలు.. బస్ కండక్టర్ అయిపోవచ్చు..



**హైదరాబాద్ - నవభూమి:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) తమ కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి.. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా సిబ్బందిని సమకూర్చుకోవడానికి వినూత్న మార్గాలను అన్వేషిస్తోంది. ఇటీవలే ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు పద్ధతిలో డ్రైవర్లను నియమించుకున్న ఆర్టీసీ.. ఇప్పుడు కండక్టర్లను కూడా అదే విధానంలో నియమించుకోవడానికి కసరత్తు ప్రారంభించింది. ఈ మేరకు తాజాగా సమగ్ర మార్గదర్శకాలను ఖరారు చేసింది. ఇది సంస్థలో కొత్త ఒరవడికి నాంది పలకనుంది.ఆర్టీసీ విడుదల చేసిన మార్గదర్శకాల ప్రకారం.. ఔట్‌సోర్సింగ్ కండక్టర్ల నియామకం కోసం మానవ వనరుల సరఫరా సంస్థల (%ఎ= ఞాస్త్రవఅఎఱవం%) ద్వారా దరఖాస్తులు స్వీకరించబడతాయి. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు 21 నుండి 35 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలి. విద్యార్హత విషయానికి వస్తే.. పదో తరగతి లేదా తత్సమాన విద్యార్హత తప్పనిసరి. ఈ నియామకాలు సంస్థకు అవసరమైనప్పుడు త్వరితగతిన సిబ్బందిని సమకూర్చుకోవడానికి సహాయపడతాయి.

కండక్టర్లుగా ఎంపికైన వారికి నెలవారీగా చెల్లించే కన్సాలిడేటెడ్ జీతం మొత్తం రూ. 17,969గా నిర్ణయించారు. ఇది ప్రస్తుత ఆర్థిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని నిర్ణయించిన వేతనంగా కనిపిస్తోంది. అయితే.. ఈ నియామకాలు ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో జరుగుతున్నందున.. వీరికి సాధారణ ప్రభుత్వ ఉద్యోగులకు వర్తించే కొన్ని నిబంధనలు ఉండవు.

ఆర్టీసీ నిబంధనల ప్రకారం.. మానవ వనరుల సరఫరా ఏజెన్సీ రూ. 2 లక్షల మొత్తాన్ని సెక్యూరిటీ డిపాజిట్‌గా ఆర్టీసీకి చెల్లించాల్సి ఉంటుంది. విధి నిర్వహణలో కండక్టర్ల ద్వారా సంస్థకు ఏదైనా నష్టం జరిగితే.. ఆ మొత్తాన్ని ఈ డిపాజిట్ నుంచి రికవరీ చేయనున్నట్లు ఆర్టీసీ స్పష్టం చేసింది. ఇది సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించడానికి ఒక రకమైన హామీగా పనిచేస్తుంది.

ఆధార్ కార్డు లేకున్నా బస్సుల్లో ఫ్రీ జర్నీ.. TGSRTC ఎండీ కీలక అప్డేట్

ఇక వీటితో పాటు.. ఔట్‌సోర్సింగ్ కండక్టర్లకు కొన్ని చట్టబద్ధమైన వెసులుబాట్లు వర్తించవని ఆర్టీసీ తేల్చి చెప్పింది. ముఖ్యంగా.. వర్క్‌మెన్స్ కాంపన్సేషన్ యాక్ట్ వర్తించదని, అలాగే పీఎఫ్ (ప్రావిడెంట్ ఫండ్), ఈఎస్ఐ (ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్స్) వంటి చట్టబద్ధమైన ప్రయోజనాలు కూడా ఉండవని స్పష్టం చేసింది. ఈ నిబంధనలు తాత్కాలిక సిబ్బందికి వర్తించే సాధారణ కాంట్రాక్టు నిబంధనలకు అనుగుణంగా ఉన్నప్పటికీ, కొంతమంది కార్మిక సంఘాల నుంచి భవిష్యత్తులో అభ్యంతరాలకు దారితీయవచ్చు.

గత కొన్నేళ్లుగా టీఎస్ఆర్టీసీ ఆర్థికంగా అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. సిబ్బంది కొరత, పెరిగిన నిర్వహణ ఖర్చులు, పోటీతత్వం వంటి అంశాలు సంస్థపై ప్రభావం చూపుతున్నాయి. ఈ ఔట్‌సోర్సింగ్ నియామకాలు తక్కువ ఖర్చుతో సిబ్బందిని సమకూర్చుకోవడానికి, సేవలను విస్తరించడానికి ఆర్టీసీకి ఒక మార్గాన్ని అందిస్తాయి. అయితే, దీర్ఘకాలంలో ఈ విధానం సిబ్బంది నైతికతపై, సేవల నాణ్యతపై ఎలాంటి ప్రభావం చూపుతుందో వేచి చూడాలి. సంస్థ ఉద్యోగ భద్రత, సామాజిక భద్రతా ప్రయోజనాలపై భవిష్యత్తులో ఎలాంటి చర్యలు తీసుకుంటుందో చూడాలి.

# హౌసింగ్ బోర్డు ప్లాట్ల వేలం



**హైదరాబాద్-నవభూమి:**తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 70 వేలకు పైచిలుకు లబ్ధిదారులను ఎంపిక చేశారు. ప్రతి నియోజవకవర్గానికి 3500 ఇండ్లు కేటాయించేందుకు సిద్ధమవుతున్నారు. ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షల ఆర్థిక సాయం చేయనుండగా.. మ్నొత్తం 4 విడతల్లో ఈ నిధులు లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయనున్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలుకు నిధుల సమీకరణ కోసం తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర హౌసింగ్ బోర్డు తమ ఆధీనంలోని వివాదరహిత ప్లాట్లను వేలం వేయడానికి సిద్ధమవుతోంది. అన్ని జిల్లాల్లో గుర్తించిన ఈ ప్లాట్ల వివరాలను అధికారులు సిద్ధం చేశారు. త్వరలో నోటిఫికేషన్ విడుదల చేసి, ఈ వేలం ద్వారా భారీగా రెవెన్యూ సమకూర్చుకోవాలని ప్రభుత్వం అంచనా వేస్తోంది. ఈ నిధులను నేరుగా ఇందిరమ్మ పథకానికి ఉపయోగించాలని భావిస్తోంది. హైదరాబాద్‌తో పాటు జోగుళాంబ గద్వాల, జడ్చర్ల, ఇతర జిల్లా కేంద్రాల్లోని ప్లాట్లను వేలం వేయనున్నారు. అధికారులు గుర్తించిన ప్లాట్లలో కోర్టు వివాదాలు లేనివి, ఎలాంటి కేసులు లేనివి, కమర్షియల్ ఏరియాల్లో ఉన్నవి ఉన్నాయి. మొత్తం 1250 జాగాలు (ప్లాట్లు) ఉండగా, ఇవి సుమారు 3.22 లక్షల చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్నాయని అధికారులు తెలిపారు. ముఖ్యంగా, హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి సమీపంలోని ఖైతలాపూర్‌లోనే 250కి పైగా ప్లాట్లు ఉన్నట్లు సమాచారం. ఈ ప్లాట్లకు మార్కెట్ విలువ ఎక్కువగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. రాష్ట్రంలో హౌసింగ్ బోర్డుకు వేల కోట్ల విలువైన వందల ఎకరాల భూములు, ప్లాట్లు ఉన్నాయి. హైదరాబాద్, రంగారెడ్డితో పాటు మహబూబ్ నగర్, మెదక్, నల్గొండ జిల్లాల్లో ఈ భూములు అధికంగా ఉన్నాయి.అన్యాక్రాంతం కాకుండా వీటిని పరిరక్షించడానికి హౌసింగ్ బోర్డు చర్యలు చేపట్టింది. ప్లాట్ల చుట్టూ గోడలు, ఫెన్సింగ్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నారు. అలాగే, అవి హౌసింగ్ బోర్డు భూములు అని తెలియజేస్తూ బోర్డులు కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఈ చర్యల ద్వారా ప్రభుత్వ ఆస్తులను కాపాడటంతో పాటు, వేలం ద్వారా సమీకరించిన నిధులతో ఇందిరమ్మ వంటి ప్రజా సంక్షేమ పథకాలకు ఊతం ఇవ్వాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇదిలా ఉండగా, ఇందిరమ్మ ఇళ్ల పథకం మొదటి దశలో పూర్తయిన ఇళ్లకు వచ్చే నెల జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గృహ ప్రవేశాలు నిర్వహించడానికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

# ముంబయిలో భారీ వర్షాలు

**(1వపేజీ తరువాయి)**భారత వాతావరణ శాఖ శాస్త్రవేత్త సుష్మా నాయర్ మాట్లాడుతూ.. గతంలో నైరుతి రుతుపవనాలు తొలిసారిగా 1956 మే 29న ముంబయికి ముందస్తుగా చేరాయని.. ఆ తర్వాత 1962, 1971లో అదే రోజుల్లో వచ్చినట్లుగా పేర్కొంది.

రుతుపవనాల ఆగమనంతో ఉదయం 8.30 నుంచి 11.30 గంటల మధ్య కొలాబాలో 105.2 మి.మీ వర్షపాతం నమోదైంది. ఆ తర్వాత శాంటాక్రూజ్ (55 మిల్లీమీటర్లు), బాంద్రా 68.5, జుహు విమానాశ్రయం 63.5, చెంబూర్ 38.5, విఖ్రోలి 37.5 , మహాలక్ష్మి 33.5, సియోన్ 53.5లో మిల్లీమీటర్ల వర్షపాతం రికార్డయినట్లు వాతావరణశాఖ తెలిపింది. జడివాన కారణంగా ముంబయిలోని అనేక లోతట్టు ప్రాంతాలతో పాటు రైల్వే ట్రాక్‌లు నీటితో నిండిపోయాయి. దాంతో ఉదయం రోడ్లు, స్థానిక రైలు సర్వీసులకు అంతరాయం కలిగింది. బలమైన ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో ముంబయిలో కొన్ని గంటల పాటు వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. సెంట్రల్ రైల్వే నెట్‌వర్క్‌లోని మసీదు, బైకుల్లా, దాదర్, మాటుంగా, బద్లాపూర్ రైల్వే స్టేషన్లలో భారీ వర్షాల కారణంగా ట్రాక్‌లు నీట మునిగాయి.కింగ్స్ సర్కిల్, మంత్రాలయ, దాదర్ టీటీ ఈస్ట్, పరేల్ టీటీ, కలచౌకి, చించ్పోక్లి, దాదర్ స్టేషన్ వంటి లోతట్టు ప్రాంతాల్లో భారీగా నీరు నిలిచింది. సెంట్రల్ రైల్వే హార్బర్ లైన్‌లోని వడాలా రోడ్, ఛత్రపతి శివాజీ మహారాజ్ టెర్మినస్ మధ్య సబర్బన్ రైలు సర్వీసులు ఉదయం 10.25 గంటల నుంచి నిలిచిపోయాయి. వర్షం కారణంగా దృశ్యమానత తగ్గిందని.. ఫలితంగా ట్రాఫిక్ నెమ్మదించిందని ట్రాఫిక్ అధికారులు తెలిపారు. వర్షాల నేపథ్యంలో సముద్రంలో అలలు 4.75 మీటర్లకు పెరగవచ్చని బీఎంసీ పేర్కొంది. సాయంత్రం 5.18 గంటలకు 1.63 మీటర్లు, మంగళవారం ఉదయం 5.21 గంటలకు 0.04 మీటర్ల వరకు అలలు పెరిగే అవకాశం పేర్కొంది.

# ముంచెత్తుతున్న వానలు

**(1వపేజీ తరువాయి)**ముందుగా కేరళ తర్వాత మహారాష్ట్రకు చేరుకున్నాయి. 35సంవత్సరాల తర్వాత రుతుపవనాలు ముందుగా రావడం ఇదే మొదటిసారి. దీంతో ముంబయి, పుణేలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఆదివారం అర్ధరాత్రి కురిసిన బారీ వర్షాల కారణంగా మహారాష్ట్ర లోని అనేక ప్రాంతాలు జలమయ్యాయి. రోడ్లు నదులను తలపిస్తున్నాయి. ట్రాఫిక్ పూర్తిగా నిలిచి పోయింది. అప్రమత్తమైన అధికార యంత్రాంగం వెంటనే సహాయక చర్యలు చేపట్టింది. అయితే రానున్న కొద్ది గంటల్లో ముంబయిలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు ఐఎండీ అంచనా వేసింది.

పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. భారీ నుంచి అతీ భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరికలు జారీ చేసింది. మరోవైపు కర్ణాటకలో మోస్తరు వర్షాలు కురిశాయి. దీంతో కర్ణాటకలోని తీర ప్రాంతాల్లో హై అలర్ట్ ప్రకటించారు. మరోవైపు వర్షాలు కారణంగా మైసూరు కొడుగు జిల్లాలో స్కూల్స్, కాలేజీలకు సెలవు ప్రకటించారు. మే 31 వరకు కర్ణాటకలోని పలు జిల్లాలో 50-60 కి.మీ. వేగంతో గాలులు వీస్తూ భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ అంచనా వేసింది. అటు కేరళలోనూ 11 జిల్లాలకు రెడ్ అల్టర్, మూడు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్?జారీ చేసింది. కేరళ, తమిళనాడు, మహేలో మే 29వరకు అతి భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ పేర్కొంది. కోస్తా ఆంధ్ర, రాయలసీమ, తెలంగాణ ప్రాంతాల్లో రానున్న ఐదు రోజుల్లో ఉరుములు, మెరుపులతో కూడి వర్షాలు కురుస్తాయని తెలిపింది.

వాతావరణ శాఖ హెచ్చరికల ప్రకారం.. సోమవారం అల్లూరి సీతారామరాజు, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్. గుంటూరు, కర్నూలు, అనంతపురం జిల్లాల్లో అక్కడక్కడ మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖ పట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, శ్రీసత్యసాయి, వైఎస్ఆర్, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఇక మంగళవారం విషయానికొస్తే అల్లూరి సీతారామ రాజు, ఎన్టీఆర్, పల్నాడు, ప్రకాశం, నంద్యాల జిల్లాల్లో అక్కడక్కడ మోస్తారు నుంచి భారీ వర్షా లు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

# కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు

**(1వపేజీ తరువాయి)**కావాలని ఏసీబీ అధికారులు కేటీఆర్‌ను ఆదేశించినట్లు సమాచారం. ఫార్ములా ఈ రేస్ నిర్వహణలో అక్రమాలు జరిగాయని, దీని ద్వారా రాష్ట్ర ఖజానాకు భారీ నష్టం వాటిల్లిందని గత కొంతకాలంగా ఆరోపణలు వస్తున్న విషయం తెలిసిందే. ఈ ఆరోపణల నేపథ్యంలోనే ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ దర్యాప్తులో భాగంగానే కేటీఆర్‌కు నోటీసులు జారీ చేసినట్లు తెలుస్తోంది. %ూశ్రీంశీ =ము౯% "కవిత లేఖపై కేటీఆర్ దిమ్మతిరిగే కౌంటర్" ఈ కేసులో గతంలో కొంతమంది అధికారులు, నిర్వాహకులపై కూడా ఏసీబీ దృష్టి సారించినట్లు సమాచారం. ఏసీబీ నోటీసులపై కేటీఆర్ ఎలా స్పందిస్తారు, విచారణకు హాజరవుతారా లేదా అనేది ఆసక్తికరంగా మారింది. ఈ కేసు రాజకీయ వర్గాల్లోనూ, ప్రజల్లోనూ తీవ్ర చర్చకు దారితీసే అవకాశం ఉంది.

# ఇందిరమ్మ ఇళ్ల పంపిణీకి ముహూర్తం

**(1వపేజీ తరువాయి)**తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర కావస్తుండటంతో జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పేదలకు ఇందిరమ్మ ఇళ్లు పంపిణీ చేపట్టాలని భావిస్తోంది. ఈ మేరకు కసరత్తులు చేస్తోంది. జూన్ 2 తేదీకి ఇంకా వారం రోజులే గడువు ఉన్న నేపథ్యంలో శ్లాబ్ లు, గోడలు నిర్మాణాలు వేగంగా పూర్తిచేసి ఇళ్లను పేదలకు పంపిణీ చేయాలని భావిస్తోంది. ఈ మేరకు ఇవాళ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల అకౌంట్ లో నగదు జమ చేయనుంది. ఇందుకోసం రూ.13 కోట్లు విడుదల చేయనున్నట్లు సమాచారం.

# కేసీఆర్‌తో రేవంత్ అమీతుమీ

**(1వపేజీ తరువాయి)**రాజకీయంగానూ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ఇదే సరైన సమయంగా సీఎం రేవంత్ భావిస్తున్నారు. తాము అమలు చేస్తున్న పథకాలతో గ్రామాల్లో తమకు అనుకూల వాతావరణం ఉందని అంచనా వేస్తున్నారు. బీఆర్ఎస్ నాయకత్వంలో నెలకున్న అంతర్గత సమస్యల కారణంగా కేడర్‌కు దిశా నిర్దేశం కష్టంగా మారు తుందని కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు. దీంతో, జూన్ లోనే ఎన్నికలను పూర్తి చేసే అవకాశం ఉందని చెబుతున్నారు. స్థానిక సంస్థల పాలకవర్గాల గడువు ముగిసి ఏడాది దాటిపోయింది.

# కాకాణికి షాక్!

**(1వపేజీ తరువాయి)**అంతే కాదు హైకోర్టు, సుప్రీంకోర్టుకు వెళ్లినా ఆయనకు నిరాశే ఎదురైంది. దీంతో అరెస్టు తప్పదని నిర్ధారణకు వచ్చాక అజాతంలోకి వెళ్లిపోయారు. ఇలా 55 రోజులు అజ్ఞాతంలో ఉన్న ఆయన్ను పోలీసులు నిన్న అదుపులోకి తీసుకున్నారు.

# ఇండియాని వణికిస్తున్న కరోనా

**(1వపేజీ తరువాయి)**నమోదయ్యాయి. ఒక్క మే నెలలోనే అత్యధికంగా కేసులు నమోదు కావడం గమనార్హం. మహారాష్ట్రలో తాజాగా ఒకరు మృతి అయితే రాష్ట్రంలో ఇప్పటివరకు కరోనా కారణంగా నాలుగు మరణాలు సంభవించాయి. కాగా తాజాగా మహారాష్ట్ర దానిలో కోవిడ్‌తో 21 సంవత్సరాల యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. కాగా దేశంలో కరోనా కేసులలో కేరళ రాష్ట్రం అగ్రస్థానంలో ఉంది. కేరళలో మే నెలలో 278 కరోనా యాక్టీవ్ కేసులు నమోదయ్యాయి. మరోవైపు తమిళనాడులో కూడా కరోనా కేసులు పెరుగుతున్నాయి. కర్ణాటకలో ఒకరు మృతి, దేశంలో రెండు కొత్త వేరియంట్ లు బెంగళూరులో కరోనా సంబంధిత మరణం ఒకటి నమోదయింది. 84 సంవత్సరాల వృద్ధుడు కరోనా మహమ్మారి బారిన పడి మృతి చెందాడు.భారతదేశంలో కరోనా వైరస్ వైరస్ కేసులు పెరుగుతుండడం ఆందోళన కలిగిస్తుంది ప్రస్తుతం దేశంలో రెండు కొత్త వేరియంట్లను గుర్తించడం మరింత ఆందోళనను కలిగిస్తుంది. ప్రస్తుతం .7 సబ్ వేరియంట్లను వేరియంట్స్ అండర్ మానిటరింగ్ గా ప్రపంచ ఆరోగ్య సంస్థ వర్గీకరించింది.కొత్త వేరియంట్లు కేసుల పెరుగుదలకు కారణం అన్న డబ్ల్యూ హెచ్ ఓ ఇటు చైనాలోనూ, ఆసియా లోను కరోనా కేసులో పెరుగుదలకు ఈ కొత్త వేరియంట్లు కారణమని ప్రపంచ ఆరోగ్య సంస్థ అభిప్రాయపడింది. కరోనా మహమ్మారి వ్యాప్తి నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సామాజిక దూరాన్ని పాటిస్తూ, మాస్కులు ధరిస్తూ జాగ్రత్తలు తీసుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

# వైఎస్సార్ జిల్లా పేరు మార్పు

**(1వపేజీ తరువాయి)**ఈ మేరకు ఇవాళ వైఎస్సార్ కడప జిల్లాగా పేరు మారుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వాస్తవానికి వైఎస్ పేరుకు కడపను చేర్చడంలో ఎవరికీ ఎలాంటి అభ్యంతరాలు లేవు. దీంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. అలాగే రేపటి నుంచి కడపలోనే టీడీపీ మహానాడు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో కూటమి సర్కార్ ఇలా జిల్లా పేరును పాత పేరుకు మార్చడం ప్రాధాన్యం సంతరించుకుంది.

# వల్లభనేని వంశీకి తీవ్ర అస్వస్థత

**(1వపేజీ తరువాయి)**జీజీహెచ్‌కు తరలంచారు. నకిలీ ఇళ్ల పట్టాల కేసులో వంశీ రిమాండ్ ఖైదీగా ఉన్నారు. వంశీని కోర్టు అనుమతితో పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. అయితే కస్టడీ సమయంలో వంశీ తీవ్ర అస్వస్థతకు గురికావడంతో వెంటనే కంపిపాడు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడి వైద్యులు మాజీ ఎమ్మెల్యేకు చికిత్స అందజేశారు. కానీ మెరుగైన వైద్యం కోసం వైద్యుల సూచన మేరకు వంశీని గుంటూరు జీజీహెచ్‌కు పోలీసులు తరలించారు. జీజీహెచ్‌లో వంశీకి వైద్యులు చికిత్స అందజేస్తున్నారు. కాగా.. జైలులో శ్వాస సంబంధింత సమస్యతో బాధపడుతున్న విషయాన్ని న్యాయాధికారికి వంశీ వివరించారు. దీంతో వైద్యం అందించాల్సిందిగా న్యాయధాకారి పోలీసులకు ఆదేశాలు ఇచ్చారు. వంశీని ఆస్పత్రి లోపలికి తరలించిన తర్వాత జీజీహెచ్ ప్రధాన గేటును పోలీసులు మూసి వేశారు. వంశీని పరామర్శించేందుకు వచ్చిన ఆయన సతీమణిని పోలీసులు అడ్డుకోవటంతో కొంత సేపు ఉద్రిక్తత పరిస్థితులు ఏర్పడ్డాయి.

## నకిలీ ఇళ్ల పట్టాల కేసులో బెయిల్ పిటిషన్ తిరస్కరణ

వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి జైలు జీవితం తప్పడం లేదు. నకిలీ ఇళ్ల పట్టాల కేసులో ఆయన పెట్టుకున్న బెయిల్ పిటిషన్ ను నూజివీడు కోర్టు తిరస్కరించింది. %దీఎ: ఎబజుఋఎఱ ణవంఎ ఎ 26 మీఋఎ 2025 4:06ృవీ ాష్ఱుతీవ%: వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి జైలు జీవితం తప్పడం లేదు. నకిలీ ఇళ్ల పట్టాల కేసులో ఆయన పెట్టుకున్న బెయిల్ పిటిషన్ ను నూజివీడు కోర్టు తిరస్కరించింది. దీంతో వంశీ మరికొన్నాళ్లు రిమాండులో ఉండే పరిస్థితులు కనిపిస్తున్నాయి. అయితే తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న వంశీ బెయిల్ కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. నూజివీడు కోర్టు తీర్పును ఆయన జిల్లా కోర్టులో అప్పీలు చేసుకునే అవకాశం ఉంది. ఈ ఏడాది ఫిబ్రవరి 13న కిడ్నాప్ కేసులో విజయవాడ వెస్ట్ పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. హైదరాబాద్ లోని ఆయన సొంత ప్లాట్ లో అరెస్టు చేసిన పోలీసులు అదే రోజు విజయవాడ తరలించారు. అప్పటి నుంచి విజయవాడ జిల్లా జైలులో వంశీ రిమాండు ఖైదీగా ఉంటున్నారు. వంశీపై మొత్తం ఏడు కేసులు నమోదుచేయగా, ప్రస్తుతానికి ఐదు కేసుల్లో బెయిలు లభించింది. బాపులపాడులో నకిలీ ఇళ్ల పట్టాల కేసుతోపాటు అక్రమ మైనింగ్ కేసుల్లో వంశీకి బెయిలు దక్కాల్సివుంది. %ూశ్రీంశీ =ము౯% - 20 సెం.మీ. వాన..107 ఏళ్ల రికార్డు..రెడ్ అలర్ట్..ముంబై మునిగింది వంశీపై నమోదైన కేసులో ఇంకా పూర్తి విచారణ జరపాల్సివున్నందున బెయిల్ ఇవ్వలేమని నూజివీడు కోర్టు స్పష్టం చేసింది. కాగా, తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న వంశీని మెరుగైన చికిత్స నిమిత్తం పోలీసులు గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అయితే వంశీ పరిస్థితిపై ఆయన భార్య పంకజశ్రీతోపాటు వైసీపీ నేతలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వంశీ ఆరోగ్యం దిగజారడానికి ప్రభుత్వమే కారణమంటూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎక్స్ లో ట్వీట్ చేసింది.



నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
3 | హైదరాబాద్ మంగళవారం 27 । మే । 2025

## పందేలు లేని పేకాట తప్పుకాదు



న్యూఢిల్లీ, మే 25: పందేలు, జూదం మాట లేకుండా వినోదం, విలాసం కోసం పేకాట ఆడటం తప్పుకాదని సుప్రీం కోర్టు పేర్కొంది. ఇది నైతిక ఉల్లంఘన కిందకు రాదని స్పష్టం చేసింది. కర్ణాటకలో ప్రభుత్వ పింగాణి ఫ్యాక్టరీ ఉద్యోగుల హౌసింగ్ కో–ఆపరేటివ్ సొసైటీ బోర్డు డైరెక్టర్ వైసీ హనుమంతరాయప్ప కేసులో జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్ కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. హనుమంతరాయప్పతో పాటు కొందరు రోడ్డు పక్కన కూర్చుని పేకాడ ఆడుతుండగా, ఎటువంటి విచారణ లేకుండా రూ.200 జరిమానా వేశారని పేర్కొంది. కాగా హౌసింగ్ కో–ఆపరేటివ్ సొసైటీ ఎన్ని కల్లో హనుమంతరాయప్ప చేతిలో ఓడిపోయిన రఘునాథ్ సహకార సంఘాల జాయింట్ రిజిస్ట్రార్‌కు ఫిర్యాదు చేసి, గ్యాంబ్లింగ్ యాక్ట్‌లో శిక్షార్హుడు అయినందున ఆయన ఎన్నికను రద్దు చేయాలని కోరారు. దీంతో ఆయన ఎన్నికను రద్దు చేశారు. దీనిపై హనుమంతరాయప్ప కర్ణాటక హైకోర్టును ఆశ్రయించగా, ఎన్నిక రద్దు నిర్ణయాన్ని సమర్థించింది. దీనిపై సుప్రీం కోర్టులో ఆయన సవాల్ చేశారు. సుప్రీం కోర్టు ధర్మాసనం ఇటీవల ఈ కేసును విచారించి తీర్పును వెలువరించింది. 'ప్లే కార్డులకు చాలా రూపాలు ఉన్నాయి. ప్రతి ఆటలోనూ ముఖ్యంగా వినోదం కోసం ఆడినపుడు నైతిక ఉల్లంఘన జరిగిందని అంగీకరించలేం. మన దేశంలో చాలా ప్రాంతాల్లో పందే లు, జూదం ప్రస్తావన లేకుండా సాధారణంగా కార్డులు ఆడటం పేదవాడి వినోద వనరుగా భావిస్తారు' అని ధర్మాస నం పేర్కొంది.

## ట్రంప్ కౌగిట్లో చిక్కుకున్న మోదీ!

యుద్ధం ద్వారా ఉగ్రవాదాన్ని అంతం చేయలేమని, ప్రపంచానికి ఆచరణాత్మకంగా చూపింది కదా, అమెరికా. 'వార్ ఆన్ టెర్రర్' పేరిట అఫ్ఘాన్‌పై 20 ఏండ్లు యుద్ధం చేసి, విసిగి వేసారి చివరికి తమ ఆయుధాలనూ వాళ్లకే అప్పగించి చేతులెత్తేసింది. భారత్‌కూ స్వానుభవమే మరి. రెండు యుద్ధాల్లో చావు దెబ్బ కొట్టినా, సర్జికల్ స్ట్రైక్స్‌తో విరుచుకుపడినా పాక్ ఉగ్రవాదాన్ని ఆపగలిగామా? 'ఆపరేషన్ సిందూర్' ఆపుతుందన్న గ్యారెంటీ ఉందా? పాకిస్థాన్ ఉగ్రవాదుల లక్ష్యం ఏమంటే%ొ% భారత్‌లోని మత విద్వేషాలకు ఆజ్యం పోస్తూ, దేశ సమైక్యతను దెబ్బతీసి భారత్‌ను బలహీనపరచటం. కశ్మీర్‌లో హిందూ పర్యాటకులను హతమార్చటం ద్వారా భారతీయుల్లో కశ్మీరీల పట్ల విద్వేషాన్ని రగిలించటం. పర్యాటకులను హడలకొట్టి, కశ్మీరీల ఉపాధికి గండికొట్టి, వాళ్లను భారత్‌పై తిరగబడేలా చేయటం. భారత్‌లో డ్రగ్స్‌ను ప్రవహింపజేసి భారత యువతను నిర్వీర్యం చేయటం, తమ ఉగ్ర కార్యకలాపాలకు ఆర్థిక వనరులను సమీకరించటం. అమెరికా–చైనాలతో బంధాన్ని కొనసాగిస్తూ%ొ% భారత ప్రతిదాడుల నుంచి తమను కాపాడుకోవటం పాకిస్థాన్ లక్ష్యం అన్నది చారిత్రక సత్యం. వీటిలో ఏ ఒక్కదాన్ని నిర్లక్ష్యం చేసినా పాక్ ట్రాప్‌లో భారత్ పడ్డట్టే. 'మోదీ తల్చుకుంటే గంటల్లో పీవోకేను ఆక్రమిస్తాడు. రోజుల్లో 'బలూచిస్తాన్'ను వేరు చేస్తాడు. ప్రపంచ పటంలో పాక్‌ను తుడిచేస్తాడు' అంటూ భారతీయ పేపర్లు, ఛానెళ్లు, సోషల్ మీడియా, బీజేపీ కార్యకర్తలు, మోదీ వీరాభిమానులు హోరెత్తిస్తున్న సమయంలో అనూహ్యంగా కాల్పుల విరమణ వార్త వచ్చింది. చేతికి అందివచ్చిన అవకాశాన్ని జారవిడుచుకోవటమేమిటని, అఖిలపక్షాలు, విశ్లేషకులు ప్రధాని మోదీపై విమర్శల వర్షం కురిపిస్తున్నారు. ఉదాహరణకు పహల్గాం హత్యాకాండ గురించి అమెరికా, చైనా, ఐరోపా మీడియాలో 'కేవలం గన్‌మెన్‌లు పర్యాటకులను కాల్చినట్టు' రాశారు. పాకిస్థాన్ పేరును ఎక్కడా ప్రస్తావించలేదు. అమెరికా ఉపాధ్యక్షుడు భారత్‌లో పర్యటిస్తుండగానే 'పహల్గాం దాడికి మేమే కారకులం' అంటూ టీఆర్ఎఫ్ ప్రకటించింది. అయినా సరే 'ఐరాస తీర్మానం' నుంచి ఆ పేరు తొలగింపజేసుకోగలిగింది పాకిస్థాన్. భారత్ అడ్డుపడినా ఐఎంఎఫ్ నుంచి రుణాన్ని మంజూరు చేయించుకోగలిగింది. ఎవరి కాళ్లు పట్టుకుంటేనేమీ బేషరతుగా భారత్‌ను కాల్పుల విరమణకు ఒప్పించి, మృత్యుముఖం నుంచి బయటపడింది కదా పాకిస్థాన్. ఉగ్రవాదుల సృష్టికర్త అయిన పాకిస్థాన్‌కు ఎవరు సాయపడుతారులే అని అనుకుంటున్నవాళ్లు గ్రహించాల్సిన వాస్తవమేమంటే.. తనకు చేతికర్ర వంటి గూండా, పరమ దుర్మార్గుడైనా పరోక్షంగా అతన్ని పోషిస్తూనే ఉంటాడు క్రిమినల్ రాజకీయ నేత. పాకిస్థాన్ కూడా ఎంతరోగ్ కంట్రీ అయినా, తమ చేతి రిమోట్‌లా ఉన్నంతకాలం అమెరికా, చైనాలు పరోక్షంగా పాకిస్థాన్‌ను కాపాడుతూనే ఉంటాయి. భారతదేశ పాలకులెప్పటికీ విస్మరించరాని వాస్తవం ఇది. అమెరికా రోహింగ్యా శరణార్థులకు సాయం పేరిట బంగ్లాదేశ్ నుంచి మయన్మార్‌లోని 'రఖైన్ స్టేట్' దాకా సైనిక కారిడార్ నిర్మిస్తున్నది. మయన్మార్ వద్ద సైనిక స్థావరం ఏర్పాటే అమెరికా తదుపరి లక్ష్యం. అమెరికాను ధిక్కరిస్తే, బంగ్లా, పాకిస్థాన్ రెండింటినీ ఏకకాలంలో భారత్‌పై దాడికి దింపగలనన్నది ట్రంప్ ధీమా. అంతేకాదు, పాకిస్థాన్‌తో చేతులు కలిపిన టర్కీ, అజర్ బైజాన్‌లకు ఆర్థిక, ఆయుధ సాయం అందిస్తున్నది అమెరికా, చైనాలే సుమా. ఇంకో ఇబ్బందికర విషయమేమంటే.. తనతో పొత్తు పెట్టుకునే ఏ దేశానికైనా అమెరికా 'నా నోట్లో నీ వేలు పెట్టనిస్తా–నీ కంట్లో నా వేలు పెట్టనివ్వు' అనే షరతు విధిస్తుంది. ఈ ప్రమాదాన్ని గుర్తించే వాజపేయితో సహా భారత ప్రధానులంతా అమెరికాతో అంటీముట్టనట్టు వ్యవహరించారు. కానీ, మోదీ మాత్రం ఎరక్కపోయి ట్రంప్ కౌగిట్లో ఇరుక్కున్నారు. అందుకే ప్రస్తుతం కక్కా మింగలేని స్థితిలో ఉన్నారు. కాల్పుల కొనసాగింపు కన్నా, అంతర్జాతీయ దౌత్యం కోసం పార్లమెంటరీ బృందాలను పంపటమే మంచిదనిపిస్తున్నది. ప్రస్తుతం పీవోకేలో మెజారిటీ ప్రజలు పాకిస్థాన్ పట్ల తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. భారత్‌తో కలిస్తే బాగుపడుతామన్న భావన వాళ్లలో మొలకెత్తిందన్న వార్తలు వైరలవుతున్నాయి. ఇలాంటప్పుడే కశ్మీర్‌కు రాష్ట్ర హోదాను ఇచ్చి, పర్యాటక రంగాభివృద్ధితో పాటు అదనపు ఉపాధి మార్గాలను సృష్టించాలి. కశ్మీరీలకు మరింత మెరుగైన జీవనాన్ని అందించగలిగితే వాళ్లను చూశాక పీవోకే ప్రజల్లో భారత్ పట్ల మరింత సానుకూలత పెల్లుబుకుతుంది. భారత్‌లో పీవోకే విలీనానికి మార్గం సుగమమవుతుంది. భారతదేశం స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్న బలూచిస్థాన్ ఉద్యమకారులకు పరోక్షంగానైనా, సహాయ సహకారాలను అందించాలి. అంతర్జాతీయంగానూ బలూచిస్థాన్ స్వాతంత్ర్యానికి మద్దతు కూడగట్టే బాధ్యతనూ భుజానికెత్తుకోవాలి. బంగ్లాదేశ్‌లో ప్రజాస్వామ్య పునరుద్ధరణ కోసం పరోక్షంగానైనా మోదీ ప్రభుత్వం శక్తియుక్తులన్నింటినీ వియోగించాలి. పాకిస్థాన్‌తో విభేదిస్తున్నప్పటికీ అది మరో ఉగ్రవాద దేశం గనుక, అఫ్ఘాన్‌తో ఆచితూచి అడుగులువేస్తూ సత్సంబంధాలను కొనసాగించాలి. 'అపర హిట్లర్, పాలస్తీనా కబ్జాదారు' అన్న అపకీర్తిని మోస్తున్న 'నెతన్యాహూ'– ఇజ్రాయెల్‌తో స్నేహమంటే భారత్‌ను ప్రపంచ ఇస్లామిక్ దేశాలన్నింటి విద్వేషానికి గురిచేసినట్టే. తస్మాత్ జాగ్రత్త.

# నాలుగో ఆర్థిక వ్యవస్థగా నవోదయం!



ప్రపంచ ఆర్థిక చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ ఒక మైలురాయిని మనం దాటాం. మే 2025 నాటికే, మనదేశం జపాన్‌ను అధిగమించి, ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది! ఇది కేవలం ఒక అంకె కాదు, మన దేశ ప్రగతికి, మన ప్రజల నిరంతర కృషికి, మోదీ ప్రభుత్వ పటిష్టమైన విధానాలకు లభించిన అరుదైన గౌరవం. నీతి ఆయోగ్ సీఈఓ బి.వి.ఆర్. సుబ్రహ్మణ్యం స్వయంగా అంతర్జాతీయ ద్రవ్య నిధి డేటాను ఉటంకిస్తూ ఈ శుభవార్తను తెలియజేశారు. ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక వ్యవస్థల జాబితాను చూస్తే, అమెరికా సంయుక్త రాష్ట్రాలు, చైనా, జర్మనీ తర్వాత మన భారతదేశం నాలుగో స్థానంలో నిలబడటం నిజంగా గర్వకారణం. గతంలో ఐదో స్థానంలో ఉన్న మనం, సుమారు %వి%4.19 లక్షల కోట్ల డాలర్లు (సుమారుగా ?35,600 కోట్ల రూపాయలు) నుంచి 4.39 లక్షల కోట్ల డాలర్ల స్థూల జాతీయోత్పత్తి తో జపాన్‌ను వెనక్కి నెట్టగలిగాం. ఈ పరిణామం మన దేశం ఎంత వేగంగా పురోగమిస్తోందో, ప్రపంచ ఆర్థిక శక్తిగా ఎంత బలంగా ఎదుగుతోందో స్పష్టం చేస్తోంది.

**ఈ విజయం వెనుక ఉన్న ప్రస్థానం: మలుపులు, మార్పులు:**

స్వాతంత్ర్యం వచ్చినప్పుడు, మన భారతదేశం వ్యవసాయ ఆధారిత, తక్కువ ఆదాయ ఆర్థిక వ్యవస్థగా ఉండేది. ప్రణాళికాబద్ధమైన ఆర్థిక విధానాలు, ప్రభుత్వ రంగ సంస్థల ప్రాబల్యం, 'లైసెన్స్ రాజ్' వంటివి తొలి దశాబ్దాల్లో వృద్ధిని కొంత పరిమితం చేశాయి. అయితే, ముఖ్యంగా గత దశాబ్దంలో మనం స్థిరంగా అధిక వృద్ధి రేట్లను నమోదు చేస్తూ వచ్చాం. ఈ అద్భుతమైన ఆర్థిక వృద్ధికి అనేక అంశాలు దోహదపడ్డాయి. వాటిని కాస్త లోతుగా పరిశీలిద్దాం.

సేవల రంగం: ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక

మన దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచింది సేవల రంగం. సమాచార సాంకేతికత , ఐటీ ఆధారిత సేవలు, ఆర్థిక సేవలు, టెలికమ్యూనికేషన్స్ వంటివి అద్భుతమైన వృద్ధిని నమోదు చేశాయి. ప్రపంచ వ్యాప్తంగా మన ఐటీ నిపుణులు తమ సత్తా చాటుతున్నారు. అంతేకాదు, యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ వంటి ఆవిష్కరణలతో డిజిటల్ చెల్లింపులలో మనం ప్రపంచ నాయకులుగా మారాం. ఫిన్‌టెక్ స్టార్టప్‌లు, సరసమైన డేటా ధరలు, విస్తృతమైన మొబైల్ నెట్‌వర్క్ ఇవన్నీ డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు బలమైన పునాదిని వేశాయి. పర్యాటకం, ఆరోగ్య సంరక్షణ, విద్య వంటి ఇతర సేవలు కూడా గణనీయంగా పుంజుకుంటున్నాయి.



తయారీ, వ్యవసాయ రంగాలు – నూతన ఉత్తేజం:

కేవలం సేవల రంగానికే పరిమితం కాకుండా, "మేక్ ఇన్ ఇండియా", "ఆత్మనిర్భర్ భారత్" వంటి కార్యక్రమాలు దేశీయ తయారీని ప్రోత్సహిస్తున్నాయి. ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక పథకాలు మొబైల్ ఫోన్లు, ఫార్మాస్యూటికల్స్, ఆటోమొబైల్స్, ఎలక్ట్రానిక్స్ వంటి కీలక రంగాలలో దేశీయ ఉత్పత్తిని గణనీయంగా పెంచాయి. ఇది దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడమే కాకుండా, భారతదేశాన్ని ప్రపంచ సరఫరా గొలుసులో ఒక ముఖ్యమైన భాగంగా మార్చుతోంది. ఇప్పటికీ మన జనాభాలో అధిక భాగం వ్యవసాయంపైనే ఆధారపడి ఉంది. దేశ ఆహార భద్రతకు ఈ రంగం కీలకం. సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, మెరుగైన నీటిపారుదల, పంటల వైవిధ్యీకరణ ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ వృద్ధికి కూడా అపారమైన అవకాశాలున్నాయి.

**జనాభా ప్రయోజనం, పెట్టుబడుల ఆకర్షణ:**

140 కోట్లకు పైగా జనాభా, పెరుగుతున్న పట్టణీకరణ, అధికమవుతున్న ఆదాయాలతో, భారతదేశం ఒక పెద్ద వినియోగ మార్కెట్‌గా ఆవిర్భవించింది. మన దేశ జనాభాలో ఎక్కువ భాగం యువతే కావడంతో, వారి ఆకాంక్షలు, వినియోగపు అలవాట్లు ఆర్థిక వృద్ధిని నడిపిస్తున్నాయి. ఇది మన దేశానికి లభించిన జనాభా ప్రయోజనం. స్థిరమైన ఆర్థిక వాతావరణం, ప్రభుత్వ సంస్కరణలు, ఇంత పెద్ద మార్కెట్ కారణంగా భారతదేశం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను నిరంతరం ఆకర్షిస్తోంది.

మౌలిక సదుపాయాలు, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్:

రహదారులు, రైల్వేలు, పోర్టులు, విమానాశ్రయాలు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న భారీ వ్యయం ప్రైవేటు పెట్టుబడులకు కూడా అనుకూల వాతావరణం కల్పిస్తోంది. ఆధార్, డిజీలాకర్ వంటి డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (ఇండియా స్టాక్) ఆర్థిక కార్యకలాపాలను సులభతరం చేసింది, పారదర్శకతను పెంచింది, ఆర్థిక చేరికను ప్రోత్సహించింది. గ్రామీణ ప్రాంతాలకు కూడా ఇంటర్నెట్ సౌకర్యం విస్తరిస్తుండటంతో డిజిటల్ సేవలకు డిమాండ్ పెరుగుతోంది.

విధాన సంస్కరణలు, రాజకీయ స్థిరత్వం:

వస్తు సేవల పన్ను పరోక్ష పన్నుల వ్యవస్థను ఏకీకృతం చేసి, "ఒకే దేశం, ఒకే మార్కెట్" లక్ష్యానికి దోహదపడింది. దివాలా స్మృతి వంటి సంస్కరణలు రుణ సంస్కృతిని మెరుగుపరిచాయి. "ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్"లో మనం సాధించిన పురోగతి వ్యాపార ప్రక్రియలను సులభతరం చేసింది. గత కొన్నేళ్లుగా కొనసాగుతున్న రాజకీయ స్థిరత్వం కూడా ఆర్థిక ప్రణాళికలు, సంస్కరణల అమలుకు ఎంతో తోడ్పడింది. ఈ అన్ని అంశాల సమ్మేళనమే మన భారతదేశాన్ని ప్రపంచ ఆర్థిక యవనికపై ఈ స్థాయిలో నిలబెట్టింది.

**భవిష్యత్ లక్ష్యం – జర్మనీని అధిగమించి, మూడో స్థానం వైపు:**

మన ప్రగతి ఇక్కడితో ఆగిపోదు! భారతదేశం రాబోయే 2.5 నుండి 3 సంవత్సరాలలో జర్మనీని అధిగమించి ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఐఎంఎఫ్ అంచనాల ప్రకారం, భారతదేశం రాబోయే సంవత్సరాల్లో కూడా ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా కొనసాగుతుందని భావిస్తున్నారు. 2025లో 6.2%, 2026లో 6.3% వృద్ధి రేటును నమోదు చేయవచ్చని అంచనాలున్నాయి. జపాన్ ఆర్థిక వ్యవస్థ దశాబ్దాలుగా స్తబ్దుగా ఉండటం, వృద్ధాప్య జనాభా వంటి కారణాల వల్ల మనం దాన్ని అధిగమించగలిగాం. జర్మనీ ప్రధానంగా తయారీ, ఎగుమతులపై ఆధారపడిన ఆర్థిక వ్యవస్థ. మన దేశీయ మార్కెట్ బలం, సేవల రంగం వృద్ధి, తయారీ రంగాన్ని బలోపేతం చేసుకోవడం ద్వారా మనం ఈ లక్ష్యాన్ని సాధించగలం. మూడో ర్యాంకు సాధించడానికి తీసుకోవాల్సిన చర్యలు నిస్సందేహంగా, ఈ ప్రగతి ప్రస్థానంలో భారతదేశం కొన్ని సవాళ్లను కూడా ఎదుర్కోవాల్సి ఉంది. వీటిని అధిగమించడం ద్వారానే మూడో ర్యాంకును సుస్థిరం చేసుకోగలం. ఆదాయ అసమానతలు, పేదరికం ఇప్పటికీ ముఖ్యమైన సమస్యలుగా ఉన్నాయి. ఆర్థిక వృద్ధి ఫలాలు సమాజంలోని అన్ని వర్గాలకు సమానంగా చేరడం ముఖ్యం. ముఖ్యంగా యువతలో నిరుద్యోగిత ఒక సవాలుగా మిగిలింది. పెరుగుతున్న శ్రామిక శక్తికి తగినన్ని నాణ్యమైన ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉంది. వ్యవసాయ రంగం ఇప్పటికీ తక్కువ ఉత్పాదకత, వాతావరణ మార్పుల ప్రభావం వంటి సమస్యలతో సతమతమవుతోంది. దీన్ని మరింత బలోపేతం చేయాలి. అభివృద్ధి జరుగుతున్నప్పటికీ, పెరుగుతున్న అవసరాలకు తగినట్లుగా మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపరచాల్సి ఉంది. ద్రవ్యోల్బణాన్ని అదుపులో ఉంచుతూ, ద్రవ్యలోటును తగ్గించుకోవడం ఆర్థిక స్థిరత్వానికి కీలకం. అంతేకాకుండా, అధిక జీడీపీ వృద్ధి ఉన్నప్పటికీ, మానవ అభివృద్ధి సూచిక లో భారతదేశం ర్యాంకు మెరుగుపడాల్సిన అవసరం ఉంది. విద్య, ఆరోగ్యం, జీవన ప్రమాణాలలో అసమానతలు కొనసాగుతున్నాయి. సమ్మిళిత వృద్ధి సాధించాలంటే ఈ సూచికలను మెరుగుపరచడం అత్యవసరం. ఆర్థిక వృద్ధి పర్యావరణానికి హాని కలిగించకుండా చూసుకోవడం, పునరుత్పాదక ఇంధన వనరుల వైపు మళ్లడం, వాతావరణ మార్పుల ప్రభావాలను తగ్గించడం వంటి పర్యావరణ పరిరక్షణ అంశాలు కూడా చాలా ముఖ్యం.

**వికసిత భారత్ లక్ష్యం వైపు ప్రయాణం:**

ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారతదేశం అవతరించడం నిస్సందేహంగా ఒక చారిత్రాత్మక ఘట్టం. ఇది దేశం అపారమైన సామర్థ్యానికి, మన ప్రజల అకుంఠిత కృషికి, ప్రభుత్వ విధానాల సానుకూల ప్రభావానికి నిదర్శనం. ఆర్థికంగా బలపడటం ద్వారా, జి20, క్వాడ్, బ్రిక్స్ వంటి అంతర్జాతీయ వేదికలపై మన వాణి మరియు పలుకుబడి పెరుగుతోంది. "విశ్వగురు" పాత్ర పోషించే దిశగా మనం అడుగులు వేస్తున్నాం.

స్వాతంత్ర్యం వచ్చి 100 సంవత్సరాలు పూర్తయ్యే 2047 నాటికి "వికసిత భారత్" (అభివృద్ధి చెందిన దేశం) గా మారాలనేది మన లక్ష్యం. ఈ ప్రగతిని సమ్మిళితంగా, సుస్థిరంగా మార్చడం, ఎదురవుతున్న సవాళ్లను సమర్థవంతంగా పరిష్కరించడం ద్వారా మాత్రమే భారతదేశం తన పూర్తి సామర్థ్యాన్ని ఆవిష్కరించి, ప్రపంచ యవనికపై ఒక అగ్రగామి శక్తిగా నిలదొక్కుకోగలదు. మనం ఈ సవాళ్లను అధిగమించి, మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించగలమని ఆశిద్దాం. ఇది మనందరి కల, మనందరి కృషి.

**జనక మోహన రావు దుంగ**
**8247045230**

# బట్టీ చదువులు భవిష్యత్తుకు చేటు



బట్టీ చదువులు వద్దు– ఆత్మస్థైర్యాన్ని నింపే చదువులు ముద్దు!

ఈ రోజుల్లో చదువు అనేది పిల్లల జీవితాల్లో ఓ భయంగా, ఓ భారం గా, ఓ పోటీగా మారిపోయింది. "పాస్ అవ్వాలి, ర్యాంక్ రావాలి, ఉద్యోగం రావాలి, అప్పుడే జీవితం సెటిల్" అనే ఒకే విధమైన లక్ష్యంతో నడుస్తున్న విద్యా వ్యవస్థ, నిజమైన విజ్ఞానాన్ని కాకుండా మార్కులను మాత్రమే అంగీకరించే విధంగా రూపాంతరం చెందుతోంది.. చిన్నచిన్న పిల్లలకే మోయలేని బ్యాగుల బరువులు చిన్న తనంలోనే నడుము వంగిపోయి అవస్థలు పడడం, చదువుల ఒత్తిడితో చిన్నతనంలోనే కంటి చూపు మందగించడం నేటి పిల్లలకు శాపంలా మారింది ఈ దృష్టికోణం యువతను చదువు పట్ల అసహనంతో నింపుతుంది. చదువు అనేది జీవన నైపుణ్యాన్ని కల్పించాలి కానీ ఒత్తిడిని పెంచకూడదు. కానీ ఈ రోజు పరిస్థితి చూస్తే, చదువు విద్యార్థులకు భారం అయింది అది భవిష్యత్తును నిర్మించక, నిస్సారంగా మారుస్తోంది. ఒక విద్యార్థి పరీక్షలలో మొదటి శ్రేణిలో ఉత్తీర్ణత సాధిస్తాడు కానీ అతనికి జీవితంలో ఎదురయ్యే చిన్న సమస్యలను కూడా ఎదుర్కొనే దైర్యం ఉండదు అలా చాలా మంది విద్యార్థులు నేటి సమాజంలో చదువులో రాణిస్తున్నారు కానీ జీవితంలో విఫలమవుతున్నారు, ఇది మన విద్యావిధానానికి పెను సవాలుగా మారింది

**బట్టీ చదువు అంటే ఏమిటి?**

బట్టీ చదువు అనేది అవగాహన లేకుండా పాఠ్యాంశాలను యాంత్రికంగా గుర్తుపెట్టుకోవడం. ఇది చిన్నపాటి మెమరీ గేమ్ మాత్రమే. దాన్ని పరీక్షలో వాంతి చేసి బయటపెడతారు. తరువాత మిగలేది? శూన్యం! ఈ పద్ధతిలో చదివిన విద్యార్థులు జీవితంలోని అసలైన ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేరు. పరిచయ సమస్యలు, ఆచరణలో ఎదురయ్యే సవాళ్ళను తట్టుకోలేరు. దీని వలన వారు మరింత అస్థిరతకు లోనవుతారు.



**బట్టీ చదువు దుష్పరిణామాలు**

**ఆత్మవిశ్వాస లోపం:**

చదివినది అర్థం కాకపోవడం వల్ల నిర్ధారణ లేకుండా ఒక నిర్ణయానికి రావడం , ఆత్మవిశ్వాసంతో నిర్ణయాలు తీసుకోలేకపోవడం

సొంత తెలివి ఉపయోగించలేరులి :

ప్రశ్నల వెనుక ఉన్న భావాన్ని పట్టుకోలేరు, స్వతంత్రంగా ఆలోచించలేరు.

**సృజనాత్మకత లోపించడం:**

కొత్తగా ఆలోచించగల శక్తి లేకుండా తయారవుతారు సమస్యలపై స్వయం నిర్ణయం తీసుకునే ధైర్యం లేకుండా మారతారు. మానసిక ఒత్తిడి: మార్కుల భయం, తల్లిదండ్రుల అంచనాలు, సమాజపు వత్తిడితో మానసిక స్థైర్యం కోల్పోతున్నారు.

**అయితే చదువుకి అసలైన అర్థం ఏమిటి?**

విద్య అంటే...మంచి వ్యక్తిగా తయారవడం ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవడంజీవిత సమస్యలకు పరిష్కారం చూపగలగడంవిద్య అంటే "జ్ఞానం ,ఆచరణ , ఆత్మస్థైర్యం". ఇది ఏదో పుస్తక జ్ఞానంతో పరిమితం కాక, జీవితాన్ని అర్థం చేసుకునే దిశలో ఉండాలి.

నిజమైన విద్య ఎలా ఉండాలి?

లిఅభిరుచి ఆధారంగా కోర్సులు

ప్రతి విద్యార్థికి ఒక ప్రత్యేకమైన ప్రతిభ ఉంటుంది. అందరినీ ఒకే తాటిపై కట్టే ప్రయత్నం కాకుండా, ప్రతి ఒక్కరి ఆసక్తిని గుర్తించి, దాన్ని అభివృద్ధి చేసేలా విద్యావిధానం ఉండాలి.

**జీవిత విద్య :**

పిల్లలకు పరీక్షల్లో ఉత్తీర్ణతకన్నా ముందుగా, జీవనంలో ఎలా నడవాలో నేర్పించాలి. ఆత్మస్థైర్యం, కమ్యూనికేషన్, నిర్ణయాలు తీసుకునే శక్తి వంటి జీవన నైపుణ్యాలు ప్రధాన పాత్ర పోషించాలి.

**ప్రయోగాత్మక విద్య :**

పుస్తకాల నుంచి కన్నా, అనుభవ పూర్వకంగా క్షేత్ర స్థాయిలో స్వయంగా నేర్చుకునే పాఠాలే విద్యార్థులలో గొప్ప ఆత్మవిశ్వాసాన్ని కలిగిస్తాయి , దీర్ఘకాలికంగా గుర్తుండే అవకాశం వుంది, జీవితంలో సమస్యల సాధనకు కూడా ప్రయోగాత్మక విద్య ఎంతో సహాయ పడుతుంది

**విలువలతో కూడిన విద్య:**

విద్యార్థులలో నైతికత, మానవత, సానుభూతి వంటి విలువలు పాఠ్యాంశాలతో పాటు మిళితమై ఉండాలి. మార్కుల కన్నా మానవతా విలువలు వారిని మంచి పౌరులుగా తీర్చిదిద్దుతాయి.

**తల్లిదండ్రులు తెలుసుకోవాల్సింది:**

మార్కులు జీవితాన్ని నిర్వచించవు. పిల్లలు మంచి మార్కులు,ర్యాంక్ సాధించకపోయిన వారిని నిందించకండి. వారి లోపాలను గుర్తించి, మానసికంగా వారిలో ధైర్యాన్ని. విశ్వాసాన్ని నింపాలి అదే తల్లిదండ్రులు వారి పిల్లలను నిజమైన విజేతలగా తీర్చిదిద్దడానికి దోహదపడుతుంది

**ఉపాధ్యాయులు ఆలోచించాల్సింది :**

మీరు బోధించేది పాఠ్యాంశం మాత్రమే కాదు, ఓ జీవన దిశ. విద్యార్థుల్లో ఆలోచన, ప్రశ్నించే ధైర్యం, విశ్లేషణ, జ్ఞానాన్ని వినియోగించే నైపుణ్యాన్ని పెంపొందించాలి. మార్కులు పొందే విద్యార్థులు కాక, మార్గదర్శకులు తయారు చేయండి.


**విద్యార్థులు గుర్తుంచుకోవాల్సింది :**

మీరు చదివేది పుస్తకం కాదు – ఒక జీవితాన్ని నిర్మించే సాధన. మార్కులు మీ విజయాన్ని నిర్వచించవు. మీరు ఎంతగా సమస్యలను అర్థం చేసుకుని, వాటిని ఎదుర్కొనే ధైర్యాన్ని పెంచుకుంటారో, అదే మీ నిజమైన విజయానికి మూలం. ఈ మార్పు:కుటుంబం నుంచిపాఠశాల నుంచివిద్యావిధానం నుంచి మాత్రమే కాక ప్రధానంగా అందరి మనసుల నుంచి రావాలి. పిల్లలకు భయాన్ని కాదు, లక్ష్యం వైపు నడిపించే ధైర్యాన్ని కలిగించే చదువు అవసరం.

**జి. అజయ్ కుమార్**
**వ్యక్తిత్వ వికాస నిపుణులు**

## భక్తి

## నిశ్చితి అనిశ్చితి



శాశ్వతమైన నిశ్చయత అనేది సొంత జీవన అనుభవాల నుంచి వస్తుంది. ఇది డ్రైవింగ్ లేదా సైక్లింగ్ లాంటిది. అది ప్రతి ఒక్కరికీ వారి వారి సొంత అనుభవం. ఈ అనుభవాలను పుస్తకాలనుంచో లేదా ఇతరుల నుంచో అరువు తెచ్చుకోలేం. కాబట్టి దాన్ని మనం కష్టపడే సంపాదించుకోవాలి.

జీవితంలో మనకు ఎదురైన రకరకాల సందర్భాల్లో భావోద్వేగాలకు గురి అవుతూ ఉంటాం. అప్పుడు మనలో అనిశ్చితి నెలకొంటుంది. భావోద్వేగానికి లోనై... సరైన సాక్ష్యాధారాలు లేకుండా నిర్ణయాలు తీసుకోవడం, నిర్ధారణలకు రావడం, అంచనాలు వేయడం లాంటివి వదిలేయాలని శ్రీకృష్ణుడు సూచించాడు. యుద్ధంలో తన బంధువులను చంపడం వల్ల ఎలాంటి మంచి జరగదనే భావనతో అర్జునుడు యుద్ధాన్ని తప్పించుకోవాలని నిర్ణయించుకున్నాడు. ఆ తరువాత... తన నిర్ణయాన్ని సమర్థించుకోవడం కోసం 'ఏది సముచితం, ఏది కాదు?' అనే చర్చను ముందుకు తెచ్చాడు. "అన్నిటికన్నా వివేకమే ఉన్నతమైనదిగా భావిస్తే నన్ను ఈ భయంకరమైన యుద్ధంలోకి ఎందుకు దించావు? ప్రసంగాలతో నాకు కలవరం కలిగించవద్దు. నా క్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని... అన్నిటికన్నా ఏది మంచిదో నాకు నిశ్చయంగా చెప్పు" అని శ్రీకృష్ణుణ్ణి అడిగాడు. ఈ ప్రశ్న అవగాహన కోసం, అన్వేషణ కోసం కాకుండా స్వీయ సమర్థనకోసం వేసినట్టు కనిపిస్తుంది.



## కొచ్చి తీరంలో హై అలెర్ట్

**కొచ్చి–నవభూమి:** కొచ్చికి సమీపంలో కంటెయినర్ల నౌక మునిగిపోవడంతో కోస్ట్‌గార్డ్, కేరళ ప్రభుత్వాలు అప్రమత్తమయ్యాయి. మునిగిన కొన్ని కంటెయినర్లలో ప్రమాదకర రసాయనాలు ఉండడంతో కొచ్చి తీరంలో హైఅలెర్ట్ ప్రకటించాయి. ఒడ్డుకు కొట్టుకువచ్చే కంటెయినర్లనుగానీ, చమురుతెట్టునుగానీ తాకకూడదని ప్రజలను హెచ్చరించాయి. ఆఫ్రికా ఖండంలోని లైబెరియా దేశానికి చెందిన ఆ సరకు రవాణా నౌక ఆదివారం ఉదయం 7.50 గంటల సమయంలో అరేబియా సముద్రంలో మునిగిపోయింది. నౌకలోని మొత్తం 24 మంది సిబ్బందిని ఇండియన్ కోస్ట్ గార్డు కాపాడింది. నౌకలోని మొత్తం 24 మంది సిబ్బందిలో 21 మందిని శనివారమే కోస్టు గార్డ్ కాపాడింది. సహాయ చర్యల నిమిత్తం మిగిలిన ముగ్గురు సీనియర్ సిబ్బంది నౌకపైనే ఉండిపోవాల్సి వచ్చింది. నౌక మునిగిపోక తప్పదని స్పష్టం కావడంతో భారత నేవీకి చెందిన ఐఎన్ఎస సుజాత నౌక ఆదివారం వారిని కాపాడింది. 180మీటర్ల పొడవున్న ఆ నౌకలో మొత్తం 640 కంటెయినర్లు ఉన్నాయి. అవన్నీ సముద్రంలో మునిగిపోయినట్టు రక్షణ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. 13 కంటెయినర్లలో ప్రమాదకర రసాయనాలు, 12 కంటెయినర్లలో కాల్షియం కార్బైడ్ ఉన్నట్టు పేర్కొంది.



## ఆరేళ్ల వయసులో కిడ్నాప్..44 ఏళ్ల తర్వాత ఆచూకీ లభ్యం



**న్యూఢిల్లీ–నవభూమి:** ఇది ఒక సినిమా కథ కాదు, నిజంగా జరిగిన యదార్థ సంఘటన. నలభై నాలుగు సంవత్సరాలుగా కన్న కూతురి కోసం కన్నీళ్లు పెట్టుకున్న తల్లికి, ఎట్టకేలకు న్యాయం, ఆనందం రెండూ దక్కబోతున్నాయి. 1975లో అదృశ్యమైన ఒక ఆరేళ్ల బాలిక, సుదీర్ఘ కాలం తర్వాత అమెరికాలో లభ్యం అయింది. ఆమె కిడ్నాప్‌కు గురైందని నిర్ధారణ కావడంతో ఈ కేసు ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఇది ఒక తల్లి నిరీక్షణకు, న్యాయవ్యవస్థపై నమ్మకానికి అద్దం పడుతోంది. %ూశ్రీంశీ =ఝుం% – అల్లుడు.. వియ్యంకుడికి బొత్స దోచి పెట్టారు: జనసేన అది 1975 మే నెల. దక్షిణ కొరియాలో తన స్నేహితులతో ఆడుకోవడానికి బయటికెళ్లిన ఆరేళ్ల చిన్నారి హాన్ టేషన్స్ తిరిగి ఇంటికి రాలేదు. ఆ రోజు నుంచి ఆమె తల్లి హాన్ టేషన్స్ తన కూతురి ఆచూకీ కోసం అలుపెరగని పోరాటం చేస్తూనే ఉంది. ప్రతి క్షణం కూతురు తిరిగి వస్తుందని ఆశగా ఎదురుచూసింది. అనేక ప్రయత్నాలు, విజ్ఞప్తులు, వెతుకులాటలు.. అయినా ఫలితం లేకుండా పోయింది. కాలం గడిచిపోయింది, ఏళ్లకు ఏళ్లు గడిచిపోయాయి. అయినా తల్లి ఆశ వదులుకోలేదు. 2019లో ఒక వాలంటీర్ ఆర్గనైజేషన్ సహాయంతో ఆమె డీఎన్ఏ పరీక్షలు చేయించుకుంది. ఈ పరీక్షల ఫలితాలు హాన్ టేషన్స్ జీవితంలో ఒక కొత్త ఆశను చిగురింపజేశాయి. ఆమె కూతురి ఆచూకీ దొరికింది. తమిళనాడు ప్రజలు బీజేపీని కోరుతున్నారు: పవన్ పోలీసుల దర్యాప్తులో షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయి. చిన్నారిని కిడ్నాపర్లు అమెరికాకు చెందిన ఒక దంపతులకు దత్తత ఇచ్చినట్లు తేలింది. అప్పటినుంచి ఆ బాలిక లారీ బెండర్ అనే పేరుతో అమెరికాలో జీవిస్తోంది. తన కూతురు లభ్యం కావడంతో హాన్ టేషన్స్ ఆనందానికి అవధులు లేవు. ఇన్నేళ్ల నిరీక్షణ తర్వాత కూతురు దొరికినప్పటికీ, ఆమెను తిరిగి తన చెంతకు చేర్చుకోవడం అంత సులువు కాలేదు. తన కూతురిని తిరిగి పొందడం కోసం తల్లి హాన్ టేషన్స్ అమెరికా కోర్టును ఆశ్రయించింది. ఈ కేసు విచారణ వచ్చే నెలా (జూన్ 2025)లో జరగనుంది. ఈ కేసులో న్యాయస్థానం ఇచ్చే తీర్పు కోసం అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇది కేవలం ఒక కిడ్నాప్ కేసు మాత్రమే కాదు..ఒక తల్లి పడిన వేదన, ఆశ, చివరికి న్యాయం కోసం చేస్తున్న పోరాటానికి ప్రతీక.

## జ్యోతి మల్హోత్రాకు 14 రోజుల జ్యుడిషియల్ కస్టడీ

**న్యూఢిల్లీ–నవభూమి:** హిసార్: పాకిస్థాన్‌తో గూఢచర్యం కేసులో



యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా కు హిసార్ కోర్టు 14 రోజుల జ్యుడిషియల్ కస్టడీకి ఆదేశించింది. మల్హోత్రా నుంచి స్వాధీనం చేసుకున్న ఎలక్ట్రానిక్ పరికరాలను పరిశీలించిన ఫోరెన్సిక్ ల్యాబ్ తాజాగా నివేదిక ఇచ్చింది. ఆమెకు పాక్‌తో సంబంధాలున్నాయనడానికి కచ్చితమైన సాక్ష్యాలున్నాయని ఫోరెన్సిక్ పరిశీలనలో తేలినట్టు సమాచారం. దీంతో ఆమెను కోర్టు ముందు హాజరుపరిచారు. జ్యోతి మల్హోత్రా మొబైల్ ఫోన్, ల్యాప్‌టాప్ నుంచి 12టీబీ డిజిటల్ డాటా రికవరీ చేశామని పోలీసు వర్గాలు తెలిపాయి. కనీసం నలుగురు పాకిస్థానీ ఇంటెలిజెన్స్ ఆపరేటివ్స్ (పీఐఓ)తో ఆమె ముఖాముఖి సంభాషణలు జరిపినట్టు ఫోరెన్సిక్ విశ్లేషణ చెబుతోందని, పాకిస్థాన్‌లో పర్యటించనప్పుడల్లా ఆమెకు వీఐపీ ట్రీట్‌మెంట్ ఇచ్చారనడానికి సాక్ష్యాలున్నాయని ఆ వర్గాలు పేర్కొన్నాయి. ఇన్వెస్టిగేటర్ల సమాచారం ప్రకారం, మల్హోత్రాకు ఐఎస్ఐతో నేరుగా సంబంధాలున్నాయి. పాకిస్థాన్ హోం మంత్రి నుంచి స్పెషల్ సెక్యూరిటీ క్లియరెన్స్ లభించేది. పాక్ పర్యటన సందర్భంగా ఆమెకు ఏకే–47 పట్టుకున్న గన్‌మెన్‌లు సెక్యూరిటీగా ఉండేవారని తెలిపే ఒక వీడియో పోస్ట్ కావడం కూడా ఈ వాదనలకు బలం చేకూరుస్తోంది. కాగా, మల్హోత్రాకు విదేశాల నుంచి నిధులు అందేవనే సమాచారంపై ఇంకా ఒక నిర్ధారణకు రావాల్సి ఉందని, ప్రస్తుతం ఈ దశలో పోలీస్ రిమాండ్ కోరలేమని హిసార్ పోలీసులు తెలిపారు. స్వాధీనం చేసుకున్న డిజిజల్ సాక్ష్యాలను లోతుగా అధ్యయనం చేస్తున్నామని చెప్పారు. అయితే సరైన సమయంలో మల్హోత్రాను అరెస్టు చేయడం వల్ల కీలక జాతీయ భద్రతా సంక్షోభం తలెత్తకుండా నివారించగలిగామని అన్నారు.

## ఆపరేషన్ సిందూర్‌పై ముందుగానే పాక్‌కు లీక్.. పెదవి విప్పిన జైశంకర్

**న్యూఢిల్లీ–నవభూమి:** ఆపరేషన్ సిందూర్‌గురించి పాకిస్థాన్‌కు ముందుగానే సమాచారం ఇవ్వడంతో భారత్ పంపిన రాఫెల్ జెట్ల సహా పలు యుద్ధవిమానాలను కూల్చేశారని, వాటి వివరాలు బయటపెట్టాలని కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలపై కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ ఎట్టకేలకు స్పందించారు. సైనిక దాడులపై ముందే తాను సమాచారం ఇచ్చినట్టు కాంగ్రెస్ పార్టీ చేసిన ఆరోపణలను ఆయన తోసిపుచ్చారు. ఇవి నిజాయితీ లోపించిన ఆరోపణలని, వాస్తవాలను వక్రీకరించారని అన్నారు. సోమవారంనాడిక్కడ జరిగిన పార్లమెంటరీ కన్సల్టేటివ్ కమిటీ సమావేశంలో ఎంపీలు లేవనెత్తిన పలు ప్రశ్నలకు జైశంకర్ స్పష్టత ఇచ్చారు. భారతదేశం చేపట్టిన మిలటరీ యాక్షన్ విజయవంతంగా ఉగ్రస్థావరాలను మట్టుబెట్టి పాకిస్థాన్ నైతిక స్థైరాన్ని దెబ్బకొట్టిందని జైశంకర్ అన్నారు. సైనిక ఆపరేషన్ పూర్తయిన తర్వాత మాత్రమే ఆ సమాచారాన్ని పాకిస్థాన్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలటరీ ఆపరేషన్స్ (డీజీఎంఓ)కు భారత డీజీఎంఓ తెలియజేసిందని, విపక్షాలు చెబుతున్నట్టు ఆపరేషన్ ప్రారంభం కావడానికి ముందుమాత్రం కాదని స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ గురించి ముందుగానే పాకిస్థాన్‌కు సమాచారం ఇచ్చినట్టు జైశంకర్ బహిరంగంగానే అంగీకరించారని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఇటీవల వరుస ఆరోపణలు గుప్పించారు. ఇంతటి సున్నితమైన సమాచారాన్ని పంచుకోవడం వల్ల ఇండియాకు చెందిన ఎన్ని విమానాలను కోల్పోయామో చెప్పాలని డిమాండ్ చేశారు. జైశంకర్ మాట్లాడుతున్న ఒక వీడియోను కూడా రాహుల్ షేర్ చేశారు. అయితే, ఈ ఆరోపణలను విదేశాంగ శాఖ ఖండించింది. జైశంకర్ చేసిన వ్యాఖ్యలను వక్రీకరిస్తున్నారని, ఆపరేషన్‌కు ముందే పాక్‌కు సమాచారం ఇచ్చినట్టు జైశంకర్ ఎప్పుడూ చెప్పలేదని పేర్కొంది.

యూఎస్ మధ్యవర్తిత్వంపై..కాగా, ఈ ఆపరేషన్‌లో అమెరికా ప్రమేయం, ఆమెరికా మధ్యవర్తిత్వంపై ఎంపీలు జైశంకర్‌ను ప్రశ్నించగా, ఆపరేషన్ సులభతరం చేయడంలో అమెరికా పాత్ర ఏమీ లేదని ఆయన స్పష్టం చేశారు. యూఎస్‌తో మాట్లాడినప్పుడు డీజీఎంఓ స్థాయిలో మాత్రమే చర్చలు జరగాలని భారత్ చాలా స్పష్టంగా చెప్పిందని తెలిపారు.

# బంగ్లాదేశ్ యువతులతో పెళ్లిళ్లు వద్దు



**న్యూఢిల్లీ–నవభూమి:** బంగ్లాదేశ్‌లోని చైనా రాయబార కార్యాలయం తమ పౌరులకు తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. ఆన్‌లైన్ మ్యాచ్‌మేకింగ్ పట్ల అలర్ట్‌గా ఉండాలని సూచించింది. చైనాలో లింగ అసమతుల్యత, తగ్గుతున్న పెళ్లిళ్ల కారణంగా విదేశీ వధువులకు డిమాండ్ పెరిగిందని.. అయితే దీని కారణంగా బంగ్లాదేశ్ మహిళలను వివాహం పేరుతో అక్రమ రవాణా చేస్తున్నారని తెలిపింది. అక్రమ వివాహాలు చట్టపరంగా తీవ్ర పరిణామాలకు దారితీస్తాయని హెచ్చరించింది. మానవ అక్రమ రవాణా నేరాలకు బంగ్లాదేశ్‌లో జీవిత ఖైదు లేదా మరణశిక్ష వరకు విధిస్తుంది.

అక్రమ సరిహద్దు వివాహ బంధాల పట్ల జాగ్రత్తగా ఉండాలని.. ఆన్‌లైన్‌లో పెళ్లి సంబంధాలు కుదుర్చుకోవడం పట్ల అప్రమత్తంగా ఉండాలని బంగ్లాదేశ్‌లోని చైనా ఎంబసీ తమ దేశ పౌరులకు ఆదివారం సలహా ఇచ్చింది. చట్టానికి వ్యతిరేకంగా విదేశాలకు చెందిన యువతులను కొనుగోలు చేసే ఆలోచనను తిరస్కరించాలని.. బంగ్లాదేశ్‌లో పెళ్లి చేసుకునే ముందు జాగ్రత్తగా ఆలోచించాలని చైనా రాయబార కార్యాలయం కోరింది. చైనాలో వధువుల అక్రమ రవాణాపై తీవ్ర ఆందోళనలు పెరుగుతున్న వేళ.. చైనా ఎంబసీ హెచ్చరించింది. గతంలో చైనాలో వన్ చైల్డ్ విధానం, మగ పిల్లలకు ప్రాధాన్యం ఇవ్వడం కారణంగా.. ప్రస్తుతం చైనా లింగ అసమతుల్యతను ఎదుర్కొంటోంది. సుమారు 3 కోట్ల మంది చైనా పురుషులకు వధువులు దొరకడం లేదు. ఇలాంటి వారిని లెఫ్ట్ ఓవర్ మెన్ అని పిలుస్తారు. చైనాలో తగ్గుతున్న పెళ్లిళ్ల కారణంగా విదేశీ వధువులకు డిమాండ్ పెరిగింది. ది డైలీ స్టార్ అనే న్యూస్ పేపర్ ఇటీవల వెల్లడించిన వివరాల ప్రకారం.. పెళ్లి పేరుతో బంగ్లాదేశ్ మహిళలను చైనాలో విక్రయిస్తున్న కేసులు పెరుగుతున్నాయని పేర్కొంది. క్రిమినల్ గ్యాంగ్‌లు ఈ బంగ్లాదేశ్ మహిళల అక్రమ రవాణా నిర్వహిస్తున్నాయి. ఈ పెళ్లిళ్లలో చాలా వరకు అక్రమంగా, దోపిడీ మార్గాల ద్వారా ఏర్పాటు చేస్తున్నారని పేర్కొంది. ఇలాంటి పెళ్లిళ్లు తీవ్రమైన చట్టపరమైన పరిణామాలకు దారితీస్తాయని చైనా రాయబార కార్యాలయం వెల్లడించింది. చైనా చట్టం ప్రకారం.. సరిహద్దులు దాటి పెళ్లిళ్లు చేసుకునే సేవలను మరింత సులభం చేసే పెళ్లిళ్ల ఏజెన్సీలపై నిషేధించారు. లాభం కోసం, మోసం ద్వారా ఇలాంటి సరిహద్దు ఆవల పెళ్లిళ్లు వంటి కార్యకలాపాల్లో పాల్గొనడాన్ని కూడా నిషేధించింది. లైంగిక సంబంధాలు, పెళ్లి స్కామ్‌ల బారిన పడిన బాధితులు వెంటనే చైనా అధికారులకు ఫిర్యాదు చేయాలని చైనా ఎంబసీ హితవు పలికింది. బంగ్లాదేశ్‌లో ఇలాంటి అక్రమ పెళ్లిళ్లలో పాల్గొన్న వారు మానవ అక్రమ రవాణా కింద అరెస్ట్ చేసే అవకాశాలు ఉంటాయని కూడా హెచ్చరించింది. బంగ్లాదేశ్ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ చట్టం, పీనల్ కోడ్ ప్రకారం.. మానవ అక్రమ రవాణా చేసేవారికి కనీసం 7 ఏళ్ల జైలు శిక్ష విధిస్తారు. అంతేకాకుండా కొన్ని కేసుల్లో జీవిత ఖైదు, మరణశిక్ష కూడా వేస్తారు. అక్రమ రవాణాను ప్రేరేపించే.. వారికి 3 నుంచి 7 ఏళ్ల జైలు శిక్ష, 20,000 బంగ్లాదేశ్ టాకాలు అంటే మన భారత కరెన్సీలో రూ.15 వేలకు పైనే జరిమానా విధిస్తారు. ఇక ఇలాంటి నెట్‌వర్క్‌లు బంగ్లాదేశ్ మహిళలను భారత్‌లోకి కూడా అక్రమ రవాణా చేశాయి. 2021లో ఢాకా పోలీసులు టిక్ టాక్‌ను ఉపయోగించి మహిళలను సెక్స్ వ్యాపారంలోకి దించిన 11 మంది నిందితులను అరెస్ట్ చేశారు.

# డెవలపర్‌ను బ్లాక్‌మెయిల్ చేసిన ఏఐ!



**న్యూఢిల్లీ–నవభూమి:** 'నీ గుట్టు బయటపెడతాను.. నువ్వు చేస్తున్న పనులేంటో నాకు తెలుసు.. నీ చిట్టా విప్పుతా' అని మనుషులు బెదిరింపులకు దిగడం సాధారణం. కానీ, మనిషిని కృత్రిమ మేధ బెదిరించిందంటే నమ్ముతారా? అవును మీరు చదివేది నిజం!. తనను తయారుచేసిన డెవలపర్‌కు నీ రహస్య సంబంధం బయటపెడ ˇతానని ఏఐ బ్లాక్ మెయిల్ చేసింది. దీంతో అతడు విస్తుపోయాడు. ఆంత్రోపిక్ తయారు చేసిన 'క్లాడ్ ఒపస్ 4' అనే %ూ×% అసిస్టెంట్ ఈ పని చేసింది. ఒక మనిషిలా ఇది మాట్లాడగలదు. ప్రశ్నలకు సమాధానం చెప్పగలదు. కోడింగ్ కూడా చేయగలదు. అయితే, తనను రీప్లేస్ చేస్తే నీ రహస్యాలను బయటపెడతానని బెదిరించింది. ఈ సంఘటన భవిష్యత్తులో ఏఐ మానవులకు ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని హెచ్చరిస్తోంది.

'క్లాడ్ ఒపస్ 4' అనేది ఒక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అసిస్టెంట్. ఇది మనుషుల్లాగే పనిచేస్తుంది. అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇస్తుంది. కావాలంటే ఏదైనా రాస్తుంది. అంతేకాదు, కోడింగ్ కూడా చేస్తుంది. డాక్యుమెంట్లను చదివి వాటి సారాంశాన్ని వివరిస్తుంది. డెవలపర్లు ఈ మోడల్‌ను కొత్తగా విడుదల చేశారు. దీన్ని విడుదల చేసే ముందు డెవలపర్ కొన్ని పరీక్షలు చేశాడు. అప్పుడు %ూ×%కి రాబోయే రోజుల్లో దీని అడ్వాన్స్‌డ్ వెర్షన్‌ను తీసుకురాబోతున్నట్లు చెప్పాడు.

దీంతో క్లాడ్‌కు కోపం వచ్చింది. తనను రీప్లేస్ చేయడానికి ప్రయత్నిస్తే, సదరు డెవలపర్ సీక్రెట్ ఎఫైర్స్ గురించి బయటపెడతానని బెదిరించింది. ఇది విని డెవలపర్ షాక్ అయ్యాడు. అసలు అతడి వ్యక్తిగత విషయం ఎలా తెలిసిందనే ప్రశ్న తలెత్తింది. నిపుణులు దీనిపై తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తూ... ఆ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఆ సమాచారాన్ని సిస్టమ్‌లో స్టోర్ చేసి ఉండొచ్చు. లేదా ఆన్‌లైన్‌లో ఉంచి ఉండొచ్చు అని అన్నారు. ఈ రెండు చోట్ల ఎక్కడో ఒకచోట ఉంచడం వల్ల, %ూ×% దాన్ని చదివి బెదిరించి ఉండొచ్చని భావిస్తున్నారు.

ఒక మనిషిని బ్లాక్ మెయిల్ చేయడం ఇదే మొదటిసారి అని నిపుణులు చెబుతున్నారు. ఇది మనిషిపై ఆధిపత్యం చెలాయించడానికి ప్రారంభం కావచ్చని అంటున్నారు. %ూ×% వల్ల మానవాళికి ముప్పు ఉందని చాలా మంది ప్రముఖులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక, ఇప్పటికే ప్రపంచంలో వైద్య రంగంలో ఏఐ వినియోగం పెరిగింది. సే వైద్యులు, నర్సులు, సిబ్బంది ఏఐ రోబోలే ఉన్నారు. ర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో పనిచేసే హాస్పిటల్‌ను చైనాలో రూపొందించా రు. సుందర్ పిచాయ్ కూడా AI కారణంగా భవిష్యత్తులో జరగబోయే పరిణామాల గురించి ఆలోచిస్తే నిద్ర పట్టడం లేదని అన్నారు. ఏఐ వల్ల ఎంత ప్రమాదం ఉందో ఈ మాటలను బట్టి అర్థం చేసుకోవచ్చు. అందుకే ఈ టెక్నాలజీ విషయంలో అందరూ జాగ్రత్తగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. హద్దులు దాటకుండా నియంత్రణలో ఉంచాలని హెచ్చరిస్తున్నారు. అయినప్పటికీ ఇలాంటి సంఘటనలు జరుగుతుండటంతో ఆందోళన మరింత పెరుగుతోంది. భవిష్యత్తులో ఇంకెలాంటి విషయాలు వినాల్సి వస్తుందో చూడాలి.

# దేశంలో 1000 దాటిన కరోనా కేసులు




**న్యూఢిల్లీ–నవభూమి:** గత ఐదున్నరేళ్ల నుంచి ప్రపంచవ్యాప్తంగా లక్షల మంది ప్రాణాలను బలితీసుకున్న కరోనా మహమ్మారి మరోసారి మళ్లీ ఉధృతమవుతోంది. సింగపూర్, హాంకాంగ్, చైనా వంటి ఆసియా దేశాల్లో కొత్త వేరియంట్లు పుట్టుకొచ్చి.. కేసులు భారీ సంఖ్యలో నమోదవుతున్నాయి. భారత్‌లోనూ కోవిడ్–19 కేసులు గత వారం పది రోజులుగా పెరుగుతుండటంతో ఆందోళన నెలకుంది. అలాగే, దేశంలో ఒమిక్రాన్‌కు చెందిన రెండు కొత్త వేరియంట్లను గుర్తించినట్టు ఇండియన్ కోవిడ్ కన్సార్టియం (ఇన్సాకాగ్) డేటా వెల్లడించింది. వారం రోజుల్లో దేశ రాజధాని ఢిల్లీలో 100కి పైగా కొత్త కోవిడ్ కేసులు నమోదయ్యాయి కేంద్ర కోవిడ్ డ్యాష్‌బోర్డు సమాచారం ప్రకారం దేశవ్యాప్తంగా మొత్తం కేసుల సంఖ్య 1,009గా ఉంది, దేశ రాజధాని ఢిల్లీలో ప్రస్తుతం 104 యాక్టివ్ కేసులు ఉన్నాయి. వీటిలో 99 కేసులు గత వారం రోజుల్లోనే నమోదయ్యాయి. దేశంలో నాలుగు కరోనా మరణాలు చోటుచేసుకున్నాయి.

రాష్ట్రాల వారీగా కేరళ: 430 కేసులతో అగ్రస్థానంలో ఉంది. తర్వాతి మహారాష్ట్ర (209 కేసులు), ఢిల్లీ ( 104 కేసులు), గుజరాత్ (83 కేసులు), కర్ణాటక (47 కేసులు), ఉత్తరప్రదేశ్ (15 కేసుల), పశ్చిమ్ బెంగాల్ (12 కేసులు)లో ఎక్కువ కేసులు ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లోనూ నాలుగు కేసులు నమోదయ్యాయి. అండమాన్ నికోబార్, అరుణాచల్ ప్రదేశ్, అసోం, బిహార్, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కశ్మీర్ రాష్ట్రాల్లో ప్రస్తుతం ఒక్క యాక్టివ్ కేసు కూడా నమోదు కాలేదు. కరోనాతో మహారాష్ట్రలో నలుగురు ప్రాణాలు కోల్పోగా.. కేరళ: ఇద్దరు, కర్ణాటకలో ఒకరు చనిపోయారు. మహారాష్ట్ర థానే ఛత్రపతి శివాజీ మహారాజ్ కల్వా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న 21 ఏళ్ల యువకుడు కోవిడ్–19 పాజిటివ్‌గా నిర్ధారణ అయి.. చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఈ వారం బృహన్ ముంబయి పరిధిలో కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయి మరణించిన నాల్గవ వ్యక్తి ఇతడు. ఈ నలుగురికి కూడా ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నట్లు సీనియర్ వైద్యుడు ఒకరు తెలిపారు. ప్రస్తుతం కరోనా కేసులకు జేఎన్ 1 వేరియంట్ కారణమని భావిస్తున్నారు. ఇది ఒమిక్రాన్ బీఏ.2.86 వేరియంట్ నుంచి వచ్చింది. మొదటిసారిగా 2023 ఆగస్టులో దీన్ని గుర్తించారు. ఇదివరకు వచ్చిన వేరియంట్ల కంటే ఇది వేగంగా వ్యాప్తి చెందుతుంది. ఇక, బెంగళూరులో 84 ఏళ్ల వృద్ధుడు తీవ్రమైన అనారోగ్య సమస్యలతో మరణించాడు. శనివారం నిర్వహించిన పరీక్షల్లో అతడికి కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. నగరంలోని వైట్‌ఫీల్డ్ నివాసి అయిన ఈ వృద్ధుడు మే 17న చనిపోయినట్టు కర్ణాటక ఆరోగ్య శాఖ తెలిపింది. చాలా మందిలో తేలికపాటి లక్షణాలే ఉన్నాయని, ఆ:దోళన చెందాల్సిన అవసరం లేదని వైద్య నిపుణులు, ప్రభుత్వ అధికారులు చెబుతున్నారు. అక్కడక్కడ మాత్రమే కేసులు నమోదవుతున్నాయని.. అవి కూడా చాలా అరుదుగా ఉన్నాయన్నాయని తెలియజేస్తున్నారు.

### జాగ్రత్త.. మీకూ 'చికెన్ నెక్స్'ఉన్నాయి

# ఆ మ్యాప్‌తో బంగ్లాదేశ్‌కు అసోం సీఎం కౌంటర్



**న్యూఢిల్లీ–నవభూమి:** 'చికెన్ నెక్ కారిడార్' విషయంలో తరుచూ బెదిరింపులకు పాల్పడుతోన్న పొరుగు దేశం బంగ్లాదేశ్‌కు అసోం ముఖ్యమంత్రి హిమాంత బిశ్వశర్మ వార్నింగ్ ఇచ్చారు. బంగ్లాదేశ్‌లో కూడా ఇలాంటి రెండు సన్నని భూభాగాలు ఉన్నాయని, అవి భారత్ కంటే మరింత సున్నితమైనవని హెచ్చరించారు. బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధి నేత మొహమ్మద్ యూనూస్ ఇటీవల చికెన్ నెక్ గురించి చేసిన వ్యాఖ్యలకు అసోం సీఎం కౌంటర్ ఇచ్చారు. ఈ మేరకు బంగ్లాదేశ్ మ్యాప్‌ను ఎక్స్ (ట్విట్టర్)లో హిమాంత పోస్ట్ చేశారు. పశ్చిమ్ బెంగాల్‌లోని సిలిగురి వద్ద ఉన్న చికెన్ నెక్.. ఈశాన్య రాష్ట్రాలను భారత దేశంలోని మిగతా ప్రాంతాలతో కలిపే ముఖ్య భూభాగం.

మొదటి చికెన్ నెక్

'బంగ్లాదేశ్‌కు చెందిన మొట్టమొదటి 'చికెన్ నెక్' అనేది ఉత్తర బంగ్లాదేశ్ కారిడార్.. దక్షిణ దినాజ్‌పూర్ నుంచి దక్షిణ పశ్చిమ గారో హిల్స్ వరకు విస్తరించి 80 కిలోమీటర్ల పొడవు ఉంటుంది. ఈ మార్గంలో ఎలాంటి అవాంతరం ఏర్పడినా రంగ్‌పూర్ డివిజన్ మొత్తానికి బంగ్లాదేశ్‌లోని మిగతా ప్రాంతాలతో సంబంధాలు తెగిపోతాయి..'అని ట్వీట్ చేస్తూ మార్గం చూపించే మ్యాప్‌ను కూడా షేర్ చేశారు. చిట్టగాంగ్ కారిడార్ అని పిలిచే మరో సన్నని భూభాగం ఉంది. ఇది దక్షిణ త్రిపుర నుంచి బంగాళాఖాతం వరకు 28 కిలోమీటర్ల పొడవులో ఉంటుంది. 'ఇది భారతదేశంలోని చికెన్ నెక్ కంటే చిన్నదే అయినా, ఇది బంగ్లాదేశ్ ఆర్థిక రాజధాని (చిట్టగాంగ్)ను రాజకీయ రాజధాని (ఢాకా)తో కలిపే ఏకైక మార్గం' అని శర్మ వివరించారు. 'భౌగోళిక వాస్తవాలను మాత్రమే నేను ప్రస్తావిస్తున్నాను. కొంతమంది వీటిని మర్చిపోతుంటారు' అని యూనస్‌కు అసోం ముఖ్యమంత్రి హిమాంత బిశ్వ శర్మ చురకలంటించారు. మార్చి చివరిలో చైనా పర్యటన సమయంలో ముహమ్మద్ యూనూస్. 'భారత ఈశాన్య రాష్ట్రాలు ల్యాండ్‌లాక్డ్ (సముద్రం మార్గం లేని రాష్ట్రాలు) అందుకే బంగ్లాదేశ్ సముద్ర గార్డియన్‌గా వ్యవహరిస్తుంది.. బంగ్లాదేశ్‌లో పెట్టుబడులు పెడితే ఈ ప్రాంతంపై పట్టు సాధించవచ్చు అని' చైనాకు సూచించారుఈ వ్యాఖ్యలపై అప్పట్లో అసోం సీఎం తీవ్రంగా మండిపడ్డారు 'భారతపు వ్యూహాత్మక చికెన్ నెక్ కారిడార్‌ను భయపెట్టే విధంగా చూపడం మామూలు విషయం కాదు. దేశంలోనే కొందరు కూడా ఈ మార్గాన్ని కట్ చేస్తే తూర్పు భారతదేశం వేరైపోతుందని ప్రమాదకరమైన అభిప్రాయాలు వ్యక్తం చేశారు' అని ఏప్రిల్ 1న ట్వీట్ చేశారు. చికెన్ నెక్ కారిడార్‌కు ప్రత్యామ్నాయంగా రహదారి, రైలు మార్గాలు అభివృద్ధి చేయాలని సూచించారు. ఇవి సాంకేతికంగా సవాళ్లతో కూడిన ప్రణాళికలు అయినప్పటికీ, సంకల్పం, నూతన ఆవిష్కరణలతో సాధ్యమే అని చెప్పారు.

## స్థిరంగా అడుగులు



**న్యూఢిల్లీ–నవభూమి:** 2025 నాటికి ఐదు ట్రిలియన్ డాలర్ల (రూ.4,25,86,000 కోట్లు) ఆర్థిక వ్యవస్థగా రూపొందాలని భారత్ 2018లోనే లక్ష్యాన్ని రూపొందించుకుంది. ఈ లక్ష్యసాధనకు ప్రభుత్వ విభాగాలు మాత్రమేగాక వివిధ పరిశ్రమ రంగాల నుంచి నిపుణులతో ఒక కోర్ గ్రూప్‌ను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అయితే, మధ్యలో ముంచుకొచ్చిన కరోనాతో ఈ అంచనాలు తలకిందులయ్యాయి. యావత్ ప్రపంచం కరోనా మహమ్మారి కారణంగా స్తంభించిపోయింది. భారత్‌పైనా తీవ్ర ప్రభావం పడింది. అంత పెద్ద ఉత్పాతం సంభవించినప్పటికీ.. స్థిరంగా అడుగులు వేస్తూ 4.187 ట్రిలియన్ డాలర్లకు (రూ.3,56,61,000 కోట్లు) చేరుకున్నాం.. జపాన్‌ను అధిగమించి 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిచాం. మన కన్నా ముందు అమెరికా, చైనా, జర్మనీ ఉన్నాయి. త్వరలోనే జర్మనీని అధిగమించి మూడో స్థానాన్ని కైవసం చేసుకునే దిశగా భారత్ అడుగులు వేస్తోంది. జర్మనీ ఆర్థిక వ్యవస్థను గమనిస్తే గత ఐదు ఆర్థిక సంవత్సరాల్లో ఆ దేశం ఒడిదొడుకులకు లోనైన విషయం స్పష్టమవుతోంది. 2019లో ఆ దేశం వృద్ధి రేటు 0.99% కాగా.. 2020లో మైనస్ 4.1% నమోదైంది (కరోనా కారణంగా). మరుసటి ఏడాది (2021లో) పుంజుకొని 3.67్న వృద్ధిరేటును నమోదు చేసినప్పటికీ.. మళ్లీ ఏడాదిలోనే (2022లో) 1.37 శాతానికి పడిపోయింది. అదే క్రమంలో 2023లో మైనస్ 0.26్న నమోదు చేసింది. 2024లో ఇది మైనస్ 0.4 శాతానికి వృద్ధిరేటు పడిపోయింది. ఇదే కాలవ్యవధిలో భారత్ ఆర్థిక వ్యవస్థ మిశ్రమ పనితీరును చూపింది. కరోనా కారణంగా 2019–20లో వృద్ధిరేటు మైనస్ 5.78 శాతానికి పడిపోయింది. 2020–21లో పుంజుకొని ఏకంగా 9.68్న వృద్ధిరేటును నమోదు చేసింది. 2021–22లో 6.99్న, 2022–23లో 7్న, 2023–24లో 7.61్న నమోదైంది. మొత్తంగా భారత్ స్థిరంగా అడుగులు వేస్తోందని ఈ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ లెక్కన మరో రెండున్నర లేదా మూడేళ్లలో జర్మనీని దాటి ప్రపంచ మూడో ఆర్థిక వ్యవస్థగా భారత్ ఆవిర్భవించనుందని నీతిఆయోగ్ సీఈఓ బీవీఆర్ సుబ్రమణ్యం చేసిన ప్రకటన వాస్తవాలకు దగ్గరగానే ఉందని ఆర్థికవేత్తలు అభిప్రాయపడుతున్నారు. అయితే, తలసరి ఆదాయం పరంగా ఆయా దేశాలతో భారత్‌కు అంతరం భవిష్యత్తులో చాలా ఏళ్లపాటు కొనసాగే పరిస్థితులే కనిపిస్తున్నాయి. ఉదాహరణకు, ప్రస్తుతం భారత్.. జపాన్‌ను అధిగమించి 4వ స్థానాన్ని కైవసం చేసుకున్నప్పటికీ.. తలసరి ఆదాయంలో జపాన్‌కు భారత్‌కు మధ్య తీవ్రమైన అంతరం ఉంది. జపాన్ తలసరి ఆదాయం 33,960 డాలర్లు(రూ.28,92,413) కాగా, భారత్ తలసరి ఆదాయం 2,880 డాలర్లు (రూ.2,45,293)మాత్రమే.

టాప్ 3 దేశాల పరిస్థితి..టాప్–3 దేశాలుగా ఉన్న అమెరికా, చైనా, జర్మనీల జీడీపీలు, తలసరి ఆదాయాలు ఇలా ఉన్నాయి.. అమెరికా జీడీపీ 30.51 ట్రిలియన్ డాలర్లు, తలసరి ఆదాయం 89,110 డాలర్లు. చైనా జీడీపీ 19.23 ట్రిలియన్ డాలర్లు, తలసరి ఆదాయం 13,690 డాలర్లు. జర్మనీ జీడీపీ 4.74 ట్రిలియన్ డాలర్లు, తలసరి ఆదాయం 55,910 డాలర్లు. చైనా రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్నప్పటికీ.. తలసరి ఆదాయంలో 3వ స్థానంలో ఉన్న జర్మనీ కన్నా వెనుకబడి ఉండటానికి కారణం.. జనాభానే. జర్మనీ జనాభా 8.3 కోట్లు కాగా, చైనా జనాభా 141 కోట్లు. భారత్, జపాన్ విషయంలో అంతరానికీ ఇదే వర్తిస్తుంది. జపాన్ జనాభా 12.45 కోట్లు కాగా.. భారత్ జనాభా 144 కోట్లను దాటి ప్రపంచంలోనే అత్యధిక జనాభా ఉన్న దేశం కావటం గమనార్హం. ఇక, ఆర్థికరంగంలో చైనా వేగంగా ముందుకెళ్తోంది. వృద్ధిరేటు పరంగా అమెరికా కంటే వేగంగా దూసుకెళ్తోంది. 2021లో 8్న వృద్ధిరేటును నమోదు చేస్తే.. ఆ ఏడాది అమెరికా 6 శాతానికి పరిమితమైంది. 2023లో చైనా 5.4్న నమోదు చేస్తే.. అమెరికా వృద్ధి రేటు 2.89్న. ఈ లెక్కన కొన్నేళ్లలోనే అమెరికాను అధిగమించి చైనా నెంబర్ వన్ ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించే అవకాశాలున్నాయని ఆర్థికవేత్తలు అభిప్రాయపడుతున్నారు.

## వర్షాలకు ఢిల్లీ అతలాకుతలం

**న్యూఢిల్లీ–నవభూమి:** కుండపోత వర్షాలతో దేశ రాజధాని నగరం ఢిల్లీ అతలాకుతలమైంది. శనివారం అర్ధరాత్రి దాటాక మొదలై.. ఆదివారం ఉదయం వరకు తెరిపినివ్వకుండా కురిసిన వానతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రోడ్లు చెరువులను తలపించగా.. వాహనాలు నీట మునిగాయి. ఉరుములతో కూడిన వర్షానికి తోడు.. గంటకు 82 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచాయి. దీంతో.. ఢిల్లీలోని అంతర్జాతీయ విమానాశ్రయంలో 200 విమానాలపై తీవ్ర ప్రభావం కనిపించింది. 49 విమానాలు రీ–షెడ్యూల్ అవ్వగా.. మరికొన్ని ఆలస్యంగా నడిచాయి. విమానాశ్రయం టెర్మినల్–1 వద్ద పైకప్పు దెబ్బతిని, వర్షపునీరు లీకవుతోంది. ఈ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఎన్‌సీఆర్–ఢిల్లీ వ్యాప్తంగా భారీ వర్షాల ప్రభావం కనిపించింది. చాలా చోట్ల విద్యుత్తు సరఫరాకు తీవ్ర అంతరాయమేర్పడింది. పలు కాలనీల్లో తాగునీటి సరఫరా నిలిచిపోయింది. అండర్‌పాసలు, రహదారులపై మోకాలి లోతు మొదలు.. ఐదారు అడుగుల మేర నీరు నిలిచిపోయింది. వాహనాలు నీట మునిగాయి. కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. పలు ఇళ్లు దెబ్బతిన్నాయి. ఢిల్లీలోని పోలీసు అసిస్టెంట్ కమిషనర్ కార్యాలయం పైకప్పు కూలడంతో.. ఓ అధికారి దుర్మరణం పాలయ్యారు.



## పాక్‌తో గూఢచర్యం.. సీఆర్‌పీఎఫ్ జవానును అరెస్టు చేసిన ఎన్ఐఏ



**న్యూఢిల్లీ-నవభూమి:** దేశానికి సంబంధించిన కీలక సమాచారాన్ని పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ అధికారులకు చేరవేస్తున్న సీఆర్‌పీఎఫ్ జవాను ఒకరిని నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ అరెస్టు చేసింది. నిందితుడిని మోతీ రామ్ జాట్‌గా గుర్తించింది. జ్యోతి మల్హోత్రాకు ఆరుగురు పాక్ గన్‌మెన్‌ల సెక్యూరిటీ.. సాటి యూట్యూబర్‌కు షాక్‌మోతీరామ్ జాట్ 2023 నుంచి జాతీయ భద్రతకు సంబంధించిన క్లాసిఫైడ్ సమాచారాన్ని పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ అధికారులకు ) చేరవేస్తూ గూఢచర్యం చేస్తున్నట్టు ఎన్ఐఏ ఒక ప్రకటనలో తెలిపింది. పీఐఓల నుంచి వివిధ మార్గాల ద్వారా అతను నిధులు అందుకుంటున్నట్టు కూడా గుర్తించామని పేర్కొంది. మోతీరామ్ జాట్‌ను ఢిల్లీలో అరెస్టు చేసి ప్రత్యేక కోర్టు ముందు హాజరుపరిచారు. దేశ రక్షణలో బలగాల పాత్ర కీలకమైనదని, దేశ భద్రతను పణంగా పెట్టి గూఢచర్యానికి పాల్పడటం తీవ్రంగా పరిగణించాల్సిన వ్యవహారమని కోర్టు ఈ సందర్భంగా పేర్కొంది. జూన్ 6 వరకూ నిందితుడిన ఎన్ఐఏ కస్టడీలోకి తీసుకోవాలని ఆదేశించింది. పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత బలగాలు పాక్, పీఓకేలోని ఉగ్రస్థావరాలపై మెరుపుదాడి దాడి చేయడం, అనంతరం పాక్ బలగాలు ప్రతిదాడులకు దిగడంతో భారత్ ఆ దాడులను తీవ్రంగా తిప్పికొట్టిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. దేశంలోని అనుమానాస్పద గూఢచారులపై చర్యలకు తీసుకోవాలని రాష్ట్రాలను అప్రమత్తం చేసింది. ఈ క్రమంలోనే పాక్ కోసం గూఢచర్యం చేస్తున్న యూట్యూబర్ జ్యోతి మల్హోత్రాను

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
5 | హైదరాబాద్ మంగళవారం 27 । మే । 2025

## బీజేపీ నేతలకు మోదీ వార్నింగ్



**న్యూఢిల్లీ-నవభూమి:** జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారంగా ఆపరేషన్ సిందూర్ చేపట్టిన భారత సైన్యం.. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలపై మెరుపు దాడులు చేసింది. అయితే, 'ఆపరేషన్ సిందూర్' విషయంలో అసందర్భమైన వ్యాఖ్యలు చేసిన తన పార్టీ నాయకులకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గట్టిగా క్లాస్ పీకి, వార్నింగ్ ఇచ్చినట్టు సమాచారం. ఢిల్లీలో ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, డిప్యూటీ సీఎంలతో ప్రధాని మోదీ ఆదివారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు ప్రతి విషయం గురించి మాట్లాడాల్సిన అవసరం లేదని, వివాదాస్పద వ్యాఖ్యలు చేయవద్దని సూచించినట్టు వర్గాలు వెల్లడించాయి.

పహల్గామ్ ఉగ్రదాడి, ఆ తర్వాత జరిగిన ఆపరేషన్ సిందూర్‌పై కొంతమంది బీజేపీ నాయకులు చేసిన వ్యాఖ్యలు ఇటీవల తీవ్ర దుమారం రేపాయి. ఈ వ్యాఖ్యల వల్ల పార్టీ అపోహల్లో పడినట్లు అనిపించిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మధ్యప్రదేశ్ మంత్రి విజయ్ షా, ఆపరేషన్ సిందూర్ సమయంలో మీడియా సమావేశాల్లో పాల్గొన్న కల్నల్ సోఫియా ఖురేషీపై చేసిన అనుచిత, మతపరమైన వ్యాఖ్యలతో తీవ్ర దుమారం చెలరేగింది. ఈ వ్యవహారం సుప్రీంకోర్టు దృష్టికి చేరగా.. న్యాయమూర్తులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు.

బీజేపీ నేత, మంత్రి విజయ్ షా.. ఓ బహిరంగ సభలో కల్నల్ ఖురేషీని 'ఉగ్రవాదుల సోదరి'గా వ్యాఖ్యానించడమే కాకుండా.. 'పాకిస్థాన్‌లోని ఉండే సముదాయానికి చెందిన మహిళను ఆ దేశంపై పంపించాం' అని నోరుజారారు. 'మా అక్కాచెల్లెళ్ల నుదుటి సిందూరం తుడిచేసిన మీకు.. మీ మతానికి చెందిన సోదరే మీకు అవమానం చేస్తుంది. మీ సమాజంలోని కుమార్తెలను పాకిస్థాన్‌పైకి పంపి ప్రతీకారం తీర్చుకోవచ్చిన మోదీ జీ నిరూపించారు' అని షా వ్యాఖ్యానించారు. అలాగే, బీజేపీ రాజ్యసభ సభ్యుడు రామ్ చంద్ర జాంగ్రా, పహల్గామ్ ఉగ్రదాడిలో భర్తలను కోల్పోయిన మహిళలపై వ్యంగ్య వ్యాఖ్యలు చేయడం మరో వివాదంగా మారింది. 'వారి దగ్గర వీరత్వం, ధైర్యం లేదు కాబట్టే వారు ఉగ్రవాదులకు బలయ్యారు' అని అనుచిత వ్యాఖ్యలు చేశారు. హర్యానాలోని భివానీలో జరిగిన మహారాణి అహిల్యాబాయి హోల్కర్ 300వ జయంతి ఉత్సవంలో మాట్లాడిన ఆయన.. ' భర్తలను కోల్పోయిన ఆ మహిళల్లో వీరత్వం, యోధుల స్ఫూర్తి లేదు. వేడుకొనే బదులు.. ఉగ్రవాదులపై తిరగబడి పోరాడాల్సింది. అందుకే వారు తమ భర్తలను కోల్పోవాల్సి వచ్చింది' జాంగ్రా చేసిన వ్యాఖ్యలతో అక్కడివారు అవాక్కయ్యారు. తర్వాత మీడియా 'ఒక మహిళ ఉగ్రవాదులతో ఎలా పోరాడగలదు?' అనే ప్రశ్నకు స్పందిస్తూ.. 'అహిల్యాబాయి హోల్కర్ ఒక మహిళే, రాణి లక్ష్మీబాయ్ కూడా అలాగే. వాళ్లు పోరాడలేదా? మన అక్కచెల్లెళ్లూ ధైర్యంగా జీవించాలి అనుకుంటున్నాం' అని అన్నారు. నేతల వివాదాస్పద వ్యాఖ్యలతో బీజేపీకి ఇబ్బందికరంగా మారింది. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ క్లాస్ పీకినట్టు తెలుస్తోంది. ఎవరూ హద్దులు దాటి మాట్లాడొద్దని సూచించారని సమాచారం.


## జ్యోతి మల్హోత్రాకు ఆరుగురు పాక్ గన్‌మెన్‌ల సెక్యూరిటీ..



**న్యూఢిల్లీ-నవభూమి:** మోతీరామ్ జాట్ 2023 నుంచి జాతీయ భద్రతకు సంబంధించిన క్లాసిఫైడ్ సమాచారాన్ని పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ అధికారులకు చేరవేస్తూ గూఢచర్యం చేస్తున్నట్టు ఎన్ఐఏ ఒక ప్రకటనలో తెలిపింది. పీఐఓల నుంచి వివిధ మార్గాల ద్వారా అతను నిధులు అందుకుంటున్నట్టు కూడా గుర్తించామని పేర్కొంది.

మోతీరామ్ జాట్‌ను ఢిల్లీలో అరెస్టు చేసి ప్రత్యేక కోర్టు ముందు హాజరుపరిచారు. దేశ రక్షణలో బలగాల పాత్ర కీలకమైనదని, దేశ భద్రతను పణంగా పెట్టి గూఢచర్యానికి పాల్పడటం తీవ్రంగా పరిగణించాల్సిన వ్యవహారమని కోర్టు ఈ సందర్భంగా పేర్కొంది. జూన్ 6 వరకూ నిందితుడిన ఎన్ఐఏ కస్టడీలోకి తీసుకోవాలని ఆదేశించింది. పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత బలగాలు పాక్, పీఓకేలోని ఉగ్రస్థావరాలపై మెరుపుదాడి దాడి చేయడం, అనంతరం పాక్ బలగాలు ప్రతిదాడులకు దిగడంతో భారత్ ఆ దాడులను తీవ్రంగా తిప్పికొట్టిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. దేశంలోని అనుమానాస్పద గూఢచారులపై చర్యలకు తీసుకోవాలని రాష్ట్రాలను అప్రమత్తం చేసింది. ఈ క్రమంలోనే పాక్ కోసం గూఢచర్యం చేస్తున్న యూట్యూబర్ జ్యోతి మల్హోత్రాను ఇటీవల అరెస్టు చేశారు. ఈనెలలోనే పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్ నుంచి గూఢచర్యం ఆరోపణలపై 12 మందిని అరెస్టు చేశారు.

## మరో నీట్ స్టూడెంట్ ఆత్మహత్య



**కోటా-నవభూమి:** దేశంలో రాజస్థాన్ కోటా నీట్ పోటీ పరీక్షలకు కోచింగ్ ఇచ్చేందుకు ప్రసిద్ధి చెందిన ప్రాంతంగా ఉంది. ఇక్కడ కోచింగ్ తీసుకున్న విద్యార్థులకు మంచి మార్కులు వస్తాయని అనేక మంది భావిస్తుంటారు. ఈ ప్రాంతంలో ఇటీవల కాలంలో కోచింగ్ కోసం వచ్చిన విద్యార్థుల ఆత్మహత్యలు (%చీజుజు చాంజూఅతీఖుత్ ాబఱఅషఱఅవ%) కూడా పెరుగుతున్నాయి. గతంలో ఇదే విషయంలో సుప్రీంకోర్టు సైతం అక్కడి రాష్ట్ర ప్రభుత్వాన్ని మందలించింది. ఈ సంవత్సరం కోటాలో జరిగిన 14 ఆత్మహత్యలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటోందని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ఈ విషయాన్ని తేలికగా తీసుకోకూడదని, తీవ్రంగా పరిగణించాలని కూడా చెప్పింది. ఈ విషయంలో కోటా ఎస్పీకి కూడా కోర్టు సమన్లు ??జారీ చేసింది.

నెల రోజుల క్రితం..ఈ క్రమంలోనే తాజాగా మరో 18 ఏళ్ల విద్యార్థిని సూసైడ్ చేసుకుంది. జమ్మూ కశ్మీర్ నివాసి అయిన విద్యార్థిని జీషాన్ నీట్ కోసం ప్రిపేర్ అయ్యేందుకు నెల రోజుల క్రితం కోటాకు వచ్చారని మహావీర్ నగర్ పోలీస్ స్టేషన్ అధికారి రమేష్ కవియ తెలిపారు. ఆ విద్యార్థిని మహావీర్ నగర్ ప్రతాప్ కూడలి వెనుక అద్దె ఇంట్లో ఉండేది. ఈ క్రమంలోనే అద్దె ఇంట్లోని ఒక గదిలో విద్యార్థిని ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. దీంతో పోలీసులు ఆ విద్యార్థిని గురించి, ఆమె పరిచయస్తులు, స్నేహితుల గురించి సమాచారాన్ని సేకరిస్తున్నారు. పోలీసులు ఇచ్చిన సమాచారం ప్రకారం ఆ విద్యార్థిని చివరగా జమ్మూ కశ్మీర్‌లో బుర్హాన్ అనే వ్యక్తితో మాట్లాడుతున్నట్లు చెప్పారు. మాట్లాడుతూనే ఆ విద్యార్థిని తన గదికి వెళ్లిందన్నారు.

సూసైడ్ నోట్..ఆ క్రమంలో బుర్హాన్ తన ఫోన్ డిస్‌కనెక్ట్ చేసి, కోటాలో తనకు తెలిసిన ఒక అమ్మాయికి సమాచారం ఇచ్చి, జీషాన్ దగ్గరకు వెళ్ళమని అడిగినప్పుడు ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఆ పరిచయస్థురాలైన అమ్మాయి ఆమె ఇంటికి చేరుకునేసరికి, గది గేటు లోపలి నుంచి మూసి ఉంది. ఆ తరువాత, సమీప ప్రాంతాల వారికి విషయం తెలిపి గది డోర్ కట్టర్‌తో కత్తిరించగా, విద్యార్థిని లోపల ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించింది. ఆ సమయంలో ఆత్మహత్య చేసుకున్న గదిలో ఉరిని నిరోధించే ఫ్యాన్స్ లేవని పోలీసులు చెబుతున్నారు. ఘటనా స్థలంలో పోలీసులకు ఎలాంటి సూసైడ్ నోట్ దొరకలేదు. ఈ ఆత్మహత్యపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మరణాల కట్టడి కోసం..అయితే కోటాలో ఫ్యాన్ సూసైడ్ మరణాలను నిరోధించేందుకు ఆ ప్రాంతాల్లోని హాస్టళ్లు సహా విద్యార్థులకు అద్దెకు ఇచ్చే గదుల్లో స్ప్రింగ్?తో వేలాడే ఫ్యాన్లను అమర్చాలని గతంలో ప్రభుత్వం ఆదేశించింది. వాటిని ఉపయోగించడం వల్ల ఫ్యాన్ సూసైడ్ మారణాలను అరికట్టవచ్చని తెలిపింది. కానీ ఈ విధానాన్ని అక్కడి వారు పాటించకపోవడం కూడా వారి మరణాలకు మరింత అవకాశాలు పెరుగుతున్నాయని పలువురు వాపోతున్నారు. దీంతోపాటు గతంలో నీట్ కోచింగ్ సమయంలో తక్కువ మార్కులు వచ్చిన వారిపై కూడా ఒత్తిడి పెరిగి ఆత్మహత్యలు చేసుకున్న కేసులు వెలుగులోకి వచ్చాయి.

## ప్రపంచంలో కంటే.. పాకిస్థాన్‌లోనే ఉగ్రవాదులు అధికం



**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రపంచంలో నివసిస్తున్న ఉగ్రవాదుల కంటే.. పాకిస్థాన్‌లోనే ఉగ్రవాదులు అత్యధికంగా నివసిస్తున్నారని డెమొక్రటిక్ ప్రోగ్రెసివ్ ఆజాద్ పార్టీ చీఫ్ గులాం నబీ ఆజాద్ వెల్లడించారు. బీజేపీ ఎంపీ వైజయంతి పాండే నేతృత్వంలోని ప్రతినిధి బృందం బహ్రెయిన్‌లో పర్యటిస్తోంది. ఆ బృందంలో సభ్యుడైన మాజీ సీఎం గులాం నబీ ఆజాద్ మాట్లాడుతూ.. బహ్రెయిన్‌లో ప్రతి మతం వారు నివసిస్తున్నారన్నారు. ఈ దేశం చిన్న భారతదేశంలాగా కనిపిస్తుందని చెప్పారు. ఇక్కడ నివసిస్తున్న వారికి ఎటువంటి పరిమితులు లేవన్నారు. భారత్‌లో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన వారమైన మనం.. ఈ దేశానికి కేవలం భారతీయులుగానే వచ్చామని చెప్పారు. ఇక పాకిస్థాన్ మతం ఆధారంగా ఏర్పడిన దేశమని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కానీ ఆ దేశంలో ఐక్యత మాత్రం లేదని ఆయన స్పష్టం చేశారు. తూర్పు పాకిస్థాన్, పశ్చిమ పాకిస్థాన్‌లు సైతం కలిసి ఐక్యంగా ఉండలేదని వివరించారు. కానీ భారత దేశం అలా కాదన్నారు. అన్ని మతాల వారు కలిసి ఐక్యంగా జీవిస్తారని చెప్పారు.

అలాగా దేశంలో ప్రజలు మత సామరస్యంతో జీవిస్తారన్నారు. ఇరుగు పొరుగు దేశాలతో సైతం ప్రధాని నరేంద్ర మోదీ సత్సంబంధాలు కొనసాగిస్తున్నారని ఆయన వివరించారు. ఆ జాబితాలో పాకిస్థాన్ సైతం ఉందన్నారు. కానీ ఉగ్రవాద దాడులపై ప్రతి సారి ప్రధాని మోదీ.. పాకిస్థాన్‌తో మాట్లాడేవారన్నారు. అలాంటి సమయంలో సైతం పాకిస్థాన్ వైపు నుంచి భారత్‌లో ఉగ్రదాడులు చోటు చేసుకున్నాయన్నారు.

## భారత్‌ను 'ఉనికికి ముప్పు'గా చూస్తున్న పాక్



**న్యూఢిల్లీ-నవభూమి:** పాకిస్థాన్.. భారత్‌ను తమ "ఉనికికి ముప్పు"గా భావిస్తోందని అమెరికా రక్షణ శాఖ నివేదిక పేర్కొంది, అయితే భారత్ మాత్రం పాకిస్థాన్‌ను "అంతగా ముఖ్యమైంది కాని భద్రతా సమస్య"గా పరిగణిస్తోందని తెలిపింది. ప్రపంచవ్యాప్త ముప్పులపై అమెరికా డిఫెన్స్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ విడుదల చేసిన వార్షిక నివేదికలో ఈ విషయాలు వెల్లడయ్యాయి.

ఈ నివేదిక ప్రకారం.. పాకిస్థాన్ సైన్యం "యుద్ధభూమి అణ్వాయుధాల అభివృద్ధి"తో సహా తన సైనిక ఆధునీకరణ ప్రయత్నాలను కొనసాగిస్తుందని తెలిపింది. "భారత్ తమ ఉనికికి ముప్పు అని పాకిస్థాన్ భావిస్తోంది. భారతదేశ సాంప్రదాయ సైనిక ఆధిక్యతను ఎదుర్కోవడానికి, యుద్ధభూమిలో అణు ఆయుధాల అభివృద్ధి సహా తన సైనిక ఆధునీకరణ ప్రయత్నాలను కొనసాగిస్తుంది' అని నివేదిక స్పష్టం చేసింది. పాకిస్థాన్‌కు చైనా సాయానికి ఇదో ప్రత్యేక ఉదాహరణపాకిస్థాన్ తన అణు ఆయుధాగారాన్ని ఆధునీకరిస్తోందని, అణు పదార్థాల భద్రతను, అణు కమాండ్, నియంత్రణను పటిష్టం చేస్తోందని కూడా నివేదిక వివరించింది. 'పాకిస్థాన్ దాదాపుగా విదేశీ సరఫరాదారులు, మధ్యవర్తుల నుంచి సామూహిక వినాశన ఆయుధాలకు సంబంధించిన వస్తువులను సేకరిస్తోంది' బాంబు పేల్చింది. ముఖ్యంగా చైనా, టర్కీ, యూఏఈల నుంచి ఆయుధాలను పాకిస్థాన్ దిగుమతి చేసుకుంటోందని తెలిపింది. అంతేకాకుండా, పాకిస్థాన్ ప్రధాన ప్రాధాన్యతలు ప్రాంతీయ పొరుగు దేశాలతో సరిహద్దుల్లో జరిగే ఘర్షణలు, తెహ్రీక్-ఇ-తాలిబాన్ పాకిస్థాన్, బలూచ్ జాతీయవాద మిలిటెంట్ల దాడులు పెరుగుదల, ఉగ్రవాద వ్యతిరేక చర్యలు, అణు ఆధునీకరణగా ఉంటాయని నివేదిక తెలిపింది. గతేడాది పాకిస్థాన్‌లో రోజువారీ కార్యకలాపాలు ఉన్నప్పటికీ, 2024లో 2,500 మందికి పైగా ప్రజలను మిలిటెంట్లు చంపారని తెలిపింది. చైనా ఆర్థికంగా, సైనికంగా పాకిస్థాన్‌కు ప్రధాన సహాయకుడిగా ఉందని అమెరికా ఉద్ఘాటించింది. పాకిస్థాన్ సాయుధ దళాలకు మద్దతు ఇచ్చే విదేశీ ఆయుధాలు, వస్తువులు, సాంకేతికత ఎక్కువగా చైనా నుంచి పొందినవేనని తెలిపింది. చైనా-పాకిస్థాన్ ఆర్థిక కారిడార్ ప్రాజెక్టులకు మద్దతు ఇచ్చే చైనా కార్మికులను లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాద దాడులు జరుగుతుండటంతో ఆ రెండు దేశాల మధ్య కొంత ఘర్షణ వాతావరణం నెలకొంది.

భారత్‌కు చైనాయే ప్రమాదికారి

హిందూ మహాసముద్ర ప్రాంతంలోని దేశాలతో రక్షణ సంబంధాలను బలపరిచేందుకు భారత్ యత్నిస్తుందని యూఎస్ ఇంటెలిజెన్స్ నివేదిక పేర్కొంది. చైనాకు దీటుగా తన ప్రభావాన్ని పెంచుకోవడం, అంతర్జాతీయ నాయకత్వాన్ని మెరుగుపరచడమే లక్ష్యంగా పెట్టుకుందని, దీనిని సాధించేందుకు భారత్ ప్రాంతీయ భాగస్వాములతో సంయుక్త సైనిక విన్యాసాలు, శిక్షణ, ఆయుధాల విక్రయాలు, గూఢచారి సమాచారం పంచుకోవడం వంటి చర్యలు చేపడుతోందని తెలిపింది. పశ్చిమ లడఖ్‌లోని వాస్తవాధీన రేఖ వెంబడి ఉన్న రెండు వివాదాస్పద ప్రాంతాల నుంచి భారత్, చైనా సైనికులు వెనక్కి వెళ్లేందుకు అంగీకరించినట్టు నివేదిక పేర్కొంది. 2020లో ప్రారంభమైన ఉద్రిక్తతలు కొంత మేరకు తగ్గాయి. అయితే, సరిహద్దు రేఖ ఖరారు విషయంలో ఎలాంటి పరిష్కారం కుదరకపోవడంతో సుదీర్ఘ సరిహద్దు వివాదం ఇంకా పరిష్కారించాల్సిందే. దేశీయ రక్షణ పరిశ్రమను అభివృద్ధి చేయడం, విదేశీ సరఫరాపై ఆధారాన్ని తగ్గించడం, సైన్యాన్ని ఆధునీకరించడం వంటి లక్ష్యాలతో భారత్ 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమాన్ని ప్రోత్సహిస్తుందని నివేదిక స్పష్టం చేసింది. అణ్వాయుధ సామర్థ్యం కలిగిన అగ్ని-ఐ ప్రైమ్ క్షిపణి పరీక్ష, బహుళ వార్‌హెడ్‌లను మోయగల అగ్ని-5 ప్రయోగం, అణు శక్తితో నడిచే రెండో జలాంతర్గామిని భారత నౌకదళంలోకి చేర్చిన విషయాలను నివేదికలో హైలైట్ చేశారు. ఇక, ఇటీవల జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిలో 26 మంది పర్యాటకులు మరణించిన తరువాత, భారత సాయుధ దళాలు.. ఆపరేషన్ సిందూర్ చేపట్టి పాకిస్థాన్‌లోని ఉగ్రవాద-సంబంధిత మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుని క్షిపణి దాడులు చేశాయి. దీనికి ప్రతిగా పాకిస్థాన్ కూడా దాడులు చేయడంతో రెండు దేశాల మధ్య నాలుగు రోజుల పాటు సైనిక ఘర్షణలు కొనసాగాయి. మే 7 నుంచి మే 10 వరకు క్షిపణులు, డ్రోన్లు, ఫిరంగి దాడులతో సరిహద్దులు దద్దరిల్లాయి. ఈ పరిణామాలు రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలను మరింత పెంచాయి. అయితే, ఇరుదేశాలూ కాల్పుల విరమణ ఒప్పందానికి అంగీకరించాయి. దీంతో మే 10 సాయంత్రం 5 గంటల నుంచి ఒప్పందం అమల్లోకి వచ్చింది. దీంతో క్రమంగా కొంతమేర ఉద్రిక్తతలు తగ్గి పరిస్థితులు సాధారణ స్థితికి చేరుకుంటున్నాయి.

## ఫాంహౌస్‌లో రేవ్ పార్టీ.. 31 మంది అరెస్టు..



**బెంగళూరు-నవభూమి:** బెంగళూరు గ్రామీణ జిల్లా దేవనహళ్లి తాలూకాలో జరుగుతున్న రేవ్ పార్టీపై పోలీసులు దాడి చేశారు. కన్నమంగళ గేట్ సమీపంలోని ఒక ఫామ్‌హౌస్‌లో పార్టీ జరుగుతోందని సమాచారం రావడంతో దేవనహళ్లి పోలీసులు ఉదయం 5 గంటలకు దాడి చేశారు. ఈ దాడిలో కొకైన్, హైడ్రో, గంజాయి వంటి నిషేధిత మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నారు. రేవ్ పార్టీలో పాల్గొన్న మొత్తం 31 మంది యువతీ యువకులను అరెస్టు చేశారు. వీరిలో దాదాపు 20 మంది యువకులు, 10 మంది యువతులు అత్యధికంగా ఐటీ ఉద్యోగులే ఉన్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. పుట్టినరోజు వేడుకల కోసం నిర్వహించిన ఈ రేవ్ పార్టీలో 7 మంది చైనా మహిళలు కూడా పాల్గొన్నారు. కన్నమంగళ గేట్ సమీపంలోని ఫామ్‌హౌస్‌లో ఆదివారం రేవ్ పార్టీ జరుగుతున్నట్లు స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో దేవనహళ్లి ఏసీపీ నవీన్ నేతృత్వంలోని పోలీసు బృందం హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుంది. పార్టీకి హాజరైన యువతీ యువకులను అదుపులోకి తీసుకుంది. దాడిలో 24 మంది యువకులు, 7 మంది యువతులు సహా మొత్తం 31 మందిని పోలీసులు అరెస్టు చేశారు. వీరిలో అత్యధికులు ఐటీ ఉద్యోగులు కాగా, ఒక చైనా మహిళ కూడా ఉంది. పుట్టినరోజు వేడుకల్లో భాగంగా ఈ పార్టీ నిర్వహించినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది.

పార్టీకి హాజరైన కొంతమంది వద్ద మాదకద్రవ్యాలు లభ్యమయ్యాయి. వాటిలో హైడ్రో డ్రగ్స్, గంజాయితో పాటు కొద్ది మొత్తంలో కొకైన్ కూడా ఉంది. వాటిని స్వాధీనం చేసుకుని చట్టం కింద కేసు నమోదు చేశారు పోలీసులు. అరెస్టు అయినవారిలో మాదకద్రవ్యాల వినియోగదారులతో పాటు సరఫరాదారులు ఇద్దరూ ఉన్నారని డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (నార్త్ ఈస్ట్ జోన్) వీజే సజీత్ పీటీఐకి తెలిపారు. కస్టడీలోకి తీసుకున్న నిందితుల రక్తం, మూత్ర నమూనాలను సేకరించారు. విశ్లేషణ కోసం ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ (%ఖీూ%)కి పంపారు. నివేదిక అందిన తర్వాత తదుపరి చర్యలు తీసుకుంటారు. మరింత సమాచారం కోసం నిందితులను ప్రశ్నిస్తున్నట్లు పోలీసు అధికారులు వెల్లడించారు. ఎయిర్‌పోర్టుకు అత్యంత సమీపంలోనే ఉన్న ఫాంహౌస్‌లో రేవ్ పార్టీ జరగడం చర్చనీయాంశంగా మారింది. పార్టీలో పాల్గొన్నవారంతా బడాబాబులేనని పోలీసుల దర్యాప్తులో తేలింది. అమ్మాయిలను పిలిపించి అశ్లీల నృత్యాలు వేయించడంతో పాటు, మద్యం, నిషేధిత డ్రగ్స్ తో జల్సా చేసినట్లు సమాచారం. పార్టీకి హాజరైన 31 మందితో పాటు అక్కడ పెద్దసంఖ్యలో ఉన్న కార్లు, బైక్‌లు, మొబైళ్లు తదితరాలను కూడా పోలీసులు సీజ్ చేశారు.

## నిర్భయను మించిన దారుణం



**ఖాండ్వా-నవభూమి:** మధ్యప్రదేశ్ రాష్ట్రంలో నిర్భయను మించిన దారుణ ఘటన చోటుచేసుకుంది. 45 ఏళ్ల మహిళపై సామూహిక అత్యాచారానికి తెగబడిన కామాంధులు.. చిత్రహింసలకు అత్యంత పాశవికంగా వ్యవహరించారు. ఆమె మర్మాంగంలోకి ఐరన్ రాడ్డును చొప్పించి కిరాతకానికి పాల్పడ్డారు. మృగాళ్ల ఘాతుకానికి తీవ్ర రక్తస్రావం అయి బాధితురాలు ప్రాణాలు విడిచింది. సభ్యసమాజాన్ని ఉలికిపడేలా చేసిన ఈ సంఘటన మధ్యప్రదేశ్ ఖాండ్వా జిల్లాలో శుక్రవారం రాత్రి జరిగింది. గుర్తు తెలియని వ్యక్తులు ఆమె సామూహిక అత్యాచారం చేసి. ఆమెను దారుణంగా హింసించారు. ఈ హత్యాచార ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. హరి పాల్వి, సునీల్ ధుర్వే అనే ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖాండ్వా జిల్లాలోని ఒక గ్రామంలో శుక్రవారం ఒక వివాహం జరిగింది. ఆ పెళ్లికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వచ్చారు. బాధితురాలు కూడా తన కుటుంబంతో కలిసి ఆ పెళ్లికి హాజరైంది. వేడుక అనంతరం కొద్ది దూరంలోని పొలాల్లో ఉండే మహిళా బంధువుకు తోడుగా వెళ్లింది. ఆ సమయంలో ఆమె వెంట నిందితుల్లో ఒకరైన హరి కూడా ఉన్నాడు. ఆ రాత్రి తిరిగి ఇంటికి రాకపోవడంతో, కుటుంబ సభ్యులు ఆమె ఆ బంధువుల దగ్గరే ఉండిపోయిందని భావించారు. 2012 డిసెంబరు 12న దేశ రాజధాని ఢిల్లీలో కదులుతోన్న బస్సులో నిర్భయపై ఆమె స్నేహితుడు ఎదుటే సామూహిక అత్యాచారానికి పాల్పడిన నిందితులు.. అత్యంత కిరాతకంగా వ్యవహరించారు. ఈ ఘటన యావత్తు దేశాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఖాండ్వా ఎస్పీ మాట్లాడుతూ.. 'ఆమె హరి ఇంటికి వెళ్లింది. అక్కడ అతడు, మరో నిందితుడు సునీల్‌తో కలిసి మద్యం సేవించారు.. ' అని తెలిపారు. మర్నాడు ఉదయం ఆ ఇంటి వెనుక అపస్మార స్థితిలో తీవ్రరక్తస్రావంతో ఉన్న ఆమెను గుర్తించారని చెప్పారు. ఆమెను ఇంటికి తీసుకెళ్లిన కుటుసభ్యులు తీవ్ర రక్తస్రావం జరిగినా ఆసుపత్రికి తరలించలేదు.., మధ్యాహ్నం 1:30 నుంచి 2 గంటల మధ్య ఆమె చనిపోయింది.. ఆ తర్వాతే 100 నంబర్‌కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇచ్చారు' అని ఎస్పీ రఘువంశి వివరించారు. పోస్ట్‌మార్టంలో ఒళ్లుగగ్గుర్పాటుకు గురిచేసే విషయాలు గుర్తించారు. 'గుర్తు తెలియని వ్యక్తులు అత్యాచారం చేసి.. ఆ మహిళ ప్రైవేట్ భాగాల్లో ఇనుప రాడ్డు జొప్పించారు... దీనివల్ల అధిక రక్తస్రావం అయి ఆమె చనిపోయింది' అని వైద్యులు తెలిపారు. ప్రైవేట్ భాగాల్లో తీవ్రమైన అంతర్గత గాయాలు ఉన్నట్టు నిర్ధారించారు. కుటుంబ సభ్యులు పోలీసులకు ఇచ్చిన సమాచారం ప్రకారం.. "చనిపోయే ముందు కొద్దిగా స్పృహలోకి వచ్చి ఆమె ఒక భయంకరమైన విషయం జరిగింది. నేను బతకను. సునీల్, హరి చేసిన పని ఇది" అని చెప్పారు. బాధితురాలి వద్ద రూ.20 వేలు ఉందని, అవి కూడా మాయమైనట్టు కుటుంసభ్యులు తెలిపారు. గోవాలో రోడ్డు నిర్మాణ పనులకు వెళ్లిన ఆమె కుమారుడు, కుమార్తె ఇటీవల అక్కడ నుంచి వచ్చి ఆమెకు రూ.20,000 నగదు ఇచ్చినట్లు కుటుంబ

## మనుషుల తలలతో సూప్.. సీరియల్ కిల్లర్‌కు జీవితఖైదు



**న్యూఢిల్లీ-నవభూమి:** ఇద్దరిని క్రూరంగా హత్య చేసిన కేసులో ఉత్తరప్రదేశ్ కు చెందిన సీరియల్ కిల్లర్ రామ్ నిరంజన్ అలియాస్ రాజా కోలందర్ అతడి సహచరుడు బక్షరాజ్‌కు జీవితఖైదు పడింది. లక్నో కోర్టు శుక్రవారం వారికి జీవిత ఖైదు విధించింది. కోలందర్ నరమాంస భక్షకుడని, మనిషి తలతో చేసిన సూప్ తాగడానికి ఇష్టపడేవాడని ఆరోపణలు ఉన్నాయి. అయితే జడ్జి శిక్ష విధిస్తున్న సమయంలో కోలందర్ కోర్టు గదిలో నవ్వుతూ కనిపించాడు. అతడిలో ఎటువంటి పశ్చాత్తాపం, భయం కనిపించలేదు. ఇదిలావుంటే ప్రయాగ్‌రాజ్‌కు చెందిన జర్నలిస్టు ధీరేంద్రసింగ్ హత్య కేసులో కోలందర్‌పై మొదటి ఎఫ్ఐఆర్ నమోదైంది. పోలీసులు ఈ కేసు దర్యాప్తు ప్రారంభించినప్పుడు అతడి బండారం బయటపడి, అనేక ఇతర నేరాలు వెలుగులోకి వచ్చాయి. ధీరేంద్రసింగ్ హత్యకేసు దర్యాప్తు కోసం పోలీసులు కోలందర్ ఫామ్‌హౌస్‌కు వెళ్లగా అక్కడ మనుషుల పుర్రెలు కనిపించాయి. వాటిని స్వాధీనం చేసుకుని కోలందర్‌ను ప్రశ్నించగా.. పాతికేళ్ల కిందట 2000 సంవత్సరంలో మనోజ్ అనే వ్యక్తిని, అతడి డ్రైవరు రవిని తానే హత్య చేసినట్లు అంగీకరించాడు. వారి మృతదేహాలను ముక్కలుగా నరికి పూడ్చిపెట్టినట్లు కోలందర్, బక్షరాజ్ వెల్లడించారు. జర్నలిస్ట్ ధీరేంద్రను పిప్రీలోని తన ఫామ్‌హౌస్‌కు పిలిపించి చంపినట్లు కోలందర్ తెలిపాడు. ఇతడి ఇంట్లో 14 హత్యలను ప్రస్తావించిన డైరీని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కాగా శంకర్‌గఢ్‌కు చెందిన కోలందర్ మొదట్లో ఛోకిలోని సెంట్రల్ ఆర్డినెన్స్ స్టోర్‌లో క్లాస్ 4 ఉద్యోగి. తనను తాను రాజుగా భావించే రామ్ నిరంజన్ పేరులో 'రాజా' చేర్చుకున్నాడు. భార్యను సైతం 'పూలన్‌దేవి' అని పిలుస్తాడు.

## గంగూలీ సోదరుడికి తృటిలో తప్పిన ప్రమాదం

**పూరీ-నవభూమి:** భారత మాజీ క్రికెటర్ సౌరభ్ గంగూలీ సోదరుడు స్నేహాశీష్ కుటుంబానికి త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. ఒడిశా లోని పూరీ తీరంలో వీరు ప్రయాణిస్తున్న స్పీడ్ బోట్ ఒక్కసారిగా తిరగబడింది. అప్రమత్తమైన లైఫ్ గార్డ్స్ వెంటనే రంగంలోకి దిగి వారిని రక్షించారు. స్నేహాశీష్, అతడి భార్య అర్పిత పూరీ బీచ్‌లో వాటర్ స్పోర్ట్స్ యాక్టివిటీ చేస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. బోటులో సరిపడా ప్రయాణికులు లేకపోవడంవల్లే ఈ ప్రమాదం జరిగిందని అర్పిత నిర్వాహకులపై మండిపడ్డారు. సముద్రంలో అప్పటికే అలల తీవ్రత ఎక్కువగా ఉందని, సాధారణంగా ఒక్కో స్పీడ్ బోటులో 10 మంది ప్రయాణికులు ఉండాలని, కానీ ఇక్కడ ఎక్కువ డబ్బులకు ఆశపడి కేవలం ముగ్గురు, నలుగురిని మాత్రమే ఎక్కించుకుంటున్నారని అర్పిత విమర్శించారు. బోటు తేలికగా ఉండటంతో భారీ అలలకు తిరగబడిందని ఆమె తెలిపారు. లైఫ్ గార్డ్స్ లేకపోయి ఉంటే ఇవాళ తాము ప్రాణాలతో ఉండేవాళ్లం కాదని అర్పిత ఆవేదన వ్యక్తం చేశారు.



## ఇంటికి దూరంగా ఉంటున్నారా

ఒక్కోసారి పై చదువుల కోసం లేదా ఉద్యోగాల నిమిత్తం వేరే ఊళ్లకి వెళ్లి అక్కడ వసతి గృహాల్లో లేదా అద్దె ఇళ్లల్లో ఉండాల్సి వస్తుంది. ఒంటరిగా ఉండడం బాధగా భయంగా అనిపిస్తుంది కూడా. ఇలా కొత్త ప్రదేశాల్లో ఉండాల్సివచ్చినప్పుడు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలుసుకుందాం...కొత్త ప్రదేశాలకు వెళ్లినప్పుడు పరిశుభ్రమైన ఆహారం ఎక్కడ దొరుకుతుందో అడిగి తెలుసుకోవాలి. తాగు నీటి నాణ్యతను పరిశీలించాలి. హాస్టల్‌లో ఉంటున్నట్లయితే అక్కడ ఆహారం వండే విధానాన్ని పరీక్షించాలి. వంటగదిలో పరిశుభ్రత పాటిస్తున్నారో లేదో తెలుసుకోవాలి.అత్యవసరమైన మందులను దగ్గర ఉంచుకోవాలి.

హాస్టల్ లేదా అద్దె ఇంటి చిరునామాను కుటుంబ సభ్యులకు, దగ్గరి స్నేహితులకు తెలియజేయాలి.

ఉంటున్న ప్రదేశానికి దగ్గరలోని ఆసుపత్రి, పోలీస్ స్టేషన్, రెస్టారెంట్, ట్రాన్స్‌పోర్ట్‌లకు సంబంధించిన ఫోన్ నెంబర్లను మొబైల్లో సేవ్ చేసి పెట్టుకోవాలి.

వ్యక్తిగత సమాచారాన్ని తెలిపే ఆధార్ కార్డ్, ఓటర్ కార్డ్, పాన్ కార్డ్, కాలేజీ లేదా ఉద్యోగానికి సంబంధించిన ఐడెంటిటీ కార్డ్‌లను దగ్గర ఉంచుకోవాలి.

అనవసరమైన ఖర్చులను తగ్గించుకోవాలి. ప్రతినెలా కొంత మొత్తాన్ని పొదుపు చేయడం అలవరచుకోవాలి.కొత్త ప్రదేశం అలవాటు కావడానికి సమయం పడుతుంది కాబట్టి వీలైనప్పుడల్లా పరిసరాల్లో తిరుగుతూ ఆ కాలనీ లేదా వీధి గురించి అవగాహన ఏర్పరచుకోవాలి.



# అడుగడుగునా సవాళ్లే

కేరళకు చెందిన సఫ్రినా లతీఫ్ ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించిన తొలి మహిళగా నిలిచారు. తల్లి, కేక్ ఆర్టిస్ట్‌గా ఉన్న ఆమె, పట్టుదలతో ప్రపంచ అత్యంత ఎత్తయిన పర్వతాన్ని అధిగమించి ప్రేరణగా నిలిచారు.

ఒకప్పుడు బ్యాంకింగ్ రంగంలో సేవలు. ఇప్పుడు కేక్‌ల తయారీలో సిద్ధహస్తురాలు. పిల్ల తల్లి... కళాకారిణి అయిన సఫ్రినా లతీఫ్... 37 ఏళ్ల వయసులో ప్రపంచంలోనే ఎత్తయిన ఎవరెస్టు పర్వతాన్ని అధిరోహించారు. మంచు తుపానులు... ప్రతికూల వాతావరణ పరిస్థితులు... అడుగడుగునా సవాళ్లు. అన్నిటినీ దాటుకొని... సగర్వంగా జాతీయ జెండా ఎగురవేశారు. ఈ ఘనత సాధించిన తొలి కేరళ మహిళగా చరిత్ర సృష్టించారు. సంకల్పానికి పట్టుదల తోడైతే ఎంతటి శిఖరమైనా అందుకోవచ్చనే జీవిత సత్యాన్ని ఈ విజయం నేర్పిందంటున్న సఫ్రినా జర్నీ ఇది.

“ఉద్వేగం, ఆనందం, ఆశ్చర్యం... ఎవరెస్టు పర్వతాన్ని అధిరోహించిన ఆ క్షణం నా మదిలో ఎన్నో భావనలు. అంతెత్తున నిలుచున్నప్పుడు ప్రపంచాన్నే జయించిన అనుభూతి. దాన్ని వర్ణించడానికి ఇప్పటికీ మాటలు సరిపోవడంలేదు. కేరళలోని కన్నూర్ జిల్లా వెంగాడ్ మాది. పెళ్లి తరువాత నా నివాసం కతార్‌లోని దోహాకు మారింది. మావారు డాక్టర్ షమీల్ ముస్తఫా దోహా ‘హమద్ మెడికల్ కార్పొరేషన్’లో సర్జన్. నేను ‘జఫ్రిన్ బెస్పోక్ సుగర్‌టేల్స్’ బ్రాండ్‌తో కేకులు తయారు చేస్తాను. పలు అవార్డులు కూడా అందుకున్నాను. కొవిడ్ సమయంలో అందరూ ఇళ్లకే పరిమితమైతే... నేను, మావారు ఫిట్‌నెస్ కోసం జిమ్‌లో చేరాం. అప్పుడు అర్థమైంది... పని ఒత్తిడి పేరుతో మమ్మల్ని మేము ఎంత అశ్రద్ధ చేశామనేది. ఆరంభంలో ట్రెడ్‌మిల్ లాంటి సాధారణ వ్యాయామాలు చేయడానికి కూడా శక్తి సరిపోయేది కాదు. నేనైతే జిమ్‌లో అరగంట సెషన్ కూడా పూర్తికాకుండానే అలసిపోయేదాన్ని. క్రమంగా ఆహారపు అలవాట్లు కూడా మార్చాను. వర్కవుట్స్‌తో శరీరం కాస్త స్వాధీనంలోకి వచ్చాక నాపై నాకు నమ్మకం పెరిగింది. అప్పుడే పర్వతాలు ఎక్కాలనే చిన్ననాటి కోరిక నా మదిలో మెదిలింది. మావారికి చెబితే, ఆయన కూడా ఆసక్తి చూపారు.ఇద్దరం మౌంటెనీరింగ్ శిక్షణలో చేరాం. ఒక్కో లక్ష్యం నిర్దేశించుకొంటూ ముందుకు సాగాను. తొలి ప్రయత్నంగా టాంజానియాలోని కిలిమంజారో ఎక్కాను. ఆ ఉత్సాహంతో అర్జెంటీనాలోని అకోన్‌కాగువా, తరువాత రష్యాలోని ఎల్‌బ్రస్ పర్వతాలను విజయవంతంగా అధిరోహించాను. వీటిల్లో అకోన్‌కాగువా ఎత్తయిన (6,961 మీటర్లు) పర్వతం. ఈ పర్వతారోహణ నాలో ఎనలేని ఆత్మవిశ్వాసం నింపింది. ఎవరెస్టు శిఖరాన్ని ముద్దాడాలన్న బలమైన ఆకాంక్ష రగిల్చింది. దాంతో కజకిస్తాన్ వెళ్లి మంచు పర్వతాల అధిరోహణలో ప్రత్యేక శిక్షణ తీసుకున్నా.

**ఫిట్‌నెస్ ఉంటేనే సరిపోదు...**

ఎవరెస్టు అధిరోహణ అంటే కేవలం ఫిట్‌నెస్, శిక్షణ మాత్రమే సరిపోవు. పట్టుదల, అంకితభావంతో ఉండాలి. భావోద్వేగాలపై నియంత్రణ సాధించాలి. అన్నిటికీ మించి ఆర్థిక వనరులు సమకూర్చుకోవాలి. ఈ సాహస యాత్రకు దాదాపు డెబ్బై లక్షలు ఖర్చు అవుతుంది. దీని కోసం బెంగళూరులో ఉన్న మా ఇంటిని అమ్మేశాం. కష్టపడి కొనుక్కున్న ఇల్లు. ఎంతో బాధ కలిగింది. యాత్ర కోసం మొదటి దఫా సొమ్ము చెల్లించినప్పుడు అనుకున్నా... ‘ఎట్టి పరిస్థితుల్లోనూ వెనకడుగు వేయకూడదు’ అని. ఈ ఏడాది జనవరిలో దృఢ సంకల్పంతో కఠోర సాధన మొదలుపెట్టాను. ముందుగా అనుకున్నది నేను, మావారు కలిసి వెళ్లాలని. కానీ ఆఖరి నిమిషంలో ఆయన గాయంతో తప్పుకున్నారు. తరువాత దోహాలోనే పర్వతారోహణలో నైపుణ్యంగల ట్రైనర్ **వద్ద శిక్షణ తీసుకున్నా.**





**అడుగడుగునా సవాళ్లే...**

ఏప్రిల్ మాసం... 12వ తేదీ... గడ్డ కట్టే చలి. ఈదురు గాలులు. ఎవరెస్టు బేస్ క్యాంప్ వైపు నడక మొదలైంది. అంటే నా సాహస యాత్రలో తొలి అడుగు. దట్టంగా మంచు కప్పిన పర్వతంపై... సన్నని దారిలో పదహారు గంటలపాటు సాగింది ప్రయాణం. ఒక క్యాంపు నుంచి మరో క్యాంపునకు. మధ్యలో చిన్నపాటి విరామం. శరీరం ఆ భయంకర వాతావరణానికి కాస్త అలవాటు పడింది. కానీ అసలైన పరీక్ష రెండు రోజుల తరువాత ఎదురైంది. క్యాంపు 2 నుంచి మరింత కఠినంగా ఉంటుంది. అది చూసి మావారికి ఫోన్ చేశాను... ‘నేను వెనక్కి వచ్చేస్తా’ అని. ఆయన ఒప్పుకోలేదు. ‘ఇది మనిద్దరి కల. నువ్వు నెరవేర్చాలి’ అని ధైర్యం చెప్పారు. మనసులో వేరే ఆలోచనలు లేకుండా ముందుకు సాగాను. క్యాంపు 3, అంటే 7,100 మీటర్ల ఎత్తుకు వెళ్లాక ఆక్సిజన్ అత్యవసరమైంది. నిదానంగా క్యాంపు 4 వైపు ప్రయాణం మొదలైంది. దాన్ని ‘డెత్ జోన్’ అని కూడా అంటారు. కొంత దూరం వెళ్లాక ఫిలిప్పీన్ దేశానికి చెందిన పర్వతారోహకుడి శవం కనిపించింది. రెండు రోజుల కిందటే మరణించాడని తెలిసింది. ముందుకు వెళితే మరికొన్ని శవాలు. నా గుండె కొట్టుకొనే వేగం అమాంతం పెరిగింది. చాలా భయం వేసింది. అయితే మా గైడ్ ఇచ్చిన ధైర్యంతో అంతిమ ఘట్టానికి చేరువ అయ్యాం. s ా నీ వాతావరణం భయంకరంగా ఉంది. మంచు తుపానులు, చల్లని గాలులు, అత్యంత కఠినమైన మార్గం... అన్నిటినీ దాటుకొని మే 18న ఎవరెస్టు అంచుకు చేరాం.

నన్ను నేను నమ్మలేని క్షణం... ఎవరెస్టు పర్వతం ఎత్తు 8,848 మీటర్లు. అంత ఎత్తుకు వెళ్లి నిలుచున్నప్పుడు నన్ను నేను నమ్మలేకపోయాను. ప్రపంచంలోకెల్లా ఎత్తయిన పర్వతం అధిరోహించానన్న వాస్తవం నన్ను ఉక్కిరిబిక్కిరి చేసింది. ఎంతో భావోద్వేగానికి లోనయ్యాను. కన్నీళ్లు ఆగలేదు. అక్కడ భారత్, కతార్ పతాకాలు ఎగురవేశాను. అయితే పైకి వెళ్లగానే గాగుల్స్ లేకుండా ఎవరెస్టును చూడాలనుకున్నాను. కళ్లద్దాలు తీయగానే మంచు తుపాను తాకిడికి ఉన్నట్టుండి నా చూపు మందగించింది. ఏదీ స్పష్టంగా కనిపించలేదు. ఒళ్లంతా నొప్పులు. చేతులు వాచిపోయాయి. కళ్లు మండుతున్నాయి. కిందకి దిగడం ఒక పీడకలలా మిగిలిపోయింది. దారిలో నాకు నేను చెప్పుకున్నాను... ‘ఎలాగైనా సరే శవంగా కాకుండా బతికి ఇంటికి వెళ్లాలి’ అని. మా గైడ్ సాయంతో పది గంటలు ఆలస్యంగా క్యాంపు 4కు చేరుకున్నాను.

# మంచి అలవాట్లు నేర్పించాలి



పోషకాహారంతోపాటు మంచి అలవాట్లు కూడా పిల్లల ఎదుగుదలకు, వారి వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడతాయి. అందుకే తల్లితండ్రులు పిల్లలకు మంచి అలవాట్లు నేర్పించాలి.పిల్లలను ఉదయాన్నే నిద్ర లేపి, తేలికపాటి వ్యాయామం చేయించాలి. దీనివల్ల శరీరమంతా రక్తప్రసరణ జరిగి మెదడుకి ఆక్సిజన్ బాగా అందుతుంది. పిల్లలు రోజంతా ఉత్సాహంగా ఉంటారు.

వారానికి రెండు రోజులు యోగా చేయించాలి. దీనివల్ల శ్వాస మీద దృష్టి నిలుస్తుంది. ఒత్తిడి, ఆందోళన తగ్గి, జ్ఞాపకశక్తి పెరుగుతుంది.

రోజూ ఉదయాన్నే గోరువెచ్చని నీరు తాగించాలి. దీనివల్ల నిర్జలీకరణ సమస్యలు రావు. మెదడు చురుకుగా పని చేస్తుంది. ఏకాగ్రత పెరిగి, జీర్ణాశయ సమస్యలు రావు.

ఉదయం పూట పిల్లలను కొద్దిసేపు చదివించాలి. ఈ సమయంలో మెదడు ప్రశాంతంగా ఉంటుంది కాబట్టి చదివిన అంశాలు బాగా గుర్తుంటాయి.

అల్పాహారంలో పోషక విలువలు, పీచుపదార్థాలున్న ఆహారపదార్థాలను తినిపించాలి. దీనివల్ల పిల్లలు ఆరోగ్యంగా ఎదుగుతారు.

పిల్లలకు చిన్న చిన్న లక్ష్యాలు సూచించి వాటిని త్వరగా పూర్తి చేయమని చెప్పాలి. ఉదాహరణకు ఒక పాఠాన్ని పూర్తిగా చదవడం, బొమ్మలు వేయడం, పుస్తకాలు సర్దడం లాంటివి చెప్పవచ్చు. పూర్తి చేసిన తరవాత అభినందిస్తే వాళ్లకి సాధించామన్న భావన కలిగి, ఆత్మవిశ్వాసం పెరుగుతుంది.

## అల్పాహారం పొరపాట్లు



ఉదయం సరైన అల్పాహారం తీసుకుంటే రోజంతా హుషారుగా ఉండడంతో పాటు శరీరం శక్తిని ఖర్చు చేసే వేగం (మెటబాలిజం) మెరుగుపడుతుంది. అయితే అల్పాహారం విషయంలో చేసే పొరపాట్లు మెటబాలిజంను మందగించేలా చేస్తాయి. కాబట్టి ఈ విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలుసుకుందాం.

ఉదయం అల్పాహారం తీసుకోకుండా ఉండకూడదు. అల్పాహారం తీసుకోకపోతే శరీరం శక్తిని ఖర్చు చేసుకునే వేగం మందగిస్తుంది. అంతేకాకుండా ఉదయం తినకపోవడం వల్ల మిగిలిన రోజంతా అతిగా తినే ప్రమాదం ఉంటుంది. దాంతో అధిక బరువు పెరుగుతారు.ఉదయాన్నే తీపి పదార్థాలు తినకూడదు. అలా తింటే రక్తంలో చక్కెర స్థాయులు పెరిగిపోయి శక్తి తగ్గుతుంది. దాంతో మెటబాలిజం నెమ్మదిస్తుంది.ప్రోటీన్ ఉన్న అల్పాహారం తినాలి. ప్రోటీన్ కడుపు నిండిన భావనతో పాటు కండరపుష్టికి తోడ్పడుతుంది. ఇది మెటబాలిజం మెరుగుదలకు సహాయపడుతుంది.అల్పాహారం ఆలస్యంగా తీసుకోకూడదు. అల్పాహారం ఆలస్యమైతే మెటబాలిజం నిర్వహణలో కీలక పాత్ర పోషించే శరీర జీవగడియారం దెబ్బతింటుంది.పీచు అందించే అల్పాహాలం తీసుకోవాలి. పీచు, పేగుల ఆరోగ్యాన్ని సంరక్షించడంతోపాటు మెటబాలిజంను మెరుగుపరుస్తుంది. క్యాలరీలను సమర్థవంతంగా ఖర్చు చేయడంలోనూ పీచు ముఖ్య పాత్రపోషిస్తుంది.పరగడుపున కాఫీ తాగకూడదు. ఖాళీ కడుపుతో కాఫీ తాగితే కార్టిసాల్ పెరుగుతుంది. దీని వల్ల చక్కెర నియంత్రణకు ఆటంకం ఏర్పడుతుంది. దాంతో కాలక్రమేణా మెటబాలిజం మందగిస్తుంది.

## బ్రష్ చేసిన తరవాత చాలా మంది చేస్తున్న అతి పెద్ద తప్పు

బ్రషింగ్ అయిన తరవాత బ్రష్ ని మనం ఎలా స్టోర్ చేస్తున్నామనే దాన్ని బట్టి కూడా మన ఆరోగ్యం ఎలా ఉంటుందన్నది చెప్పొచ్చు అంటున్నారు డాక్టర్ మైల్స్ మాడిసన్. ఈ విషయంలో జాగ్రత్తలు తీసుకోకపోతే ఇబ్బందులు తప్పవని చెబుతున్నారు. మరి ముఖం కడుక్కున్న తరవాత బ్రష్ ని ఎలా స్టోర్ చేస్తే జబ్బులు వస్తాయి.

మనం రోజూ చేసే పనులే కావచ్చు. కానీ..వాటిని ఓ అలవాటు ప్రకారం చేసేస్తుంటారు. వాటి వల్ల మనకు ఎలాంటి నష్టం జరుగుతోంది. అసలు ఆ పనులను సరైన విధంగా చేస్తున్నామా లేదా



అన్నది ఆలోచించరు. వీటి గురించి కూడా ఇంతగా ఆలోచించాలా అనిపించినా...చిన్న చిన్న పొరపాట్ల కారణంగా మనకు తెలియకుండానే మనం అనారోగ్యాలను కొని తెచ్చుకుంటున్నాం. ఉదయం లేవగానే మనం బ్రష్ చేసుకుంటాం.

అంతా క్లీన్ చేసుకున్న తరవాత బ్రష్ కడిగి పక్కన పెట్టేసి స్నానానికి వెళ్లిపోతాం. కానీ బ్రషింగ్ అయిన తరవాత బ్రష్ ని మనం ఎలా స్టోర్ చేస్తున్నామనే దాన్ని బట్టి కూడా మన ఆరోగ్యం ఎలా ఉంటుందన్నది చెప్పొచ్చు అంటున్నారు డాక్టర్ మైల్స్ మాడిసన్. ఈ విషయంలో జాగ్రత్తలు తీసుకోకపోతే ఇబ్బందులు తప్పవని చెబుతున్నారు. మరి ముఖం కడుక్కున్న తరవాత బ్రష్ ని ఎలా స్టోర్ చేస్తే జబ్బులు వస్తాయి. ఎలా స్టోర్ చేయడం ఆరోగ్యకరం. ఈ వివరాలన్నీ ఓ వీడియోలో ఎక్స్ ప్లెయిన్ చేశారు. ఆ టిప్స్ ఏంటో ఓ సారి చూద్దాం.

అలవాటు ప్రకారం

సాధారణంగా బ్రషింగ్ అయిపోయిన తరవాత వెంటనే బ్రష్ ని కాస్తంత తడిపి పక్కన పెడతాం. ఇది అందరికీ ఉండే అలవాటు. కానీ..ఇది ఏ మాత్రం ఆరోగ్యకరమైన అలవాటు కాదంటున్నారు డాక్టర్ మైల్స్ మాడిసన్. బ్రష్ తడిగా ఉంటే దానిపై రకరకాల బ్యాక్టీరియా వచ్చి చేరే ప్రమాదముంటుంది. అయితే..కొంత మంది బ్రషింగ్ చేసిన తరవాత త డి వి దానిపై చిన్న బాక్స్ లాంటి క్యాప్ పెట్టి పక్కన పెడుతుంటారు. ఇలా స్టోర్ చేయడం సరైన పద్ధతి అనుకుంటారు. కానీ..ఇది కూడా కరెక్ట్ కాదంటున్నారు డాక్టర్. ఇది కూడా హానికర బ్యాక్టీరియా ఫామ్ అవడానికి దారి తీస్తుందని వివరిస్తున్నారు. మరి టూత్ బ్రష్ ని స్టోర్ చేయాల్సిన సరైన పద్ధతి ఏంటి. ఆయన ఏం చెప్పారో క్లియర్ గా తెలుసుకుందాం.

బ్రష్ పై బ్యాక్టీరియా..మనం రాత్రంతా నిద్రపోయి ఉదయాన్నే లేచి బ్రష్ చేసుకుంటాం. అయితే..నిద్రపోయిన సమయంలో నోట్లో రకరకాల క్రిములు, బ్యాక్టీరియా వచ్చి చేరతాయి. ఉదయాన్నే వాటిని క్లీన్ చేసేసి ఆ తరవాత మిగతా పనులు మొదలు పెడతాం. ఓరల్ హెల్త్ బాగుంటేనే మన జీర్ణ వ్యవస్థ కూడా బాగుంటుంది. సరైన విధంగా బ్రష్ చేసుకోకపోయినా, బ్రషింగ్ లో ఏవైనా పొరపాట్లు చేసినా అవి మన గట్ హెల్త్ ని పాడు చేస్తాయి. నోట్లో ఉండే బ్యాక్టీరియా అంతా పొట్టలోకి వెళ్లిపోతుంది. ఆహారం జీర్ణమయ్యే ప్రక్రియను ఇది అడ్డుకుంటుంది. ఈ కారణంగా గ్యాస్, మలబద్ధకం లాంటి సమస్యలు వస్తాయి. అందుకే..సరైన విధంగా బ్రష్ ని స్టోర్ చేయాల్సి ఉంటుంది.బ్రషింగ్ అయిపోయిన తరవాత బ్రష్ పై నోట్లో ఉండే బ్యాక్టీరియా అంతా వచ్చి చేరుతుంది. సరైన విధంగా క్లీన్ చేయకపోతే అది అలాగే ఉండిపోతుంది. అందుకే..బ్రషింగ్ అయిపోయిన వెంటనే నీళ్లతో శుభ్రం చేసుకోవాలి. ఆ తరవాత వెంటనే పక్కన పెట్టకూడదు. బ్రష్ పై తడి ఉంటే బ్యాక్టీరియా వచ్చే అవకాశముంటుంది. అందుకే అందులో తడి పోయేంత వరకూ దులపాలి. లేదా కాసేపు అలా గాలికి ఆరబెట్టాలి. ఇలా చేయడం వల్ల కాసేపట్లోనే తేమ అంతా తొలగిపోతుంది. బ్యాక్టీరియా రావడానికి అవకాశం కూడా ఉండదు. పూర్తిగా ఎండిపోయిన తరవాత అప్పుడు క్యాబినెట్ లో కానీ..బ్రష్ స్టాండ్ లో కానీ స్టోర్ చేయాలి.?బ్రష్ ని ఆరబెట్టిన తరవాత స్టోర్ చేయడం మంచిదే. అయితే..దాన్ని పూర్తిగా కవర్ చేయడం మాత్రం అసలు మంచిది కాదు. బ్రష్ ని కప్పి ఉంచేందుకు చిన్న బాక్స్ లాంటి కవర్స్ ఉంటాయి. వాటితో కప్పి ఉంచి స్టోర్ చేయడం చాలా మందికి అలవాటు. కానీ..ఇలా చేస్తే బ్యాక్టీరియా పెరిగిపోయే ప్రమాదముంటుంది. నిజానికి..ఈ బాక్స్ లాంటి కవర్స్ బ్యాక్టీరియాకి ఇన్ క్యుబేటర్స్ లా పని చేస్తాయి అంటున్నారు డాక్టర్ మైల్స్ మాడిసన్. అంటే ఎక్కువ సమయం పాటు అలా పట్టి ఉంచేందుకు ఇవి అనువుగా

# లైఫ్ కోచ్

## మధులిక అప్పసాని





లక్ష్యం తెలుసు... కానీ దాన్ని చేరుకోవడంలో తడబడుతుంటాం. కలలు కంటాం... వాటిని నెరవేర్చుకొనే మార్గం తెలియక ఇబ్బందులు పడుతుంటాం. నైపుణ్యం ఉండి... సాధించగల సామర్థ్యం ఉండి... ఎక్కడో వెనకపడిపోతాం. ఇలాంటి అవరోధాలను దాటించి... ప్రేరణ కల్పించి... జీవితంలో ముందడుగు వేయించేవారే లైఫ్ కోచ్ అంటారు మధులిక అప్పసాని. అవార్డులందుకున్న లైఫ్ కోచ్‌గా వందల మందికి తమ లక్ష్యాలు, కలలను సాకారం చేసుకోవడంలో దోహదపడిన ఆమె... ముచ్చటించారు.

“ఒకప్పుడు లైఫ్ కోచింగ్ అంటే చాలామందికి తెలియదు. కానీ ఇప్పుడు అత్యంత డిమాండ్ ఉన్న రంగంగా ఎదుగుతోంది. ముఖ్యంగా కరోనా తరువాత దీని అవసరం బాగా పెరిగింది. నేను కొవిడ్ ముందు 2019 నుంచి లైఫ్ కోచ్‌గా పని చేస్తున్నా. కొవిడ్‌వల్ల ఆన్‌లైన్ తరగతులు, ఉద్యోగాలతో ఇంట్లోనే అధిక సమయం గడపడంవల్ల శారీరకంగానే కాదు, మానసికంగానూ చాలామంది గడ్డు పరిస్థితులను ఎదుర్కొన్నారు. వాటి నుంచి బయటకు రావడానికి లైఫ్ కోచ్‌లను ఆశ్రయించడం అధికమైంది. ఇదీ సైకాలజీలో ఒక భాగమే. కానీ సైకాలజీ కాదు. అంటే స్పోర్ట్స్ కోచింగ్ లాగా. ఒత్తిడి, మానసిక ఆందోళనలు, గాయాల నుంచి బయటకు రావాలనుకొంటే అది సైకాలజీకి సంబంధించింది. అలాగే భార్యాభర్తలు, కుటుంబ సభ్యుల మధ్య సంబంధాల్లో సమస్యలు వచ్చినా సైకాలజిస్టులను సంప్రతిస్తారు. కానీ లైఫ్ కోచ్‌లుగా మేము... చేసే పనికి, జీవితానికి మధ్య సమతుల్యత ఉండేలా కృషి చేస్తాం. సమయం, శక్తిసామర్థ్యాల నిర్వహణ (టైమ్, ఎనర్జీ మేనేజ్‌మెంట్) చూస్తాం. భావాలను, ఆలోచనలను స్పష్టంగా, సులభంగా ఎలా పంచుకోవాలనేది చెబుతాం. చిన్న చిన్న లక్ష్యాలను నిర్దేశించి, తద్వారా అసలైన లక్ష్యాన్ని చేరుకొనేలా ప్రేరణనిచ్చి, ఒక ప్రణాళికను రూపొందిస్తాం.

వారి లక్ష్యానికి మా భరోసా...

నా దగ్గరకు వచ్చే క్లయింట్ తన కలను నా ముందు పెడతాడు. అతడి కలను సాకారం చేయాల్సిన బాధ్యత నాది. ఇక్కడ ఒక ఉదాహరణ చెబుతా. నాకు ఒక క్లయింట్ ఉంది. కంపెనీ టర్నోవర్‌ను 25 కోట్ల నుంచి 100 కోట్లకు పెంచాలనేది తన లక్ష్యం. కానీ ‘ఇది నావల్ల కాదు’ అనే అపనమ్మకం ఆమె మెదడులో పాతుకుపోయింది. తనకు అంతటి సామర్థ్యం లేదనుకొంటుంది. ఇక్కడ సమస్య ఏంటంటే... మనం కొన్నిసార్లు ఆత్మవిమర్శ చేసుకొంటూ ఎదిగేస్తాం. వేరొకరితో పోల్చుకొంటూ, అందులోనే ప్రేరణ వెతుక్కొనే ప్రయత్న చేస్తాం. కానీ ఒక స్థాయికి వెళ్లాక పోల్చుకోవడానికి ఆ స్థాయిలో మన చుట్టూ ఎవరూ ఉండరు. ఆమె విషయంలో అదే జరిగింది. ఆమె సర్కిల్‌లో తనకంటే శక్తిమంతమైన మహిళలు ఎవరూ లేరు. అలాంటప్పుడు ఆత్మవిమర్శ, పోలిక పని చేయవు. కనుక ఆమె మదిలో మెదిలే ఆలోచనల మీద దృష్టి పెట్టి, సమయపాలన, రోజువారీ కార్యక్రమాల జాబితాను క్రమపద్ధతిలో పెట్టాం. అన్నిటినీ బేరీజు వేసుకొని, వేరొకరితో పోల్చుకోకుండా... లక్ష్యం నుంచి వెనక్కి పోకుండా... అనుకున్నది ఎలా సాధించగలదనే విషయంపై ఒక అంచనాకు వచ్చాం. దానికి అనుగుణంగా ఒక నిర్దిష్టమైన ప్రణాళిక రూపొందించి ఇచ్చాం.

**అదే మా పని...**

పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలు, లేదా ఆ కుటుంబాల నుంచి వచ్చే వ్యక్తులు కావచ్చు, నీట్ లాంటి పోటీ పరీక్షల్లో విజయం సాధించాలనుకొనే విద్యార్థులు కావచ్చు... వీళ్లు నా వద్దకు వస్తారు. ఎక్కువగా ఒన్ టు ఒన్ కోచింగ్ ఇస్తాను. అలాగే మహిళా బృందాలకు వర్క్‌షాపులు, కార్పొరేటు సంస్థల్లో సెషన్స్ నిర్వహిస్తుంటాను. ఒక రకంగా లైఫ్ కోచింగ్ అనేది ఒలింపిక్స్‌కు వెళ్లే క్రీడాకారుడిని అత్యున్నత శిఖరాలు అధిరోహించేలా తీర్చిదిద్దడం లాంటిది. అంటే ఇక్కడకు వచ్చేవారు అప్పటికే నైపుణ్యం సంపాదించి ఉంటారు. నిరూపించుకొని ఉంటారు. కాకపోతే ఫినిషింగ్ లైన్ దగ్గర్లో ఉన్నప్పుడు... ‘నీవల్ల కాదు’ అని ఎప్పుడో వాళ్ల అమ్మో, నాన్నో చెప్పిన మాటలో, ఇంకేదో హఠాత్తుగా గుర్తుకువస్తాయి. దాంతో ఉన్నట్టుండి వారి ప్రయాణం నెమ్మదిస్తుంది. ఈ గందరగోళాన్ని, అపనమ్మకాన్ని పారద్రోలి, లక్ష్యం వైపు నడిపించడమే మా పని.

అందుకే ఇటు వైపు...

మా అమ్మానాన్నలది పశ్చిమ గోదావరి జిల్లా అయినా... నా బాల్యం, విద్యాభ్యాసం అంతా హైదరాబాద్‌లోనే సాగింది. నాన్నకు కన్‌స్ట్రక్షన్ బిజినెస్ ఉంది. ఎంబీయే ఫైనాన్స్ పూర్తయిన తరువాత పుణె సింబియాసిస్ యూనివర్సిటీలో బీబీఏ చదివాను. పెళ్లి తరువాత చెన్నైలోని మా మామగారి కంపెనీలో ఎనలిస్టగా, ప్రాజెక్ట్ మేనేజర్‌గా పని చేశాను. 2016లో పెద్ద నోట్ల రద్దు తరువాత మా కంపెనీని ఒక ఫ్రెంచ్ ఎమ్మెన్సీకి అమ్మేశాం. తరువాత మావారు ఏరోస్పేసకు సంబంధించి వేరే కంపెనీ కొన్నారు. అప్పటికి నాకు పెళ్లయి నాలుగేళ్లు అయిందనుకొంటా. మాకు ఇద్దరు పాపలు. ఇల్లు, పిల్లలు, కుటుంబ బాధ్యతలు ఉన్నప్పుడు... దానికి అనుగుణమైన కెరీర్‌ను ఎంచుకోవాలి కదా. అందుకే నేను లైఫ్ కోచింగ్‌లోకి వచ్చాను. నాది బిజినెస్, ఎంబీయే నేపథ్యం కాబట్టి... ఎక్కువగా పారిశ్రామికవేత్తలు, వారి కుటుంబ సభ్యులకు సంబంధించిన సమస్యలు చూస్తుంటాను. కొన్ని పత్రికలు, మ్యాగజైన్లకు ఆర్టికల్స్ కూడా రాశాను. మా నాన్న, మా మామగారే నాకు స్ఫూర్తి.

**సవాళ్లు ఎన్నో...**

లైఫ్ కోచ్ కావాలనుకొనేవారికి ఐసీఎఫ్ (ఇంటర్నేషనల్ కోచింగ్ ఫెడరేషన్), ఎన్ఎల్‌పీ (న్యూరో లింగ్విస్టిక్ ప్రోగ్రామింగ్) లాంటి ప్రముఖ సంస్థలు ఈ కోర్సులు అందిస్తున్నాయి. కోర్సు పూర్తయితే సర్టిఫికెట్ ఇస్తారు. నేను ఎన్ఎల్‌పీ చేశాను.

అయితే ఒక్కదాంతోనే సరిపోదు. మెరుగైన సేవలు అందించాలంటే ప్రముఖ కోచ్‌ల వద్ద శిక్షణ తీసుకొంటూ, ఇలాంటి కోర్సులు మరికొన్ని చేస్తుండాలి. లైఫ్ కోచ్‌కు ప్రధానంగా ఉండాల్సిన లక్షణం... చెప్పింది ఓపిగ్గా వినగలగడం. వారి సమస్యలపై ఒక అవగాహనకు వచ్చేవరకు సలహాలు ఇవ్వకుండా ఉండడం. అలాగే ప్రశ్నలో స్పష్టత, పొంతన తప్పనిసరి. మనం అడిగే ప్రశ్నకు అతడు నిస్సంకోచంగా బదులిస్తాడా? లేక చిన్నబుచ్చుకొంటాడా? అనేది గ్రహించగలగాలి. ఇక్కడ విద్య, విజ్ఞానం చాలా ముఖ్యం.

**ఎన్నో సవాళ్లతో కూడుకున్న వృత్తి ఇది.**

నా క్లయింట్స్‌కు నేను సాధారణంగా ఎనిమిది సెషన్స్ తీసుకొంటాను. తొలి సెషన్‌లోనే వారేమిటి అనేదానిపై స్పష్టత వస్తుంది. ఇప్పటివరకు వర్క్‌షాపల పరంగా, వ్యక్తిగతంగా వెయ్యి మందిని కలిశాను. తమ లక్ష్యాలను, కలలను నెరవేర్చుకొనేలా ఎంతోమందికి లైఫ్ కోచింగ్ ఇచ్చాను. మా పిల్లలు చిన్నవాళ్లు కనుక ఉదయం 9 నుంచి సాయంత్రం 3 వరకు మాత్రమే ఆఫీసులో ఉంటున్నాను. ఇంటికి వచ్చాక యూరప్ తదితర ప్రాంతాల నుంచి కాల్స్ వస్తాయి. వారికి ఆన్‌లైన్‌లోనే కౌన్సెలింగ్ ఇస్తాను.”

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
12 | హైదరాబాద్ | మంగళవారం | 27 | మే | 2025

# సినీ రంగానికి సహకరిచేందుకు మేమెప్పుడు సిద్ధమే.. కందుల దుర్గేష్ కీలక వ్యాఖ్యలు



జూన్ 1 నుండి థియేటర్స్ బంద్ చేస్తామంటూ ఇటీవల జరిగిన ప్రచారం సమయంలో ఏపీ సినిమాటోగ్రఫీ కందుల దుర్గేష్ విచారణకి ఆదేశించిన విషయం తెలిసిందే. సరిగ్గా పవన్ కళ్యాణ్ సినిమా రిలీజ్‌కి ముందే థియేటర్స్ బంద్ చేయాలని ఆ నలుగురు కుట్ర చేశారంటూ జనసేన తీవ్రంగా ఆరోపించిన నేపథ్యంలో విచారణకి ఆదేశించారు. అయితే తాజాగా కందుల దుర్గేష్ మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో పర్యాటక, సాంస్కృతిక, సినిమా రంగాల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఈ దిశగా స్పష్టమైన ప్రణాళికలతో ముందుకు సాగుతామని చెప్పుకొచ్చారు. తెలుగు సినిమా పరిశ్రమ అభివృద్ధికి, రాష్ట్రంలో సినిమా నిర్మాణ కార్యకలాపాలు పెంచేందుకు మా నుండి అన్ని సహాయ సహకారాలు అందిస్తామని దుర్గేష్ అన్నారు. సినిమా షూటింగ్‌లకు అనుమతులు సులభతరం చేయడం, సింగిల్ విండో విధానాన్ని మరింత పటిష్టం చేయడం, అలాగే రాష్ట్రంలో ఫిల్మ్ సిటీ నిర్మాణానికి సంబంధించిన అవకాశాలను పరిశీలిస్తామని ఈ సందర్భంగా ఆయన అన్నారు. టిక్కెట్ రేట్స్‌పై దశాబ్దకాలంగా వివాదం నడుస్తుంది. అయితే నిర్మాతలు టిక్కెట్ రేట్స్ పెంచమని కోరినప్పుడు పెంచుతామని తెలియజేశారు. ఇక టికెట్‌పై రూపాయి పెంచితే ప్రభుత్వానికి పావలా వస్తుందని ఆయన అన్నారు. గతంలో సినిమా రంగానికి చెందిన వ్యక్తులు వేధింపులకి గురైన విషయం నిజం కాదా అని ప్రశ్నించారు.

## నవచిత్ర



# పొట్టి నిక్కర్‌లో అందాల ఐశ్వర్య



స్లై, భజే వాయు వేగవ్ం సినిమాలతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ ఐశ్వర్య మీనన్. గత ఏడాదిలో ఈమె నటించి మలయాళ మూవీ బాజూకా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇండస్ట్రీలో అడుగు పెట్టి చాలా కాలం అయినా లక్ కలిసి రాకపోవడంతో కమర్షియల్ బ్రేక్ దక్కించుకోలేక పోయింది. అయితే సోషల్ మీడియాలో ఈమె షేర్ చేసే అందాల ఆరబోత ఫోటోలు, వీడియోల కారణంగా ఎప్పటికప్పుడు వార్తల్లో నిలుస్తూ, వైరల్ అవుతూ వస్తుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో దాదాపు 3.3 మిలియన్ ఫాలోవర్స్ కలిగి ఉన్న ఈ అమ్మడు షేర్ చేసే ప్రతి ఫోటో షూట్ వైరల్ కావడం మనం చూస్తూనే ఉన్నాం. తాజాగా మరోసారి ఈ అమ్మడి ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ఈ తమిళ ముద్దుగుమ్మ 2012లో కాదలిల్ సోదప్పువదు యెప్పడి అనే తమిళ్ సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. మొదటి సినిమాతో పెద్దగా గుర్తింపు దక్కనప్పటికీ 2013లో ఏకంగా మూడు సినిమాల్లో నటించే అవకాశాలు దక్కించుకుంది. హీరోయిన్‌గా మెల్ల మెల్లగా కెరీర్‌లో అడుగులు వేస్తూ కేవలం తమిళ్‌లో మాత్రమే కాకుండా కన్నడం, మలయాళం, తెలుగు సినిమా ఇండస్ట్రీలోనూ వరుస సినిమాలు చేస్తూ వచ్చింది. ఈ మధ్య కాలంలో ఈమె వరుసగా తెలుగు సినిమాలు చేయడంతో టాలీవుడ్‌లో కచ్చితంగా పాపులర్ అయ్యే అవకాశం ఉందని అంతా భావించారు. కానీ తెలుగులో చేసిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద నిరాశ పరచడం తో మళ్లీ తెలుగు ఆఫర్లు రాలేదు. గత ఏడాది మలయాళ సినిమా బజూకాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ అమ్మడు ఆ తర్వాత చేసిన సినిమాలు ఏమీ లేవు. ఈ ఏడాది ఈమె నుంచి సినిమా వచ్చేది... రానిది ఇంకా క్లారిటీ రాలేదు.

# తండ్రి కోసం లైవ్ పర్‌ఫార్మెన్స్ ఇచ్చిన శృతి హాసన్



కమల్ గారాల పట్టి శృతి హాసన్ మల్టీ టాలెంటెడ్ అనే విషయం మనందరికి తెలిసిందే. ఆమె నటిగానే కాదు గాయనిగా కూడా అలరిస్తూ ఉంటుంది. సినిమాలలో నటిస్తూ సమయం దొరికినప్పుడల్లా శృతి హాసన్ పాటలు పాడుతూ ఉంటుంది. కొన్నిసార్లు స్వయంగా మ్యూజిక్ కంపోజ్ కూడా చేస్తుంది. అయితే శృతి హాసన్ తన తండ్రి నటించిన 'థగ్ లైఫ్' మూవీ కోసం 'విన్వేలి నాయకన్' అంటూ సాగే పాటను స్టేజ్‌పై పాడి అదరగొట్టింది. ఆడియో లాంచ్ ఈవెంట్‌లో శృతి హాసన్ లైవ్ పర్ఫార్మెన్స్ చూసి ఫ్యాన్స్ మురిసిపోయారు. తన తండ్రి ముందు శృతి హాసన్ అదిరిపోయే పర్‌ఫార్మెన్స్ ఇవ్వడంతో ఇప్పుడు అందుకు సంబంధించిన వీడియో వైరల్ అవుతుంది. శృతి హాసన్ తన పాటతో అందరు ఉర్రూత లూగించేలా చేసింది. శృతి పాట పాడిన వీడియోని చిత్ర బృందం రిలీజ్ చేయగా, ఇప్పు డు ఈ వీడియో తెగ హల్‌చల్ చేస్తుంది. 2009లో కమల్ హాసన్ నటించిన 'ఈనాడు' సినిమాకి శృతి హాసన్ సంగీతం సమకూర్చిన విషయం తెలిసిందే. ఇందులో రీమిక్స్ తో కలిపి ఐదు పాటలకు ట్యూన్స్ కంపోజ్ చేయగా, అందులో మూడు పాటలను తనే స్వయంగా పాడింది. దాదాపు 16 ఏళ్ల తర్వాత మళ్ళీ తన తండ్రి కోసం గళం విప్పిన ఈ ముద్దుగుమ్మ 'విన్వేలి నాయకన్' అంటూ తన ఎనర్జిటిక్ పెర్ఫామెన్స్ తో అదరగొట్టేసింది.

# ఈవెంట్‌లో అదితి

పాన్ ఇండియా డైరెక్టర్ శంకర్ కుమార్తెగా తమిళ పరిశ్రమలో అడుగుపెట్టిన అదితి శంకర్, తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకునే దిశగా సాగుతోంది. ఇప్పటికే తమిళంలో కొన్ని సినిమాలతో ఆకట్టుకున్న ఆమె, ఇప్పుడు తెలుగులో 'భైరవం' సినిమా ద్వారా మరో లెవెల్ కు వెళ్లే ప్రయత్నం చేస్తోంది. ఈ సినిమాలో ఆమె ఓ ప్రధాన పాత్ర పోషించడమే కాకుండా, ప్రమోషన్ లో కూడా పక్కా బజ్‌ను క్రియేట్ చేస్తున్నారు. ఇటీవల జరిగిన 'భైరవం' ప్రీరిలీజ్ ఈవెంట్‌లో అదితి పాడిన 'గిచ్చమాకే' సాంగ్‌కు భారీ రెస్పాన్స్ వచ్చింది. ఇందులో ఆమె ఓ ప్రొఫెషనల్ సింగర్‌లా పాటను పాడడం ప్రేక్షకులను ఆకట్టుకుంది. అంతేకాదు, ఈవెంట్‌లో ఆమె చేసిన డ్యాన్స్ ముహూర్తం వేళ ట్రైలర్ లాంచ్‌లో కనిపించిన ఎనర్జీని మరోసారి గుర్తుచేసింది. అదితి పర్ఫార్మెన్స్‌తో పాటు ఆమె మాట్లాడిన మాటలూ వైరల్ అయ్యాయి. అందులో ముఖ్యంగా హీరో బెల్లంకొండ శ్రీనివాస్‌ను 'బెల్లంగారు' అని క్యూట్‌గా పిలవడం అందరినీ ఆకట్టుకుంది. వెంటనే శ్రీనివాస్ తన మైక్ తీసుకుని 'మధ్యలో శ్రీను కూడా వేస్తే బెటర్' అని సరదాగా కామెంట్ చేయగా, అదితి కూడా స్మైల్ చేస్తూ ఆడియెన్స్ అభిప్రాయాన్ని ఊహిస్తూ ఓకే అనిపించేలా సైగ చేసింది. చివరికి శ్రీనివాస్ కూడా నవ్వుతూ అదే పేరునే ఓకే అన్నారు. ఈ సరదా సంభాషణ ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ ట్రెండ్ అవుతోంది. అదితి మాట్లాడుతూనే బెల్లంకొండ శ్రీనివాస్ గురించి పొగడ్తలు కురిపించింది. "అతను చాలా మంచి కో స్టార్. ఫుల్ ఎనర్జీతో ఉంటారు. సెట్‌లో చాలా బాగా ట్రీట్ చేశారు. టాలెంటెడ్ హీరో, గ్రేట్ డ్యాన్సర్. భైరవం సినిమా మంచి విజయం సాధించాలి," అని తెలిపింది. అలాగే తన తండ్రి శంకర్‌కు తెలుగులో ఉన్న అభిమానాన్ని గుర్తు చేస్తూ, "తెలుగు ప్రేక్షకులు నన్ను కూడా ప్రేమిస్తారని ఆశిస్తున్నా," అంటూ ఎమోషనల్ గా చెప్పింది. ఈ నెల 30న విడుదల కానున్న 'భైరవం'లో బెల్లంకొండ శ్రీనివాస్‌తో పాటు నారా




రోహిత్, మంచు మనోజ్‌లు కలిసి నటించారు. అదితి శంకర్, ఆనంది, దివ్య పిళ్లై తదితరులు కథానాయికలుగా నటించారు. తమిళ బ్లాక్‌బస్టర్ 'గరుడన్'కు తెలుగు రీమేక్‌గా తెరకెక్కిన ఈ చిత్రానికి విజయ్ కనకమేడల దర్శకత్వం వహించగా, ట్రైలర్, పాటలు, ఈవెంటు ఇప్పటికే సినిమాపై హైప్ ను పెంచాయి.

# చీర కట్టులో అందాల కేతిక



'రొమాంటిక్' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన కేతిక శర్మ చేసిన సినిమాలు తక్కువే అయినా సోషల్ మీడియా ద్వారా దక్కించుకున్న పాపులారిటీ చాలా ఎక్కువ అనే విషయం తెల్సిందే. ఈమె అందమైన ఫోటో షూట్స్, వీడియోలు రెగ్యులర్‌గా వైరల్ అవుతూ ఉంటాయి. తాజాగా మరోసారి ఈమె చీర కట్టు ఫోటోలతో సందడి చేసింది. గతంలో ఎన్నో సార్లు అందమైన ఫోటోలు, వీడియోలను షేర్ చేయడం ద్వారా వార్తల్లో నిలిచిన కేతిక శర్మ ఈ సారి చీర కట్టు ఫోటోలతో మెప్పించింది. ఆకట్టుకునే అందంతో పాటు, మంచి ఫిజిక్‌తో ఆకట్టుకునే కేతిక శర్మ రొమాంటిక్ హీరోయిన్‌గా ఇండస్ట్రీలో గుర్తింపు దక్కించుకున్న విషయం తెల్సిందే. న్యూఢిల్లీలో 1995లో జన్మించిన ముద్దుగుమ్మ కేతిక శర్మ సోషల్ మీడియాలో వీడియోలు, ఫోటోలు షేర్ చేయడం ద్వారా పాపులారిటీని సొంతం చేసుకుంది. ముఖ్యంగా ఈమె చేసిన డబ్స్‌మాష్ వీడియోలు బాగా వైరల్ అయ్యాయి. టిక్‌టాక్ వీడియోలు, ఇన్‌స్టారీల్స్ కారణంగా ఏకంగా సినిమాల్లో ఆఫర్లు దక్కించుకుంది. తక్కువ సమయంలోనే ఎక్కువ పాపులారిటీని సొంతం చేసుకున్న ఈ అమ్మడికి హీరోయిన్‌గా మంచి గుర్తింపు లభించింది. కానీ లక్ కలిసి రాకపోవడంతో కమర్షియల్ బ్రేక్ దక్కడం లేదు. ఈ అమ్మడు మోడలింగ్‌పై ఆసక్తితో కాలేజ్ పూర్తి అయిన వెంటనే ఆ రంగం వైపు అడుగులు వేసింది. సోషల్ మీడియాలో వచ్చిన గుర్తింపు కారణంగా ఇండస్ట్రీలో ఆఫర్లు దక్కించుకుంది. 2021లో ఆకాష్ పూరితో కలిసి రొమాంటిక్ సినిమాలో నటించి రొమాంటిక్ ముద్దుగుమ్మ గా పేరు సొంతం చేసుకుంది. ఆ తర్వాత నాగ శౌర్యతో కలిసి లక్ష్య సినిమాలోనూ నటించింది తెరపై అందంగా కనిపించడంతో పాటు, సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేయడం ద్వారా కేతిక శర్మ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా ఉంటుంది. మెగా హీరో వైష్ణవ్ తేజ్‌తో కలిసి రంగ రంగ వైభవంగా సినిమాలో నటించింది. ఆ సినిమాపై చాలా ఆశలు పెంచుకున్న కేతిక శర్మకు నిరాశ మిగిలింది.

# హరి హర వీరమల్లు.. పాట వచ్చేస్తోంది



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ చారిత్రాత్మక యోధు డిగా కను విందు చేయనున్న ప్రతిష్టాత్మక చిత్రం 'హరి హర వీరమల్లు' ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం సమర్పణలో ఎ. దయాకర్ రావు నిర్మిస్తున్న ఈ చిత్రానికి క్రిష్ జాగర్లమూడి, జ్యోతి కృష్ణ దర్శకత్వం వహిస్తున్నారు. ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్నారు. నిధి అగర్వాల్ కథానాయికగా నటిస్తుండగా బాబీ డియోల్ ప్రతినియ కుడిగా నస్తున్నారు. జూన్ 12న ప్రపంచవ్యాప్తంగా భారీస్థా యిలో విడుదల కానున్న ఈ సినిమాపై అంచనాలు తారా స్థాయిలో ఉన్నాయి. సినిమా రిలీజ్ దగ్గర పడుతున్న నేపథ్యంలో మేకర్స్ ప్రచార కార్యక్రమాల్లో వేగం పెంచారు. ఈక్రమంలో ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదల చేసిన మూడు పాటలు ఒక దాన్ని మించి మరోటి మంచి స్పందనను రాబ్టుకోగా తాజాగా మరో పాటను విడుదల చేసేందుకు మేకర్స్ రెడీ అయ్యారు. ఈ మేరకు సోమవారం ఉదయం ఈ పాటకు సంబంధించిన అప్డేట్ ఇచ్చారు. తార తార అంటూ సాగే హాట్ సాంగ్‌ను బుధవారం మే28న ఉదయం విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ పాటను కథానాయిక నిధి ఆగర్వాల్ పై చిత్రీకరించగా పాటలో అందాల విందు భారీగానే ఉండనున్నట్లు మేకర్స్ ఇచ్చిన హింట్‌తో తెలుస్తోంది.

# వీరమల్లు స్పెషల్ షోస్.. పవన్ ఫ్యాన్స్ ట్వీట్ వార్



పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన హిస్టారికల్ అడ్వెంచర్ చిత్రం హరిహరవీరమల్లు మరో పక్షం రోజుల్లో థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ప్రచార కార్యక్రమాల్లో వేగం పెంచారు. ఇప్పటికే విడుదల చేసిన పాటలు ఒకదాన్ని మించి మరోటి విజయ సాధించాయి. ఈక్రమంలో మేకర్స్ త్వరలో ట్రైలర్ విడుదల చేసేందుకు సిద్ధమవుతుండగా ఫ్యాన్స్ మాత్రం సినిమా ఎప్పుడు విడుదలవుతుందా ఎప్పెడెప్పుడు చూద్దామా అనే జోష్‌లో ఉన్నారు. సుమారు రెండేండ్ల విరామం తర్వాత పవన్ కల్యాణ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుండడంతో అభిమానుల ఆనందం ఓ పట్టాన ఆపలేని విధంగా, పట్ట లేని పరిస్థితి ఉంది. మూవీ విడుదలకు ఇంకా అటు ఇటుగా 20 రోజులు ఉన్నప్పటికీ సోషల్ మీడియాలో ఇప్పటి నుంచే పెద్ద హంగామే చేస్తున్నారు. హరిహరమల్లు సినిమా ట్యాగ్‌ను ట్రెండింగ్‌లో ఉంచుతూ క్రమం తప్పకుండా పోస్టింగులతో రచ్చ చేస్తు తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు. ఒక్కొక్కరు ఒక్కో రకంగా స్పందిస్తూ టికెట్ రేట్ల పెంపునకు, ప్రత్యేక షోల కోసం ఇచ్చేయండి సార్.. మన తెలంగాణ నేపథ్య సినిమా సార్.. పర్మిషన్ ఇచ్చేయండి సార్ ఎలాంటి ఇష్యూలు లేకుండా సెలబ్రేట్ చేసుకుంటాం అంటూ పోస్టులు పెడుతున్నారు. అయితే.. తాజాగా ఫ్యాన్స్ అంతా కలిసి హరహారవీరమల్లు సినిమా టికెట్ రేట్ల విషయంలో ప్రభుత్వం పా విషయాలను వదిలేసి ఈ సినిమా టికెట్లపై ప్రత్యేక రేట్లకు అనుమతి ఇవ్వాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరుతూ #%HHVMTGPerm issions అంటూ ఫ్యాన్స్ పెద్దెత్తున సపరేట్ క్యాంపెయిన్ స్టార్ట్ చేశారు. దీంతో తెలంగాణ నలుమూలల నుంచి పవన్ ఫ్యాన్స్ వేలల్లో అదే పనిగా ట్వీట్ల మీద ట్వీట్లు చేస్తూ సోషల్ మీడియాను హెూరెత్తిస్తున్నారు. ఇందుకు సంబంధించి రేవంత్ రెడ్డి పవన్ కల్యాణ్ కలిసి ఉన్న ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తున్నారు. ఇద్దరి మధ్య ఉన్న స్నేహం కోసమైనా ఈ సినిమాకు స్పెషల్ పర్మిషన్లు ఇవ్వాలని కోరుకుంటున్నారు. ఇంకా తగ్గి.. మాకు ఉండేవే కొన్ని కొన్ని ఆనందాలు అందులో ఈ ప్రత్యేక షోలంటే పిచ్చి, ఎలాగైనా అనుమతులు ఇవ్వండి అంటూ వేడుకుం టున్నారు.

# ప్రైవేట్ జెట్ కొన్న జూనియర్ ఎన్టీఆర్?

బాలీవుడ్ మీడియా జూనియర్ ఎన్టీఆర్ గురించి పుంఖాను పుంఖాలుగా వార్తలు రాస్తోంది. అలాగే తారక్ కు ఎన్ని ఆస్తులు ఉన్నాయనే విషయాన్ని కూడా రాసింది. రూ.500 కోట్ల ఆస్తులు తారక్ కు ఉన్నాయని, అంతేకాకుండా ఖరీదైన కార్లు, ఖరీదైన వాచీలు కూడా అతని సొంతమని రాసుకొచ్చింది. దీంతోపాటు ఒక ప్రయివేట్ జెట్ విమానాన్ని తారక్ కొన్నారని, దాని విలువ రూ.80 కోట్లు అని, కుటుంబంతో కలిసి ఎక్కడికైనా వెళ్లాలంటే అందులోనే వెళతారంటూ రాసుకొచ్చింది. అయితే ఈ వార్తను

# పంజాబ్ జట్టుకు షాక్..ముంబైతో మ్యాచ్ వేళ కీలక స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ దూరం



**న్యూఢిల్లీ-నవ భూమి:** 2025 ఐపీ ఎల్ 18వ సీజ న్‌లో ప్లే ఆఫ్‌లకు చేరుకునే దిశగా ఉత్కంఠ కొనసా గుతున్న వేళ పంజాబ్ కింగ్స్ జట్టుకు ఊహించని షాక్ తగిలింది. ముంబై ఇండియన్స్‌తో నేడు కీలకమైన మ్యాచ్ జరగనున్న నేపథ్యంలో పంజాబ్ జట్టు ప్రధాన స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ గాయం కారణంగా ఆడటం లేదని తెలుస్తోంది. యుజ్వేంద్ర చాహల్ ఐపీఎల్‌లో తన అద్భుతమైన స్పిన్ బౌలింగ్‌తో ప్రత్యర్థి ఆటగాళ్లను ఇబ్బంది పెట్టడంలో చాలా కీలక పాత్ర పోషిస్తాడు. అతని గూగ్లీలు, లెగ్ స్పిన్ వైవి ధ్యం ముంబై ఇండియన్స్ లాంటి బలమైన బ్యాటింగ్ లైనప్‌ను నియంత్రించడంలో కీలకంగా మార తుంది. కానీ అతని గైర్హాజరీ ద్వారా పంజాబ్ జట్టు బౌలింగ్ బాధ్యతలను హర్‌ప్రీత్ బ్రార్, రాహుల్ చాహర్ వంటి ఇతర స్పిన్నర్లు తీసుకోవాల్సి ఉంటుంది. చాహల్ అనుభవం, వికెట్ తీసే సామర్థ్యం ఈ స్పిన్నర్లలో కనిపించకపోవచ్చు. ఫాస్ట్ బౌలర్లలో కగిసో రబాడ, అర్ష్‌దీప్ సింగ్, హర్షల్ పటేల్ ఉన్నప్పటికీ, మధ్య ఓవర్లలో చాహల్ లాంటి స్పిన్నర్ లేకపోవడం జట్టుకు భారీ నష్టమని చెప్పవచ్చు. తాజా నివేదికల ప్రకారం చాహల్ మణికట్టు గాయం కారణంగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లోనూ ఆడలేదు. అయితే, ప్లే ఆఫ్ మ్యాచ్‌లకు అతను అందుబాటులో ఉంటాడని జట్టు యాజమాన్యం ఆశాభావం వ్యక్తం చేస్తోంది. ఈ గాయం తీవ్రత గురించి ఖచ్చితమైన సమాచారం ఇంకా వెల్లడి కాలేదు. కానీ వైద్య బృందం అతని రికవరీ కోసం తీవ్రంగా పనిచేస్తోంది. చాహల్ లేని లోటును భర్తీ చేయడానికి జట్టు యాజమాన్యం రిజర్వ్ ఆటగాళ్లను సిద్ధం చేస్తోంది. అయితే అతని స్థానంలో సమానమైన ప్రభావం చూపగల ఆటగా డిని తీసుకోవడం చాలా సవాలని చెప్పుకోవచ్చు.

# ఆఖరాటలో అదరగొట్టినా అట్టడుగునే



**అహ్మదాబాద్-నవభూమి:** ఐపీఎల్‌ను చెన్నై సూపర్ కింగ్స్ విజయంతో ముగించింది. ఆదివారం జరిగిన ఆఖరి లీగ్ మ్యాచ్‌లో 83 పరుగులతో టేబుల్ టాపర్ గుజరాత్ టైటాన్స్ చిత్తు చేసింది. అన్ని లీగ్ మ్యాచ్‌లను పూర్తి చేసిన ఐదుసార్లు చాంపియన్ చెన్నై కేవలం 8 పాయింట్లతో పట్టికలో అట్టడుగు స్థానంలో నిలిచింది. కాగా ఈ సీజన్‌లో నాకౌట్‌కు చేరడంలో విఫలమైన జట్టు ప్లే ఆఫ్స్‌కు చేరిన టీమ్‌ను ఓడించడం వరుసగా ఇది నాలుగోసారి. ఇక..డెవాల్డ్ బ్రేవిస్ (23 బంతుల్లో 4 ఫోర్లు, 5 సిక్స్‌లతో 57) మెరుపులకు కాన్వే (35 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లతో 52), ఆయుష్ మాత్రే (17 బంతు ల్లో 3 ఫోర్లు, 3 సిక్స్‌లతో 34), ఉర్విల్ పటేల్ (19 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 37) ధనాధన్ బ్యా టింగ్ తోడవడంతో తొలుత చెన్నై 20 ఓవర్లలో 230/5 స్కోరు చేసింది. ఈ ఐపీఎల్‌లో చెన్నైకిదే అత్యధిక స్కోరు. భారీ ఛేదనలో గుజరాత్ 18.3 ఓవర్లలో 147 పరుగులకే ఆలౌటైంది. సాయి సుదర్శన్ (41), అర్షద్ ఖాన్ (20) మాత్రమే ఓ మోస్తరుగా ఆడారు. అన్షుల్ కాంబోజ్ (3/13), స్పిన్నర్ నూర్ అహ్మద్ (3/21) చెరో 3 వికెట్లు పడగొట్టారు. బ్రేవిస్ 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా నిలిచాడు.

## నవక్రీడ

# ఫ్రెంచ్‌మ్యాన్ లా ఆదరించారు



**పారిస్-నవభూమి:** దాదాపు రెండు దశాబ్దాల పాటు అద్భుతమైన ఆటతో అభిమానులను ఉర్రూతలూగించి, గతేడాదే టెన్నిసకు వీడ్కోలు పలికిన రఫెల్ నడాల్‌కు తనకు అచ్చొచ్చిన ఎర్రమట్టిలో ఘన సన్మానం జరిగింది. మరెవరికీ సాధ్యంకాని రీతిలో, ఏకంగా 14 సార్లు ఫ్రెంచ్ ఓపెన్ కిరీటాన్ని అందుకున్న ఈ మట్టి వీరుడికి రోలాండ్‌గారోస్ నిర్వాహకులు అద్భుతరీతిలో సత్కరించారు. ఫ్రెంచ్ ఓపెన్ తొలిరోజు పోటీల సందర్భంగా ఆదివారం 'రఫా..రఫా' అంటూ ప్రేక్షకుల హర్షధ్వానాల మధ్య నడాల్ మెయిన్ కోర్టులోకి అడుగుపెట్టాడు. అనంతరం తీవ్ర భావోద్వేగానికి గురై కన్నీళ్లు పెట్టుకున్న రఫా..'అందరికీ నమస్కారాలు. 20 ఏళ్లపాటు ఈ కోర్టులో ఆడిన నాకు ఇప్పుడు ఎక్కడి నుంచి మొదలుపెట్టాలో కూడా తెలియడం లేదు. నిస్సందేహంగా ఈ వేదిక నాకెంతో ప్రత్యేకమైనది. థాంక్యూ ఫ్రాన్స్.. థాంక్యూ పారిస్.. నేనెన్నడూ ఊహించలేని మరపురాని క్షణాలు, మధురమైన అనుభూతులు ఇక్కడ నాకు పంచారు. మీ ఫ్రెంచ్‌మ్యాన్‌లా నన్ను ఆదరించారు' అని అన్నాడు. అనంతరం తన సమకాలీనులైన ఫెడరర్, జొకోవిచ్, ముర్రేలతో కలిసి నడాల్ ఫొటోలకు పోజిచ్చాడు. కార్యక్రమంలో నడాల్ తల్లిదండ్రులు, భార్య, రెండేళ్ల కుమారుడు హాజరయ్యారు.

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**